




www.aksharamtelugudaily.com

# అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

గురువారం 12 జూన్ 2025 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 08 సంచిక : 81 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI


## సర్కార్ బడుల్లోనూ కెజీ చదువులు

ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం



## కాళేశ్వరంపై అసలు విషయాలు

# బయట పెడతా

తాను ఉన్నంతవరకు కాంగ్రెస్‌లోకి కెసిఆర్‌ను రానివ్వను

తెలంగాణకు ప్రథమ శత్రువు కెసిఆర్ కుటుంబమే

తెలంగాణ అభివృద్ధికి కిషన్ రెడ్డి ప్రధాన అడ్డంకి

హైదరాబాద్‌కు వచ్చాక మంత్రులకు శాఖల కేటాయింపు

మీడియాతో చిట్‌చాట్‌లో సిఎం రేవంత్ రెడ్డి వెల్లడి

**న్యూఢిల్లీ,జూన్11:**

తాను ఉన్నంత వరకు కాంగ్రెస్‌లోకి మాజీ సీఎం కేసీఆర్ కుటుంబానికి ఎంట్రీ లేదని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. రాష్ట్రానికి ఆ కుటుంబమే ప్రధాన శత్రువని మండిపడ్డారు. దిల్లీలో మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో సీఎం మాట్లాడారు. ఇటీవల జరిగిన మంత్రివర్గ విస్తరణ, శాఖల కేటాయింపుపై దిల్లీలో ఎలాంటి చర్చ జరగలేదని సీఎం చెప్పారు. హైదరాబాద్ వచ్చాక అందరితో సంప్రదించి శాఖలు నిర్ణయిస్తామని తెలిపారు. కర్ణాటక కులగణనపై మాత్రమే అధిష్ఠానం వద్ద చర్చలు జరిగాయన్నారు. కాళేశ్వరంపై రెండు రోజుల్లో మీడియా సమావేశం నిర్వహిస్తానని రేవంత్‌రెడ్డి వెల్లడించారు. కాళేశ్వరం డాక్యుమెంట్లు అన్నింటినీ బయటపెడతానన్నారు. తెలంగాణకు సంబంధించి కేంద్రంలో అన్నింటికీ అడ్డుపడుతోంది కిషన్‌రెడ్డేనని ఆరోపించారు. రాష్ట్రంలోని ఏ ఒక్క ప్రాజెక్టుకూ ఆయన నిధులు సాధించలేదని విమర్శించారు. కొత్త మంత్రులపై శాఖల కేటాయింపుపై సీఎం స్పష్టత ఇచ్చారు. తన దగ్గర ఉన్న శాఖలను కొత్త మంత్రులకు ఇస్తానని చెప్పారు. బుధవారం మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో సీఎం మాట్లాడుతూ.. కేసీఆర్ హయాంలో కొన్ని నెలల వరకు మంత్రి పదవులు ఇవ్వలేదని, ఇచ్చినప్పటికీ శాఖలను కేటాయించలేదన్నారు. తాను మాత్రం రెండు మూడు రోజులకే శాఖలను కేటాయించినట్లు చెప్పారు.



## కేబినేట్ నిర్ణయం మేరకే

# కాళేశ్వరం

వ్యాప్కోస్ సిఫారసుల ప్రకారమే నిర్మాణం

త్వరగా నిర్మించేందుకు కమిషన్ ఏర్పాటు

వ్యాప్కోస్ సూచన మేరకు స్థల మార్పు

ప్రాజెక్టుపై అన్ని అంశాలతో కూడిన బుక్ అందచేత

50 నిముషాల పాటు కెసిఆర్‌ను విచారించిన కమిషన్

ఓపెన్ కోర్టు కాకుండా ఇండోర్‌లో విచారణ

కమిషన్ ముందు సుదీర్ఘంగా వివరణ ఇచ్చిన కెసిఆర్



హైదరాబాద్,జూన్11:

క్యాబినెట్, ప్రభుత్వ ఆమోదంతోనే కాళేశ్వరం ఆనకట్టల నిర్మాణం జరిగిందని మాజీ కేసీఆర్ జస్టిస్ ఘోష్ కమిషన్ ముందు స్పష్టం చేశారు. వ్యాప్కోస్ సిఫారసుల ప్రకారమే స్థల మార్పు చేసి, నిర్మాణం జరిగిందని.. అందుకు అన్ని అనుమతులు తీసుకున్నట్లు తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై అన్ని అంశాలతో ఉన్న పుస్తకాన్ని కమిషన్‌కు అందజేశారు. బీఆర్కే భవన్‌లో కాళేశ్వరం కమిషన్ ఎదుట మాజీ సీఎం, భారాస అధినేత కేసీఆర్ విచారణ ముగిసింది. ఆయన్ను పీసీ ఘోష్ కమిషన్ సుమారు 50 నిమిషాల పాటు విచారించింది. కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించి పలు ప్రశ్నలు సంధించింది. 115వ సాక్షిగా ఆయన్ను విచారించింది. విచారణ ముగిసిన అనంతరం కేసీఆర్ అభిమానులు, కార్యకర్తలకు అభివాదం చేస్తూ బీఆర్కే భవన్ నుంచి కారులో బయలుదేరి వెళ్లారు. ఆయన వెంట హరీశ్‌రావు ఉన్నారు.విచారణ సందర్భంగా కేసీఆర్‌ను

## కాళేశ్వరం, ధరణి, మిషన్ భగీరథ

# పెద్ద స్కామ్‌లు

**ప్రాజెక్టుల పేరుతో పింక్ వ్యవస్థ బలోపేతం**

**కమిషన్ నివేదిక ఆధారంగా బాధ్యులపై చర్యలు**

**ఎంతటి వారున్నా వదిలేది లేదన్న మంత్రి పొంగులేటి**

ములుగు,జూన్11: గత భారాస ప్రభుత్వం చేపట్టిన కాళేశ్వరం, ధరణి, మిషన్ భగీరథ పథకాలు పెద్ద స్కామ్ అని తెలంగాణ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి విమర్శించారు.ప్రాజెక్టుల పేరుతో పింక్ వ్యవస్థను బలోపేతం చేసుకున్నారని ధ్వజమెత్తారు. జాతిపితగా ప్రకటించుకునే వ్యక్తి దర్యాప్తు సంస్థ ముందు విచారణకు వచ్చారని, ఎంతటి వారైనా



## దేశంలో 7వేలకు పైగా కోవిడ్ కేసులు

ప్రధానిని కలవాలంటే కోవిడ్ టెస్ట్ తప్పనిసరి

అధికార వర్గాల సమాచారం

న్యూఢిల్లీ,జూన్11:దేశ వ్యాప్తంగా కోవిడ్ కేసులు అమాంతంగా పెరిగిపోయాయి. పదుల్లో ఉండే కేసులు ఇప్పుడు వేలల్లోకి వచ్చేశాయి. అన్ని రాష్ట్రాల్లోకరోనా కేసులు పెరిగిపోయాయి. ప్రస్తుతం దేశ వ్యాప్తంగా 7 వేలకు పైగా కోవిడ్ కేసులు నమోదయ్యాయి. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆరోగ్య శాఖ సూచించింది. ఈ నేపథ్యంలో ప్రధాన మంత్రి కార్యాలయం కూడా అప్రమత్తం అయింది. ఇకపై ప్రధాని మోడీని కలిసే మంత్రులు, ప్రభుత్వ శాఖ అధికారులు, ఇతర ప్రముఖులు తప్పనిసరిగా ఆర్టీపీసీఆర్ పరీక్ష చేయించుకోవాలని పీఎంవో సూచించినట్లు- అధికారిక వర్గాలు తెలిపాయి. భారత్ లో కోవిడ్ కేసుల సంఖ్య పెరుగుతోంది. కేసుల సంఖ్య 6,815 కు చేరుకుందని కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ తెలిపింది. గత 24 గంటల్లో కొత్తగా 324 మందికి



## అక్రమమైనింగ్ కేసులో గాలికి ఊరట

**నాంపల్లికోర్టు తీర్పును సస్పెండ్ చేసిన హైకోర్టు**

**గాలి సహా నలుగురికి బెయిల్ మంజూరు**

హైదరాబాద్,జూన్11: ఓబుళాపురం అక్రమ మైనింగ్ కేసులో నలుగురు దోషులకు తెలంగాణ హైకోర్టు బెయిల్ మంజూరు చేసింది. గాలి జనార్దనరెడ్డితో పాటు,ఆయన పీఏ అలీఖాన్, బీవీ శ్రీనివాస్‌రెడ్డి, రాజగోపాల్‌కు బెయిల్ ఇచ్చింది. ఈ నలుగురికి నాంపల్లి సీబీఐ కోర్టు విధించిన ఏడేళ్ల జైలు శిక్షను సస్పెండ్ చేసింది. దేశం విడిచి వెళ్లరాదని, రూ.10 లక్షలు



## మంగ్లీ బర్త్‌డే పార్టీలో విదేశీ మద్యం, గంజాయి

**రిసార్టులో పార్టీపై ఎస్‌వోటి పోలీసుల దాడి**

**గాయని మంగ్లీపై కేసు నమోదు**

రంగారెడ్డి,జూన్11:సింగర్ మంగ్లీ బర్త్‌డే పార్టీలో విదేశీ మద్యం, గంజాయి లభ్యమయ్యాయి. పుట్టినరోజు సందర్భంగా రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలం ఈర్లపల్లి శివారులోని రిసార్టులో స్నేహితులకు మంగళవారం రాత్రి ఆమె పార్టీ ఇచ్చారు. ఈ వేడుకలకు సుమారు 50 మంది వరకు మంగ్లీ కుటుంబ సభ్యులు, స్నేహితులు హాజరయ్యారు. వీరిలో సినీ పరిశ్రమకు



# కాళేశ్వరంపై అసలు విషయాలు బయట పెడతా

అలాగే కేసీఆర్ కుటుంబంపై సీఎం పలు కీలక వ్యాఖ్యలు చేశారు. తెలంగాణకు కేసీఆర్ కుటుంబ సభ్యులే శత్రువులని, తాను ఉన్నంత వరకు కేసీఆర్ ఫ్యామిలీకి కాంగ్రెస్‌లోకి ఎంట్రీ లేదని స్పష్టం చేశారు. కులగణన సమయంలో కేసీఆర్, హరీష్ రావు, కేటీఆర్, కిషన్ రెడ్డి అందరి నివాసాలకు ప్రత్యేకంగా వెళ్లి వివరాలు స్వీకరించాలని హైదరాబాద్ కలెక్టర్‌కు ప్రత్యేకంగా సూచించినట్లు- తెలిపారు. కేసీఆర్, కేటీఆర్, కిషన్ రెడ్డి, హరీష్ రావు సర్వేలో వివరాలు పంచుకోలేదన్నారు. కాళేశ్వరంలో ఏం జరిగింది, కాళేశ్వరంపై తనకు ఉన్న అభిప్రాయాలను రెండు మూడు రోజుల్లో విలేఖరుల సమావేశం ఏర్పాటు చేసి వివరిస్తానని ముఖ్యమంత్రి తెలిపారు. కేంద్రమంత్రి కిషన్ రెడ్డిపై కూడా ముఖ్యమంత్రి విరుచుకుపడ్డారు. రాష్ట్రానికి అడ్డుపడుతుంది కిషన్ రెడ్డే అంటూ వ్యాఖ్యలు చేశారు. తెలంగాణకు ఒక ప్రాజెక్టు కూడా తీసుకురాలేదని విమర్శించారు. తెలంగాణ అభివృద్ధికి కిషన్ రెడ్డి ముందుకు వస్తే వారితో కలిసి వెళ్లేందుకు తాను సిద్ధంగా ఉన్నానని స్పష్టం చేశారు. తెలంగాణ ప్రాజెక్టులపై కిషన్ రెడ్డితో సమీక్ష చేసేందుకు రెడీగా ఉన్నట్లు తెలిపారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీకి ఏ రోజైనా తెలంగాణ ప్రాజెక్టులపై కిషన్ రెడ్డి నివేదిక ఇచ్చారా కనీసం తెలంగాణకు ప్రాజెక్టు ఇవ్వాలని డిమాండ్ చేశారా అని ప్రశ్నించారు. కేంద్ర కేబినెట్‌లో తెలంగాణ అంశాలను ఎప్పుడైనా కేంద్రమంత్రి ప్రస్తావించారా అంటూ నిలదీశారు. నిర్మల సీతారామన్ చెన్నైకు మెట్రో తీసుకువెళ్లారని.. ప్రహ్లాద్ కర్ణాటకకు మెట్రో తీసుకెళ్లారని.. తెలంగాణ నుంచి కేంద్రమంత్రిగా ఉన్న కిషన్ రెడ్డి ఏమీ తీసుకురాలేదని మండిపడ్డారు. తెలంగాణలో ప్రతీ అభివృద్ధి కార్యక్రమానికి కిషన్ రెడ్డి అడ్డుగా ఉన్నారన్నారు. తెలంగాణ మంత్రివర్గం విస్తరణలో సామాజిక న్యాయం పాటించామని.. 55 శాతం మేరకు ఇప్పటికే పదవులు కేయించామన్నారు. నక్సలిజానికి అంతం ఉండదని.. సామాజిక అసమానతలు ఉన్నంత వరకు నక్సలిజం ఉంటుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

# కేబినేట్ నిర్ణయం మేరకే కాళేశ్వరం

కాళేశ్వరం కమిషన్ 18 ప్రశ్నలు అడిగింది. ఆనకట్టల నిర్మాణానికి ఎవరు నిర్ణయం తీసుకున్నారని ప్రశ్నించింది. ఈక్రమంలో కాళేశ్వరం రీఇంజినీరింగ్ గురించి కేసీఆర్ వివరించారు. ఆనకట్టల నిర్మాణానికి క్యాబినెట్ ఆమోదం ఉందా అని కమిషన్ ప్రశ్నించింది. కాళేశ్వరం కార్పొరేషన్ గురించి కమిషన్ ఆరా తీసింది. కొత్త రాష్ట్రంలో నిధులను దృష్టిలో ఉంచుకొని కార్పొరేషన్ ఏర్పాటు చేసినట్లు- కేసీఆర్ తెలిపారు. ప్రాజెక్టు వేగంగా పూర్తి చేసేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు- వివరించారు. బ్యారేజీల్లో నీటి నిల్వ గురించి కేసీఆర్‌ను కమిషన్ అడిగింది. ఎంత నీరు నిల్వ చేయాలన్నది ఇంజినీర్లు చూసుకుంటారని కేసీఆర్ చెప్పారు. బ్యారేజీల నిర్మాణ స్థలం ఎంపిక, మార్పు సాంకేతికపరమైన అంశమన్నారు. నీటి లభ్యత దృష్టిలో ఉంచుకొని కాళేశ్వరం ప్రాజెక్టు చేపట్టినట్లు తెలిపారు. జీవో నంబర్ 45ను, ఆపరేషన్స్ అండ్ మెయింటెనెన్స్ బుక్‌ను కమిషన్‌కు అందజేశారు. ఈ సందర్భంగా కమిషన్‌కు కేసీఆర్ పలు డాక్లుమెంట్లను అందించారు. మొదట దైవసాక్షిగా వాస్తవాలు చెబుతానని కేసీఆర్ చేత ప్రమాణం చేయించిన కమిషన్ చైర్మన్ పీసీ ఘోష్. మొత్తం 18 ప్రశ్నలను ఘోష్ అడిగారు. రీ ఇంజనీరింగ్, కార్పొరేషన్ ఏర్పాటు-, కేబినెట్ ఆమోదంపై కమిషన్ ప్రశ్నలు వేసింది. రీ ఇంజనీరింగ్ చేయడానికి ప్రధాన కారణాలను కేసీఆర్ సుదీర్ఘంగా వివరించారు. ప్రతిదీ కేబినెట్ ఆమోదంతో జరిగిందని కేసీఆర్ వివరణ ఇచ్చారు. కేబినెట్ ఆమోదంతోనే ప్రభుత్వం అన్ని నిర్ణయాలు తీసుకుందన్నారు. స్థల మార్పు నీటి లభ్యత, కాళేశ్వరం నిర్మాణంపై వ్యాప్కోస్ నివేదిక ఇచ్చిందని కమిషన్‌కు చెప్పారు. లైఫ్ లైన్ కాళేశ్వరం పుస్తకాన్ని కమిషన్‌కు అందజేశారు. అందులో కాళేశ్వరం ఉద్దేశ్యాలను వివరించారు. నిధుల సమీకరణ కోసం కార్పొరేషన్ ఏర్పాటు చేశామని.. బ్యారేజీల్లో నీటి నిలువ అనేది ఇంజనీర్లు తీసుకునే నిర్ణయం తనకు సంబంధం లేదని కేసీఆర్ వెల్లడించారు. బ్యారేజీల్లో నీటి నిల్వ కోసం మీరేమైనా ఆదేశాలు ఇచ్చారా అని కమిషన్ ప్రశ్నించగా... తాను అలాంటి ఆదేశాలు ఇవ్వలేదని.. బ్యారేజీలు నీటిని ఎత్తిపోయడానికి

నిర్మించినవి అని కేసీఆర్ సమాధానమిచ్చారు. ప్రాజెక్ట్ లొకేషన్ మార్పు నిర్ణయం ఎవరిది అంటూ కమిషన్ మరో ప్రశ్న సంధించింది. లొకేషన్ ఎందుకు మార్చాల్సి వచ్చిందో కేసీఆర్ సుదీర్ఘంగా వివరించారు. సీడబ్ల్యూసీ తుమ్మిడి హట్టి వద్ద నీటి లభ్యత లేదని చెప్పిందని.. వ్యాప్కోస్ సర్వే చేసి నివేదిక ఇచ్చిందన్నారు. టెక్నికల్ టీమ్ మూడు బ్యారేజీలు నిర్మించాలని చెప్పిందన్నారు. తుమ్మిడిహెట్టి వద్ద ప్రాజెక్టు నిర్మాణానికి మహారాష్ట్ర అంగీకరించలేదని చెప్పారు. టెక్నికల్ టీమ్ ఇచ్చిన నివేదిక మేరకు లొకేషన్ మార్పు జరిగిందన్నారు. నిర్ణయాలన్నీ కేబినెట్ ఆమోదంతోనే జరిగాయని కేసీఆర్ చెప్పారు. విచారణ ముగిసిన తర్వాత బీఆర్కే భవన్ ముందు కార్యకర్తలకు కెసిఆర్ అభివాదం చేశారు. అనంతరం అక్కడ నుంచి కేసీఆర్ వెళ్లిపోయారు. కాగా.. కాళేశ్వరం విచారణలో భాగంగా బుధవారం సిద్ధిపేటలోని ఫాంహౌస్ నుంచి హైదరాబాద్‌లోని బీఆర్కే భవన్‌కు కేసీఆర్ చేరుకున్నారు. విచారణ నిమిత్తం లోపలికి వెళ్లిన కేసీఆర్ తనకు జలుబు ఉందని కమిషన్‌కు చెప్పారు. ఈ క్రమంలో విచారణ విషయంలో కమిషన్ కీలక నిర్ణయం తీసుకుంది. కేసీఆర్ ఓపెన్ కోర్టు విచారణను రద్దు చేసింది. కేసీఆర్ అనారోగ్యం కారణంగా బహిరంగ విచారణను రద్దు చేసిన కమిషన్.. ఇండోర్‌లో ముఖాముఖిగా మాజీ సీఎంను విచారించారు. ఇప్పటి వరకు కాళేశ్వరం కమిషన్ 114 మందిని విచారించింది. 115వ సాక్షిగా ఆయన్ను విచారించింది. విచారణ ముగిసిన అనంతరం కేసీఆర్ అభిమానులు, కార్యకర్తలకు అభివాదం చేస్తూ బీఆర్కే భవన్ నుంచి కారులో బయలుదేరి వెళ్లారు. ఆయన వెంట హరీశ్‌రావు ఉన్నారు.

# దేశంలో 7వేలకు పైగా కోవిడ్ కేసులు

ఈ వ్యాధి సోకింది. చికిత్స పొందుతూ ముగ్గురు మరణించారు. మరో 783 మంది కోలుకున్నారు. ఈ ఏడాది జనవరి నుంచి దేశంలో 68 మరణాలు నమోదయ్యాయని పేర్కొంది. దేశంలో కోవిడ్ యొక్క కొత్త వేరియంట్ కూడా వ్యాప్తి చెందుతున్నట్లు- కనుగొనబడింది. దేశ వ్యాప్తంగా 163 మంది సోకిన వారిలో కొత్త ఓమిక్రాన్ వేరియంట్ ఎక్స్‌ఎఫ్ జి ఉనికిని కనుగొన్నట్లు- ఇండియన్ జెనోమిక్స్ కన్సార్టియం ప్రకటించింది. గతంలో జెఎన్1 , ఎల్ఎఫ్7 మరియు ఎక్స్‌ఎఫ్ జి వంటి ఓమిక్రాన్ వేరియంట్‌లు భారతదేశంలో వ్యాపిస్తున్నాయని ఐసిఎంఆర్ నిర్ధారించింది. కేరళలో 96 కొత్త కేసులు నమోదు కావడంతో మొత్తం సోకిన వారి సంఖ్య 2,053కు చేరుకుంది. పీఎంవో సూచన మేరకు బుధవారం సాయంత్రం ప్రధాని మోడీని కలవనున్న ఢిల్లీ ముఖ్యమంత్రి, ఏడుగురు ఎంపీలు, ఎమ్మెల్యేలతో సహా ఢిల్లీకి చెందిన దాదాపు 70 మంది బీజేపీ కార్యకర్తలు ఆర్టీ-పీసీఆర్ పరీక్ష చేయించుకోనున్నట్లు వర్గాలు వెల్లడించాయి. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ విజయం సాధించిన తర్వాత ప్రధాని మోడీ అన్ని రాష్ట్రాల పార్టీ నాయకులకు రాత్రి 7:30 గంటలకు విందు ఇవ్వనున్నారు. ఈ నేపథ్యంలో అందరూ కూడా కోవిడ్ టెస్ట్ చేయించుకున్నట్లు- సమాచారం. కేంద్ర ఆరోగ్య మంత్రిత్వశాఖ బుధవారం విడుదల చేసిన లెక్కల ప్రకారం.. గత 24 గంటల్లో దేశంలో 306 కొత్త కేసులు నమోదవడంతో పాటు- ప్రస్తుతం యాక్టివ్ కేసుల సంఖ్య 7,121లకు చేరింది. దేశంలో కొవిడ్ మృతుల సంఖ్య 74కు పెరిగింది. కేరళలో అత్యధికంగా 2,223 యాక్టివ్ కేసులు ఉండగా.. గుజరాత్, ఢిల్లీ, పశ్చిమబెంగాల్ తర్వాతి స్థానాల్లో ఉన్నట్లు అధికారులు పేర్కొన్నారు.

# బడిగంటలు మోగే వేళ..సమస్యల గుదిబండ !

నేటినుంచి బడగంటలు మోగనున్నాయి. పాతవాసనలే ఇంకా గుప్పుమంటున్నాయి. అనేక సమస్యలు ఉన్నా కనీస సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వాలు విఫలం అవుతున్నాయి. కిలో రూపాయి బియ్యం, పెన్షన్ల పంపిణీల మీదున్న శ్రద్ధ..పాఠశాలలను బాగుచేసే విషయంలో మాత్రం కానరావడం లేదు. ఈ క్రమంలో గతేడాదికి నేటికి ఏమైనా మార్పులు గోచరించాయా లేదా అన్నది స్కూళ్లకు వెళ్లే టీచర్లను, పిల్లలను అడిగితేనే తెలుస్తుంది. అయితే పాలకుల ప్రకటనల్లో ఉన్న శ్రద్ధ కార్యాచరణలో మాత్రం లేదనే చెప్పాలి. ప్రభుత్వ బడులు బాగా పడ్డాయంటే ప్రైవేట్ స్కూళ్లకు గిరాకీ తగ్గాలి. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ స్కూళ్లకు ఉత్సాహంగా పంపుతున్నారా లేదా అన్నది చూడాలి. దేశ భవిష్యత్ అంతా స్కూళ్లలోనే ఉంది. అవి బాగుపడితేనే దేశం బాగుపడుతుందన్న విషయంలో పాలకులకు పట్టడం లేదు.

తెలుగు రాష్ట్రాల్లో ఏర్పడ్డ ప్రభుత్వాలు ఏడాది పూర్తి చేసుకున్నాయి. ఈ యేడాదిలో తమ ఏమైనా మార్పు చేసామా లేదా అన్నది వారే చెప్పాలి. వేసవి సెలవులు తరవాత గురువారం పాఠశాలలు ప్రారంభం కానున్నాయి. ఈ క్రమంలో స్కూళ్లపై శ్రద్ధ పెడతారా అని తల్లిదండ్రులు ఆశగా చూస్తున్నారు.

12నుంచి స్కూళ్లు ప్రారంభం కాబోతున్నాయి. ప్రైవేట్ స్కూళ్లను పలుచోట్ల ఇప్పటికే ప్రారంభించారు. ఫీజులను ముందే వసూలు చేసుకుంటున్నారు. కొన్ని స్కూళ్లు ఫీజులను వసూలు చేశాక మెల్లగా నెలాఖరు వరకు ఆన్‌లైన్ క్లాసులంటూ విద్యార్థుల తల్లిదండ్రులకు చెప్పారు. బడిబాట పేరుతో ఆర్భాటాలు చేస్తున్న ప్రభుత్వాలు ప్రైవేట్ స్కూళ్ల పై నియంత్రణ కోల్పోయాయి. బడిబాటను మొక్కుబడిగా గాకుండా పక్కాగా నిర్వహించి, పిల్లలను ప్రభుత్వ స్కూళ్లలో చేర్పించేలా తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇవ్వాలి. ప్రైవేట్ యాజమాన్యాలు ఇచ్చే ఆమ్యామ్యాలే వారికి ముఖ్యం కనుక అధికారులు కార్పోరేట్లపై ఈగ వాలకుండా చూసుకుంటున్నారు. నిజానికి వారు చట్టం పరిధిలో ఉన్నారా అన్న అనుమానాలు కూడా కలగమానదు. ఇక సర్కార్ బళ్లల్లో ఉపాధ్యాయుల కొరత, పదోన్నతులు వంటి సమస్యులు ఏటా ఉండనే ఉంటున్నాయి. ఈ దశలో విద్యారంగం పటిష్టత కోసం ప్రభుత్వాలు నడుంబిగించాలి. కేంద్రం కూడా విద్యారంగానికి ఉదారంగా కేటాయింపులు పెంచాలి. ప్రభుత్వ పాఠశాలల బలోపేతంతోనే కార్పోరేట్ స్కూల్లకు కళ్లెం వేయగలం. తామంతా సర్కార్ బడుల్లోనే చదివామని, స్కూళ్లను ఆధునీ కరిస్తామని, డిఎస్సీతో ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేస్తామని తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డి చేసిన ప్రకటన కొంత ఊరటనిచ్చేదిగా ఉన్నా, ఆచరణలో మాత్రం ఎక్కడవేసిన గొంగళి అక్కడే అన్నచందంగా ఉంది. ఎపిలో కూడా విద్యాశాఖ మంత్రి లోకేశ్ కూడా పాఠశాలల బలోపేతానికి అనేక హామీలు ఇచ్చారు. తెలంగాణలో పాఠశాలల ఆధునీకరణకు 2వేల కోట్లు కేటాయిస్తామని సిఎం అన్నారు. గతంలో ఎపిలో ఆంగ్ల మాధ్యమం పేరుతో, నాడునేడుతో జగన్ హడావిడి చేసినా.. క్షేత్రస్థాయి లో పరిస్థితుల్లో పెద్దగా మార్పు రాలేదు. ఈ క్రమంలో దశలవారీగా స్కూళ్లను ఆధునీకరించాలి. మౌళిక వసతులు కల్పించాలి. విద్యపై పెట్టుబడి దేశ సంపద అన్న సిఎం రేవంత్ మాటను నిలబెట్టుకుని చిత్తశుద్దితో పని చేయాలి.

పాఠశాల విద్యను ఎంతగా బలోపేతం చేస్తే సమాజం అంతగా బలోపేతం అవుతుంది. మంచి సమాజాం ఏర్పడడానికి పునాది పడుతుంది. విద్యకు ఎన్నివేల కోట్లు ఖర్చు చేసినా.. అది భవిష్యత్ పెట్టుబడిగానే చూడాలి. అనవసర పథకాలకు దుబారా చేసేకన్నా విద్య,వైద్యంపై శ్రద్ధ పెట్టి నిధులు కేటయిస్తే మంచిది. ఇలా చేయడం కోసం ఇరు రాష్ట్రాల ప్రభుత్వాలు కృషి చేయాలి. ఆరోగ్యశ్రీ పేరుతో కార్పోరేట్ స్కూళ్లకు వందలకోట్లు తగలెయ్యడం మానకుకోవచ్చు ప్రాథమికి ఆరోగ్య కేంద్రాలను, స్కూళ్లను బలోపేతం చేసేందుకు

అడుగులు వేస్తేనే మంచిది. దీంతో కార్పోరేట్ స్కూళ్ల దోపిడీ నుంచి తల్లిదండ్రులు బయటపడగలరు. కార్పోరేట్ స్కూళ్లు ముక్కుపిండి లక్షల్లో ఫీజులు వసూలు చేస్తున్నా నియంత్రణ లేకుండా పోయింది. ఏ అధికారి కూడా వారివైపు కన్నెత్తి చూడడం లేదు. లక్షల్లో ఫీజులు వసూళ్లు చేస్తున్నా..అడపాదడపా తల్లిదండ్రులు ఆందోళన చేస్తున్నా ప్రభుత్వాలు కిమ్మనకుండా ఉన్నాయి. కెజి టూ పిజి ఉచిత విద్యను అందించడానికి ప్రయత్నాలు సాగాలి. అలాగే పుస్తకాల ముద్రణ ఇంకా కొలిక్కి రాలేదు. ఉపాధ్యాయులు లేక నేటికీ తెరవని పాఠశాలలు కోకొల్లలు. తెలంగాణలో గత కెసిఆర్ ప్రభుత్వ నిర్వాకం వల్ల వేలాది స్కూళ్లు మూతపడ్డాయి. గిరిజన ప్రాంతంలో ఉపాధ్యాయులు లేక అనేక స్కూళు మూతపడి వున్నాయి. గిరిజన గ్రామాలకు నేటికీ రవాణా సౌకర్యం లేదు. కొన్నిచోట్ల ఉన్నత పాఠశాలలో ఇంగ్లీషు, లెక్కలు, భౌతిక శాస్త్రం, సామాన్య శాస్త్రాలకు సబ్జెక్టు టీచర్లు లేరు. కొన్ని వేల స్కూళ్లు 5 తరగతులకు కలిపి ఒకే ఒక్క ఉపాధ్యాయుడితో నడుస్తున్నాయి. విద్యలో తెలుగు రాష్ట్రాలు వెనకబడి పోవడానికి సరైన దృక్పథం, చిత్తశుద్ది లేకపోవడంగానే చూడాలి. ప్రభుత్వాల బాధ్యతా రాహిత్యం కారణంగా విద్యారంగం కుదేలవు తోంది. దేశవ్యాప్తంగా ఇదే దుస్థితి నెలకొంది. పిల్లలందరికి విద్యను చేరువ చేసే కార్యక్రమం జరగాలి. ఏ ఒక్క పిల్లవాడు బడిబయట లేకుండా చేయాలి. రాష్ట్ర ప్రజల అభివృద్ధికి, వికాసానికి సంబంధించిన ఒక ముఖ్యమైన నిర్ణయం తీసుకునే ముందు సంబంధిత పరిశోధనలు పరిగణలోకి తీసుకోవాలి. విద్యలో దేశంలోనే కేరళ ముందున్నది. అది కూడా మాతృభాష లోనే ప్రాథమిక విద్యను అందిస్తున్నది. కేరళ ప్రజలే ఎక్కువగా విదేశాల్లో ఉద్యోగాలు చేస్తున్నారు. మాతృభాషలో బోధన చేస్తూనే ఇంగ్లీష్, హిందీ భాషలు నేర్పితే సరిపోతుంది. ముందుగా ప్రతి ఒక్కరికి చదువు అన్నది నినాదంగా..దేశంలో జాతీయో ద్యమంగా సాగాలి. అలాగే ప్రైవేట్ స్కూళ్లపై అజమాయిషీ చేయాలి. డబ్బులు గుంజే విధానాన్ని అరికట్టాలి. వారు చట్టానికి లోబడి ఉండేలా చూడాలి. అంతేగాని వారిని పట్టించుకోకుండా.. వసూళ్లు చేసుకునేలా ప్రోత్సహించడం అరాచకం తప్ప మరోటికాదు. ఫీజుల నియంత్రణపై వేసిన కమిటీలు ఇచ్చిన సూచనలు బుట్టదాఖలు చేయడం ఎంతవరకు సమంజసమో ఆలోచించాలి. సర్కార్ బడులను నిజగానే బలోపేతం చేసి, బోధానా సిబ్బందిని నియమించి, మౌళిక వసతులు కల్పిస్తే ప్రజలు తప్పకుండా సర్కార్ బడులనే ఆశ్రయిస్తారు. విద్యారంగానికి పూర్వ వైభవం కూడా వస్తుంది.

# సమిష్టి పోరాటంతోనే తెలంగాణ ఏర్పాటు

## ఏ ఒక్కరి వల్లనో రాష్ట్రం ఏర్పడలేదు

## మహబూబాబాద్ ఎంపి బలరాం నాయక్

ములుగు,జూన్11: కేసీఆర్ ఒక్కడితో తెలంగాణ రాలేదని, తామంతా పోరాడితేనే సోనియా గాంధీ ప్రత్యేక రాష్ట్రం ఇచ్చారని మహబూబాబాద్ ఎంపి బలరాం నాయక్ అన్నారు. మేమందరం పార్లమెంటులో కొట్లాడితే తెలంగాణ వచ్చిందని వ్యాఖ్యానించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం రాష్ట్రంలో మరో 25 ఏళ్ల పాటు కాంగ్రెస్‌ను నిలబెట్టాలన్న సంకల్పంతో ముందుకు వెళ్తోందని అన్నారు. ములుగు జిల్లాలో జరిగిన ఇందిరమ్మ మహిళ పట్టాల పంపిణీ కార్యక్రమం సభ రాజకీయ వ్యాఖ్యలతో హాట్ టాపిక్‌గా మారింది. ఈ కార్యక్రమంలో రాష్ట్రమంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, భద్రాచలం ఎమ్మెల్యే వెంకట్రావు, ఎంపీ బలరాం నాయక్, ఇతర నాయకులు పాల్గొన్నారు.అయితే, ఈ సభలో ఎంపీ బలరాం నాయక్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. గిరిజన యూనివర్సిటీకి ప్రహరీ గోడ నిర్మాణం కోసం నిధులు వస్తున్నాయి. మొత్తం 800 కోట్ల నిధులు తీసుకువస్తున్నాం అని అన్నారు. మారుమూల గ్రామాలకు బ్రిడ్జిలు నిర్మించేందుకు నిధులు కేటాయిస్తున్నామని తెలిపారు. అలాగే ఆయన హరితహారం పథకంపై సంచలన వ్యాఖ్యలు చేస్తూ.. హరితహారం పేరుతో హరీష్ రావు 35 వేల కోట్ల రూపాయలు తినేశారు. నేను దీనిని నిరూపించగలను, హరీష్ రావు సిద్ధమా..? అంటూ సవాల్ విసిరారు. పైసలు తిన్నందువల్లే కేసుల్లో తిరుగుతున్నారు అంటూ విమర్శలు గుప్పించారు. అకాగే తెలంగాణ ఏర్పాటుపై కూడా ఎంపీ బలరాం నాయక్ మాట్లాడుతూ.. అందరం కలసి కొట్లాడితేనే తెలంగాణ వచ్చిందన్నారు. ఇదేదో కెసిఆర్ కొట్లాడితేనే రాలేదన్నారు. ఈ సందర్భంగా భద్రాచలం ఎమ్మెల్యే వెంకట్రావు మాట్లాడుతూ.. ములుగు జిల్లాలోని నా పరిధిలో ఉన్న రెండు మండలాలను అభివృద్ధి చేయాల్సిన బాధ్యత సీతక్కదే అని స్పష్టం చేశారు. అలాగే ప్రజలకు ప్రస్తుతం మార్కెట్ ధర రూ.60 ఉన్న సన్నబియ్యం ఉచితంగా అందించడం కాంగ్రెస్ ప్రభుత్వ సామాజిక సంకల్పానికి నిదర్శనమని అన్నారు.



# కాళేశ్వరం, ధరణి, మిషన్ భగీరథ

# పెద్ద స్కామ్‌లు

తప్పు చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ములుగులో ఆయన మీడియాతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడుతూ... గత ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు.

కాళేశ్వరం ప్రాజెక్టుపై కేంద్ర కమిషన్ రిపోర్ట్ వచ్చాక చట్టపరమైన చర్యలు తప్పవని, ఎంత పెద్దవాళు ఉన్నా వదలబోమని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హెచ్చరించారు. కాళేశ్వరం విచారణలో ఎలాంటి రాజకీయ కక్ష వేధింపులు ఉండవని స్పష్టం చేశారు. కమిషన్ ఇచ్చే రిపోర్ట్ ఆధారంగానే.. అందులో ఎవరి పాత్ర ఉంటే వారిపైనే చర్యలు ఉంటాయన్నారు. జాతిపితగా ప్రకటించుకునే వ్యక్తి దర్యాప్తు సంస్థ ముందు విచారణకు వచ్చారని విమర్శించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన కాళేశ్వరం, ధరణి, మిషన్ భగీరథ పథకాలు పెద్ద స్కామ్ అని పొంగులేటి మండిపడ్డారు. తెలంగాణ రాష్ట్రంలో మూడు అంశాల్లో దోచుకోవడం పెట్టుకున్నారు. కాళేశ్వరాన్ని ఎనిమిదవ వింతగా చూపించారు. గొప్ప ప్రాజెక్టుగా చెప్పిన కాళేశ్వరం వాళ్లున్న (బీఆర్ఎస్) సమయంలోనే కూలిపోయింది. సీఎం రేవంత్ రెడ్డి, నీటిపారుదల శాఖ ఉత్తమ్ కుమార్ రెడ్డిలు కాళేశ్వరంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి కాపాడే ప్రయత్నం చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు కూలిపోవడానికి గల కారణాలను తెలుసుకునే ప్రయత్నం చేసారు. రాష్ట్ర సంస్థలతో విచారణ జరిపితే పొలిటికల్, తప్పుడు ప్రచారాలు జరుగుతాయని కేంద్ర సంస్థతో విచారణ చేపట్టారు. కాళేశ్వరం నిర్మాణంలో ఉన్న లోపాలు బయటపడ్డాయి. ప్రాజెక్టు పేరుతో పింక్ కలర్ కుట్రని ఛేదించేందుకు కమిషన్‌ని నియమించింది. కేంద్ర సంస్థ

ఇచ్చిన రిపోర్టు ఆధారంగా జడ్జితో కమిషన్ వేసి పూర్తి వివరాలు తెలుసుకుంటూ ఉంటే.. దాన్ని తప్పు పట్టే ప్రయత్నం చేస్తున్నారు. తనకు తాను తెలంగాణ జాతిపితగా చెప్పుకునే పెద్ద మనిషి కూడా విచారణ హాజరు కావాల్సి వచ్చిందని మంత్రి పొంగులేటి విమర్శించారు. 'కమిషన్ రిపోర్టు ఆధారంగా వారిపై చట్టపరమైన చర్యలు ఉంటాయి. పేదోడు సొమ్ము తిన్న వాళ్లు ఎంత పెద్ద వాళ్లు ఉన్నా చట్టం తన పని తాను చేసుకుపోతుంది. కాళేశ్వరం విచారణలో ఎలాంటి రాజకీయ కక్ష వేధింపులు ఉండవు. కమిషన్ ఇచ్చే రిపోర్ట్ ఆధారంగానే ఇందులో ఎవరి పాత్ర ఉంటే వారిపైనే చర్యలు ఉంటాయి. మిషన్ భగీరథలో దోచుకున్నారు. రాష్ట్రంలో ఎక్కడికక్కడ భూములు అమ్ముకున్నారు. ఒక్కదాని తర్వాత మరొక దానిపై విచారణలు ఉంటాయి. ఇప్పుడు కాళేశ్వరంపై విచారణ కొనసాగుతుంది. వీటన్నింటితోటే ముడిపడిన అంశం ఫోన్ టాపింగ్. అందులో కూడా విచారణ జరుగుతుంది. అసలైన దోషులు ఎవరో త్వరలోనే తేలుతుందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.

## సర్కార్ బడుల్లోనూ కెజీ చదువులు

హైదరాబాద్,జూన్11(: రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లోనూ ప్రైవేట్ తరహాలో ఎల్‌కేజి చదువులు అందుబాటులోకి రానున్నాయి. వాటికి దీటుగా ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసే క్రమంలో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. ప్రీ ప్రైమరీ తరగతుల నిర్వహణకు తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రస్తుతం సర్కారు బడుల్లో ఒకటో తరగతి నుంచి చదువుకునే అవకాశం ఉండగా... ప్రైవేట్ పాఠశాలల్లో నర్సరీ, ఎల్‌కేజీ, యూకేజీ తరగతులు నడుస్తున్నాయి. పిల్లలకు మూడేళ్లు నిండగానే తల్లిదండ్రులు ప్రైవేట్ పాఠశాలల్లో చేర్పించేందుకు ఆసక్తి చూపుతున్నారు. దానివల్ల ప్రభుత్వ పాఠశాలల్లో ఏటేటా విద్యార్థుల సంఖ్య తగ్గుతోందని భావిస్తున్న ప్రభుత్వం.. శిశు విద్యను ప్రారంభించాలని నిర్ణయించింది. రాష్ట్రవ్యాప్తంగా 210 పాఠశాలల్లో ప్రీప్రైమరీ తరగతులు నిర్వహించాలని ఆదేశాలిచ్చింది. 2025-26 విద్యా సంవత్సరానికి నర్సరీ, ఎల్‌కేజీ, యూకేజీ తరగతుల్లో విద్యార్థులను చేర్చుకోవాలని డీఈవోలకు సూచించింది. దీంతో ఎంపికచేసిన పలు పాఠశాలల్లో ఈ తరగతులు వెంటనే అమల్లోకి రానున్నాయి. దీంతో తల్లిదండ్రులకు కూడా భరోసా ఏర్పడనుంది.

# మంగ్లీ బర్త్‌డే పార్టీలో విదేశీ మద్యం, గంజాయి

చెందిన వారు కూడా ఉన్నట్లు సమాచారం. ఈక్రమంలో రాత్రి 2 గంటల సమయంలో ఎస్‌వోటీ పోలీసులు రిసార్టుపై దాడులు చేశారు. పార్టీకి వచ్చిన వారిలో 48 మందికి గంజాయి పరీక్షలు నిర్వహించగా 9 మందికి పాజిటివ్ వచ్చినట్లు అధికారులు తెలిపారు. దీంతో వారిపై వివిధ సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారు. ఈ క్రమంలో సింగర్ మంగ్లీపై కేసు నమోదు అయింది. అనుమతి లేకుండా బర్త్‌డే పార్టీ నిర్వహించిన కారణంతో పోలీసులు ఆమెపై కేసు నమోదు చేశారు. మంగ్లీ తన పుట్టిన రోజు సందర్భంగా మంగళవారం రాత్రి చేవెళ్ల త్రిపుర రిసార్ట్‌లో తన స్నేహితులకు పార్టీ ఇచ్చారు. ఈ పార్టీకి చిత్ర పరిశ్రమకు చెందిన పలువురు సెలెబ్రిటీలు కూడా వెళ్లారు. దివి, కాసర్ల శ్యామ్, రచ్చ రవి, సింగర్ ఇంద్రావతి పార్టీలో పాల్గొన్నారు. ఈ క్రమంలో పోలీసులు రిసార్ట్‌పై దాడులు నిర్వహించారు. దామోదర్ అనే వ్యక్తి గంజాయి తీసుకుంటూ పట్టుబడ్డాడు. పోలీసులు అతడ్ని అదుపులోకి తీసుకున్నారు. విదేశీ మద్యాన్ని సైతం పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అనుమతి లేకుండా డీజే ప్లే చేసినందుకు డీజేను సీజ్ చేశారు. అనుమతి లేకుండా బర్త్ డే పార్టీ నిర్వహించినందుకు మంగ్లీపై పోలీసులు కేసు నమోదు చేశారు. మంగ్లీతో పాటు త్రిపుర రిసార్ట్ జీఎం శివరామకృష్ణపై కూడా పోలీసులు కేసు నమోదు చేశారు.

# అక్రమమైనింగ్ కేసులో గాలికి ఊరట

సొంత పూచీకత్తు సమర్పించాలని షరతు విధించింది. పదిహేనేళ్ల పాటు సుదీర్ఘంగా సాగిన ఓబుళాపురం అక్రమ మైనింగ్ కేసులో మే 6న నాంపల్లి సీబీఐ కోర్టు తీర్పు వెలువరించింది. ప్రధాన నిందితులైన బి.వి.శ్రీనివాసరెడ్డి, గాలి జనార్దనరెడ్డి, వి.డి.రాజగోపాల్, మెఫజ్ అలీఖాన్‌లకు ఒక్కొక్కరికి ఏడేళ్ల జైలు శిక్ష, రూ.20 వేల చొప్పున జరిమానా విధించింది. ప్రభుత్వ ఉద్యోగి అయిన రాజగోపాల్‌కు అదనంగా 4 ఏళ్ల జైలు శిక్ష, రూ.2 వేల జరిమానా విధించారు. ఈ తీర్పును వీరు మైకోర్టులో సవాల్ చేశారు. ఈ నేపథ్యంలో తెలంగాణ హైకోర్టు తాజా తీర్పుతో వీరికి ఊరట లభించింది. ఓఎంసీ కేసులో నిందితురాలైన ఐఏఎస్ అధికారిణి శ్రీలక్ష్మి పిటిషన్‌పై విచారణను హైకోర్టు 19వ తేదీకి వాయిదా వేసింది. కౌంటర్ దాఖలు చేయాలని సీబీఐకి నోటీసులు జారీ చేసింది.

## గ్రూప్-1 నియామకాలపై స్టే ఎత్తేయండి

### హైకోర్టును ఆశ్రయించిన నలుగురు అభ్యర్థులు

హైదరాబాద్,జూన్11:తెలంగాణలో గ్రూప్-1 నియామకాలపై స్టే ఎత్తివేయాలని కోరుతూ హైకోర్టును పలువురు ఆశ్రయించారు. ఈ మేరకు నాలుగు పిటిషన్లు దాఖలయ్యాయి. గ్రూప్-1 మెయిన్స్ పరీక్షా కేంద్రాల కేటాయింపు, మూల్యాంకనంలో అక్రమాలు చోటు చేసుకున్నాయని పలువురు అభ్యర్థులు గతంలో హైకోర్టులో పిటిషన్లు దాఖలు చేశారు. గత నెలలోనే ఈ పిటిషన్లపై వాదనలు జరిగాయి. పునర్‌మూల్యాంకనం చేయాలని లేదా మరోసారి మెయిన్స్ నిర్వహించాలని పిటిషనర్ల తరఫు న్యాయవాదులు కోరారు. అభ్యర్థులు కేవలం అపోహపడుతున్నారని, నిపుణులతో మెయిన్స్ పత్రాల మూల్యాంకనం చేయించామని టీ-జీపీఎస్సీ తరఫు న్యాయవాది కోర్టుకు తెలిపారు. గ్రూప్-1 నియామకాలు ఆలస్యమైతే ఎంపి-కై-న అభ్యర్థులు నష్టపోతారని పేర్కొన్నారు. వాదనలు విన్న న్యాయస్థానం గ్రూప్-1 నియామకాలపై స్టే విధించింది. సర్టిఫికెట్ వెరిఫికేషన్ పూర్తి చేయొచ్చని ఆదేశించింది. గ్రూప్-1 నియామకాలపై విధించిన స్టేను ఎత్తివేయాలని కోరుతూ గ్రూప్-1కు ఎంపికైన నలుగురు అభ్యర్థులు ఉన్నత న్యాయస్థానంలో వేర్వేరుగా పిటిషన్లు దాఖలు చేశారు. బుధవారం విచారణ సందర్భంగా స్టే వెకెట్ పిటిషన్లపై వాదనలు జరిగాయి. కౌంటరు దాఖలు చేయడానికి టీజీపీఎస్సీ, ఇతర న్యాయవాదులు సమయం కోరారు. విచారణను ఆలస్యం చేయొద్దని, దీని వల్ల ఎంపి-కై-న అభ్యర్థులకు ఇబ్బందులు ఉంటాయని హైకోర్టు తెలిపింది. వినిపించిన వాదనలే మళ్లీ వినిపించొద్దని, ఈనెల 30న పూర్తి స్థాయి వాదనలు వింటామని ఉన్నత న్యాయస్థానం స్పష్టం చేసింది.

# ఆగని సన్న బియ్యం దందా..!

## చిన్న బండితో పెద్ద వ్యాపారం..! పట్టించుకోని అధికారులు..!

**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జూన్ 11/ వైరా (అక్షరంన్యూస్)**

వైరా మండలంలో రేషన్ బియ్యం అక్రమదందా జోరుగా సాగుతోంది. మండలంలోని పలు గ్రామాలు వైరా,పినపాక, గరికపాడు, నారుపునేనిపల్లి, రెబ్బవరం,తాటిపూడి, సోమవారం తదితర గ్రామాల నుండి రేషన్ బియ్యాన్ని సేకరిస్తున్నారు.ఈ పీడీఎస్ బియ్యాన్ని అక్రమ దారులు గుర్తుచప్పుడు కాకుండా రహస్య స్థావరాలకు తరలిస్తూ కొందరు అక్రమార్కులు సొమ్ముచేసుకుంటున్నారు.

కొత్తదారి ఎంచుకున్న అక్రమార్కులు....!

సన్న బియ్యాన్ని డీలర్ల వద్ద నుంచే అక్రమార్కులకు తక్కువ ధరకు విక్రయిస్తున్నారు. అక్రమార్కులు బియ్యం తరలింపులో నయా విధానం అవలంభిస్తున్నారు.గతంలో ఆటోలు, టాటా ఏసీ వాహనాలలో రేషన్ బియ్యాన్ని ఒకేసారి తరలించేవారు.ఈ క్రమంలో పెద్ద మొత్తంలో బియ్యం పట్టుబడితే పట్టుబడిన మొత్తం బియ్యం బస్తాల్ని సీజ్ చేసేవారు.ఇలా ఇబ్బందులు ఎదురవుతున్నాయని భావించిన అక్రమార్కులు రవాణాకు ద్విచక్ర వాహనాలను ఉపయోగిస్తున్నారు.ఎవరికీ అనుమానం రాకుండా ద్విచక్ర వాహనాలపై రెండు, మూడు బస్తాలు తరలిస్తున్నారు. మార్గమధ్యలో ఎవరైనా అడిగితే ఇవి మా సొంత బియ్యం అని బుకాయిస్తున్నారు.తక్కువ కిలోల చొప్పున బస్తాల్లో తరలిస్తూ కొద్దికొద్దిగా రేషన్ బియ్యాన్ని రహస్య స్థావరాలకు చేరవేస్తున్నారు

పగలు లేదు రాత్రి లేదు...!

పగలు పూట సేకరించిన బియ్యాన్ని అక్రమంగా రాసేస్తావరాల్లో నిల్వ ఉంచి. వేకువ జామున 3 గంటల నుండి వారు పెద్ద ఎత్తున వాహనాల్లో తరలిస్తున్నారు.రేషన్ బియ్యం పక్కదారి పట్టకుండా



పర్యవేక్షించాల్సిన అధికారులు నామమాత్రంగా అయినా తనిఖీలు కూడా చేయటం లేదు.దీంతో అక్రమార్కుల దందా రోజురోజుకూ పెరుగుతూనే ఉంది.. ఇప్పటికైనా అధికారులు స్పందించి వారిపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# ప్రైవేట్ విద్యాసంస్థల బస్సులకు తప్పనిసరిగా ఫిట్ నెస్ సౌకర్యం ఉండాలి..

## నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు.. వైరా మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ వరప్రసాద్ హెచ్చరిక..





ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జూన్ 11/ వైరా (అక్షరంన్యూస్)

ఈ ఏడాది విద్యా సంవత్సరం ప్రారంభం అవుతున్న నేపథ్యంలో వైరా డివిజన్ పరిధిలో ఉన్న అన్ని ప్రైవేట్ స్కూళ్లలో, కళాశాలల్లో బస్సుల్లో ఫిట్నెస్ తప్పనిసరిగా కలిగి ఉండాలని వైరా మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ వరప్రసాద్ సూచించారు. బుధవారం ఆయన వైరాలో తనను కలిసిన విలేకరులతో మాట్లాడుతూ బస్సులు కండిషన్ లో లేకుండా నడిపితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. వైరా డివిజన్ పరిధిలోని వైరా, తల్లాడ, కొనిజర్ల, బోనకల్లు, మధిర, ఎరుపాలెం మండలాల్లో ప్రైవేట్ స్కూల్లో, కళాశాలలో బస్సులు కండిషన్ లో ఉండే విధంగా యాజమాన్యం చర్యలు తీసుకోవాలని సూచించారు. వాహనాల్లో విద్యార్థులకు సీట్ల సౌకర్యం ఉండాలని, ఆర్టిఏ అధికారుల నుండి పూర్తి ఫిట్నెస్ తో కూడిన సర్టిఫికెట్ వచ్చిన తర్వాతనే బస్సులను బయటకు తీయాలన్నారు. వాహనాల్లో విద్యార్థులను ఎక్కువగా ఎక్కించకూడదని, బస్సు డోర్ దగ్గర తప్పనిసరిగా ఓ వ్యక్తిని ఉంచాలని సూచించారు. బస్సులకు సంబంధించిన అన్ని పత్రాలు, డ్రైవర్లకు లైసెన్సులు ఉండాలని తెలిపారు. అనుభవం కలిగిన డ్రైవర్లను పెట్టుకోవాలని, సంపూర్ణంగా ఆరోగ్యంగా ఉండే విధంగా చూసుకోవాలని తెలిపారు. 60 ఏళ్ల లోపు వయసున్న డ్రైవర్లను పెట్టుకోవాలని వెల్లడించారు. ఎవరు నిబంధనలు అతిక్రయించిన ఆ వాహనాలను సీజ్ చేయటం జరుగుతుందని హెచ్చరించారు.



# పెరిగిన పెన్షన్ కోసం ఎదురు చూస్తున్న పెన్షన్ దారులు.

**గెజిట్ ను అమలు చేయాలని పెన్షన్ దారుల డిమాండ్.**

**సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఉప ప్రధాన కార్యదర్శి వేణుమాధవ్.**

**జ్యోతి నగర్ ఎన్టిపిసి జూన్ 11 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్**

బొగ్గు గని పెన్షన్ దారులకు కనీస నెల వారి పెన్షన్ వెయ్యి రూపాయలు పెరిగి సంవత్సరం గడిచినా ఇంత వరకు గెజిట్ ను సిఎంపీఎఫ్ అధికారులు అమలు చేయకుండా, నిర్లక్ష్యం వల్ల కనీస పెన్షన్ పొందేందుకు అర్హులైన చాలా మంది రిటైర్డ్ ఉద్యోగులు, వితంతువులు ఇబ్బందులకు గురవుతున్నారని సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఉప ప్రధాన కార్యదర్శి అళవందార్ వేణు మాధవ్ ఒక ప్రకటన లో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగరేణి పెన్షన్ అందని అభాగ్యురాలు మంచిర్యాల జిల్లా భీమారం మండలంలో నివసిస్తున్న లింగం ప్రేమలత, ఈమె భర్త నరసింహ రెడ్డి సింగరేణిలో సుదీర్ఘ కాలం పని చేసి మరణించాడని, కోల్ మైన్స్ పెన్షన్ స్కీం-1998 ప్రకారం వితంతువులకు కార్మికునికి లభించే పెన్షన్ లో అరవై శాతం లెక్కించగా ప్రేమలత కు కోల్ మైన్స్ పెన్షన్ నెలకు కేవలం 744 రూపాయలు మంజూరై మే ,2011 నుంచి తీసుకుంటున్నారని, ఐతే భారత బొగ్గు మంత్రిత్వ శాఖ కోల్ మైన్స్ పెన్షన్ స్కీం-1998 ను సవరించి కనీస పెన్షన్ 350 స్థానంలో 1000 చెల్లించాలని మార్చి 2024 సంవత్సరంలోగెజెట్ ప్రకటించిందని ఆయన పేర్కొన్నారు. సింగరేణి సంస్థలో పనిచేసి పదవి విరమణ పొంది తర్వాత 1000 లోపు తీసుకునే విశ్రాంత కార్మికుల సంఖ్య దాదాపు 8349 మంది ఉన్నారని, కనీస పెన్షన్ 1000 రూపాయలకు పెరిగిందని తెలియని చాలా మంది విశ్రాంత కార్మిక కుటుంబాలు మారుమూల ప్రాంతాల్లో నివసిస్తున్నారని , అలాంటి వారికి సమాచారం లేకపోవడంతో వచ్చిన వెయ్యి లోపు పెన్షన్ ను పొందుతూ ఆర్థికంగా బాధపడుతున్నారని ఆయన అన్నారు. ఆ కోవలోనే వితంతు పెన్షన్ తీసుకుంటున్న లింగం ప్రేమ లత విషయం తనకు పెరిగిన కనీస పెన్షన్ వెయ్యి రూపాయలను ఇప్పించాలని కోరుతున్నదని , ఈ విషయమై సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ పక్షాన గోదావరిఖని లో ఉన్న కోల్ మైన్స్ ప్రావిడెంట్ ఫండ్ రీజినల్ కమిషనర్ దృష్టి కి తీసుకెళ్ళిన మేరకు అయన వెంటనే స్పందించి పెన్షన్ ఫండ్ నోడల్ బ్యాంక్ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ధన్ బాద్ కు %జూఖీ/85/+ణఖ/=జుజ/నాదీ×% ఈ-మెయిల్ ద్వారా తేదీ 9,జూన్, 2025 న లేఖ రాశారని ఆయన పేర్కొన్నారు. గోదావరి ఖని ప్రాంతీయ కమిషనర్ పెరిగిన కనీస పెన్షన్ వెయ్యి రూపాయలు దొరకని వారి గురించి పలు సార్లు ఎస్బిఐ- ధన్ బాద్ బ్యాంకు కు సమాచారం పంపినా కూడా వారు నిర్లక్ష్యం వహిస్తూ పెన్షన్ సవరించడం లేదని ఆయన ఆరోపించారు. దాంతో ప్రేమలత లాంటి అభాగ్యురాల తో పాటు ఎంత మంది ఉన్నారో తెలుసుకొని వారిని ఆదుకోవాలని, సవరించిన కనీస పెన్షన్ వెయ్యి వచ్చేలా కృషి చేస్తున్న సిఎంపిఎఫ్ రీజినల్ కమిషనర్ హరి పచౌరి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నామని ఆయన అన్నారు.

# ప్రతి నిరుపేదకు ఇల్లు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం..



**ఎమ్మెల్యే ఓదెల/పెద్దపల్లి జూన్ 11(అక్షరం న్యూస్)**

ప్రతి నిరుపేదకు ఇల్లు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యమని ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు ఈ సందర్భంగాఓదెల మండలం, కనగర్తి గ్రామంలో బుధవారం ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు పట్టాలను అందజేసి నూతన ఇండ్ల నిర్మాణాలకు ముగ్గులు పోసి భూమి పూజ చేసి పనులుప్రారంభించారు

ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ...

పెద్దపల్లి నియోజకవర్గంలో ప్రభుత్వం 3,500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసిందన్నారు. ఈ కనగర్తి గ్రామంలో నలభై ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కావడం జరిగిందని అన్నారు.17 నెలల కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రైతులు, ఇండ్లు, అభివృద్ధి విషయంలో ఎలాంటి రాజి పడకుండా అభివృద్ధి లక్ష్యంగా పని చేస్తున్నామన్నారు. బిఆర్ఎస్ పదేళ్ల కాలంలో ఇంతవరకు నిరుపేదలకు ఇల్లు ఇవ్వకుండా మోసం చేసింది అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడం జరుగుతుంది అన్నారు.నేను శాసనసభ్యుడిగా ఎన్నికైన తర్వాత గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్నాను అన్నారు. ప్రభుత్వం సన్నవడ్లకు బోనస్ ఇచ్చి రైతులను ఆదుకుంటుంది అన్నారు. గత 30 సంవత్సరాలుగా ఎన్నడు లేని విధంగా ఈ వేసంగి ఘనైనిమైన వరి పంట పండిందని రైతులకు 10 నుంచి 15 వేల రూపాయలు అదనపు లాభం వచ్చిందన్నారు. ఈ వేసవిలో సన్న ధాన్యం పండించిన రైతులకు 31కోట్లు ఆపైన రూపాయలు ఈ వారం రోజుల్లో ప్రభుత్వం బోనస్ వేస్తుంది అన్నారు. ప్రభుత్వం బోనస్ ఇవ్వడంతో సీడ్ కంపెనీలు కూడా రైతులకు అదనంగా వడ్లకు ధర పెంచింది అన్నారు.

ఈ కార్యక్రమంలో ఓదెల మండల పార్టీ అధ్యక్షులు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి మాజీ సర్పంచ్ పిట్టల సరిత రవికుమార్ ఎంపీడీవో జీ తిరుపతి మరియు గ్రామ కార్యదర్శి మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.



## గాంధీభవన్ లో ప్రజలతో ముఖాముఖి సమావేశం లో పాల్గొన్న...మంత్రి కొండా సురేఖ, టిజీ ఐడిసి చైర్మెన్ మువ్వా విజయబాబు





**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ జూన్ 11 (అక్షరంన్యూస్)**

హైదరాబాద్: గాంధీ భవన్ లో తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ప్రజా సమస్యలు పరిష్కరించడానికి వీలుగా ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న మంత్రులతో ముఖాముఖి కార్యక్రమంలో పాల్గొన్న అటవీ, పర్యావరణం మరియు దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ , టిజీ ఐడిసీ చైర్మెన్ మువ్వా విజయబాబు , ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ కొత్వాల్ , డిసిసిబి డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య , వివిధ జిల్లాల కాంగ్రెస్ పార్టీ నాయకులు. ఈ కార్యక్రమం లో ప్రజల సమస్యలు పరిష్కరించడానికి ప్రజల వద్ద నుంచి వినతులు స్వీకరించడం, సమస్యలను సంబంధిత అధికారులకు నేరుగా ఫోన్ చేసి పరిష్కారానికి కృషిచేయడం జరిగిందని తెలిపారు.

## భూ సమస్యల పరిష్కారానికి భూభారతి రెవెన్యూ సదస్సులలో దరఖాస్తు చేసుకోవాలి



**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /జూన్ -11(అక్షరం న్యూస్ )**

భూభారతి రెవెన్యూ సదస్సులో భూములకు సంబంధించిన దరఖాస్తులు చేసుకోవాలని ముస్తాబాద్ తహసీల్దార్ సురేష్ అన్నారు. సోమవారం ముస్తాబాద్ మండల పరిధిలోని మొట్టయి పల్లి, తెర్లు మద్ది గ్రామంలో భూభారతి రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో నెలకొన్న భూముల సమస్యలను పరిష్కరించుకునేందుకు ప్రభుత్వం భూభారతి చట్టాన్ని తీసుకువచ్చిందని అన్నారు. రైతులు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు

## కీర్తిశేషులు తేజావత్ బాలాజీ నాయక్ కిఘన నివాళులు అర్పించిన..భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ శీలం పాపారావు



**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ జూన్ 11/ తల్లాడ (అక్షరంన్యూస్)**

తల్లాడ మండలం అంజనాపురం గ్రామానికి చెందిన భారతీయ జనతా పార్టీ ఖమ్మం జిల్లా గిరిజన నాయకులు తేజావత్ బాలాజీ నాయక్ అకాలమరణం చెందిన విషయం తెలుసుకొని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ శీలం పాపారావు బుధవారం వారి స్వగృహానికి వెళ్లి వారి చిత్రపటానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులకి మనోధైర్యం కల్పించారు. మండల కేంద్రం లో ఒక బలమైన నాయకులను కోల్పోవటం చాలా బాధాకరం అని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తల్లాడ మండల అధ్యక్షులు చల్లా నాగులు, జిల్లా నాయకులు వీరవెల్లి రాజేష్, ఖమ్మం 1 టౌన్ అధ్యక్షులు గడీల నరేష్, ప్రధాన కార్యదర్శి పాలేపు రాము,తల్లాడ మండల నాయకులు పాల్గొన్నారు.



# నాడు తెలంగాణను.. నేడు ఉద్యమకారులను అడ్డుకుంటున్నారు...

### ఇచ్చిన హామీలు నెరవేర్చకుంటే సహించం..
### టిఆర్ఎస్ కు పట్టిన గతే కాంగ్రెస్కు తప్పదు..
### ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్తుల సోమయ్య
### నల్ల దుస్తులతో నిరసన..

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జూన్ 11 (అక్షరంన్యూస్)



హైదరాబాద్, నాడు తెలంగాణ రాకుండా అడ్డుపడ్డారు నేడు ఉద్యమకారుల కార్డులు పడుతున్నారని ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్తుల సోమయ్య అన్నారు. హైదరాబాద్ నగరంలోని అమరవీరుల స్థూపం వద్ద నల్ల జండాలు, నల్ల కడువాలతో వెళ్ళి నిరసన వ్యక్తం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఉద్యమకారులను ఏకం చేసి అమరవీరుల స్థూపం వద్దకు ర్యాలీగా వెళ్లి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బత్తుల సోమయ్య మాట్లాడుతూ... ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో తెలంగాణ ప్రాంతానికి ఏ విధంగా అయితే అన్యాయం జరిగిందో నేడు ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో కూడా ఉద్యమకారుల కుటుంబాలకు తీరని అన్యాయం జరుగుతుందని అన్నారు. తెలంగాణ ఉద్యమంలో కీలక ఘట్టంగా ఉన్న మిలియన్ మార్చ్ ను ఆదర్శంగా తీసుకుని మరో మిలియన్ మార్చ్ కు సిద్ధం అవుతామని అన్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో నాడు అన్ని పార్టీలను, అన్ని వర్గాలను ఏ విధంగానైతే తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కలుపుకుని పోరాడామో అదే పందాలో నేడు కూడా మరో ఉద్యమానికి నాంది పలుకుతామని అన్నారు. మాతో కలిసిరావడానికి గ్రామ స్థాయి నుంచి పట్టణాల వరకు అందరూ సిద్ధంగా ఉన్నారనీ,
మా మౌనాన్ని చేతగానితనంగా భావించ వద్దని హెచ్చరించారు. టీఆర్ ఎస్ పాలనలో ఉద్యమ నేతగా ఉన్న కేసీఆర్ ను పదేళ్లపాటు సహించాం ఇలాంటి న్యాయం జరగలేదు. ఎలాగైతే ముఖ్యమంత్రి నేను చేసామా అలాగే పుట్టగతులు లేకుండా చేశామని అన్నారు. ప్రత్యేక తెలంగాణ ఇచ్చారనే ప్రేమతో, సోనియా గాంధీపై గౌరవంతో కాంగ్రెస్ కు అవకాశం ఇచ్చి రెండేళ్లు కావాస్తున్నా..,
ఉద్యమ కారుల సమస్యలను పరిష్కరించేందుకు కానీ, వారికి ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చేందుకు మీనమేశాలు లెక్కిస్తున్నారు. తెలంగాణ వ్యతిరేకుల చెప్పుడు మాటలువిని ఉద్యమకారులకు అన్యాయం చేయాలని చూస్తే నష్టపోయేది కాంగ్రెస్ పార్టీయే అని సోమయ్య అన్నారు. నాడు రాష్ట్రంలో వలస వాదులపై పోరాడామనీ,
నేడు కాంగ్రెస్ పార్టీలో చేరి ఉద్యమకారులకు అన్యాయం చేయాలని ఆ పార్టీని తప్పుదోవ పట్టిస్తున్న వలసవాదులను కనిపెట్టుకుని.., ఉద్యమకారులకు న్యాయం చేయాలనీ అన్నారు. ప్రజా ప్రతినిధులకు అధికారులకు వినతి పత్రాలు ఇవ్వడానికి వెళ్తున్న ఉద్యమకారులను నేడు కాంగ్రెస్ పార్టీలోకి వచ్చిన నాయకులే ఇవ్వకుండా అడ్డుకుంటున్నారని బత్తుల సోమయ్య ఆవేదన వ్యక్తం చేశారు. సోనియమ్మ అంటే.., కాంగ్రెస్ పార్టీ అంటే తమకు గౌరవం, నమ్మకం ఉందనీ అన్నారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించి ఏదో ఒక ప్రకటన చేయాలని కోరారు. మేమేమన్నా మీ అస్తులు అడుగుతున్నామా..? మాకు న్యాయ బద్ధంగా రావాల్సిన హక్కులనే కదా.. అడిగేది అని ఆగ్రహం వ్యక్తం చేశారు. మా బిడ్డల ప్రాణ త్యాగం కనిపించడంలేదా..? వారిని కోల్పోయిన తల్లిదండ్రుల అక్రందన వినిపించడంలేదా..? వారి ఉసురు తగిలిన ప్రభుత్వం ఏమైందో.. గుర్తు చేసుకోండి అని సోమయ్య అన్నారు. ప్రజలంతా కసితో ఉన్నారనీ. ఉద్యమకారులు ఒక్క పిలిపునిస్తే... చీమల దండులా వచ్చి పాములను ఖతం పట్టిస్తారనీ, అక్కడి దాకా తెచ్చుకోవద్దని హెచ్చరించారు.

# ప్రభుత్వ విద్యా వ్యవస్థను ప్రభుత్వ ఇంటర్ వ్యవస్థను కాపాడాలి...

### కార్పొరేట్ ఇంటర్ వ్యవస్థను కట్టడం చేయాలి...
### తెలంగాణ విద్యా కమిషన్ కు
### టిజీ జెఎల్ ఏబి475 రిపోర్టు

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జూన్ 11/ వైరా (అక్షరంన్యూస్)



తెలంగాణ రాష్ట్రంలో ఉన్నత విద్యలో కీలకంగా ఉన్న ఇంటర్ విద్యను ,కార్పొరేట్ శక్తుల నుంచి కాపాడాలని అందరికీ ఇంటర్ విద్య అందేటట్లు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పటిష్టం చేయాలని ఈరోజు తెలంగాణ విద్యా కమిషన్కు తమ సంఘం నుంచి రిపోర్టు అందజేసినట్లు తెలంగాణ గెజిటెడ్ జూనియర్ లెక్చరర్స్ అసోసియేషన్ -475 రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు డాక్టర్ వి. శ్రీనివాస్ డాక్టర్ కొప్పిశెట్టి సురేష్ తెలిపారు.
బుధవారం హైదరాబాదులో తెలంగాణ విద్యా కమిషన్ ఆఫీసులో తెలంగాణ విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరు మురళి ఐఏఎస్
ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రంలో ఇంటర్ విద్యపై ప్రజాభిప్రాయ సేకరణలో భాగంగా నిర్వహించిన సమావేశంలో, తమ సంఘము పాల్గొంటూ ,
అనేక సూచనలు అందజేసినట్లు తెలుపుతూ,
1969 లో 10ం2ం3 విధానములో భాగంగా ఉమ్మడి రాష్ట్రంలో ఇంటర్ విద్యా వ్యవస్థ ప్రారంభించడం జరిగిందని ,ఇంటర్ విద్యా వ్యవస్థ లో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదివిన అనేకమంది అనేక ఉన్నత స్థానాలు పొందడం జరిగింది తెలుపుతూ ,క్రమేపి ప్రభుత్వ విధానాల వల్ల ప్రైవేటు ,కార్పొరేట్ శక్తులకు ఇంటర్ విద్య ను వ్యాపార వస్తువుగా మార్చుకున్నారని తెలుపుతూ ,ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో గత విద్యా సంవత్సరంలో ప్రథమ, ద్వితీయ సంవత్సరం విద్యార్థులు 9,97, 012 వార్షిక పరీక్షలు రాయడం జరిగింది అని తెలుపుతూ, ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో వివిధ మేనేజ్మెంట్ లో 3019 కళాశాలలు ఉన్నాయని తెలుపుతూ, ఇందులో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రస్తుతం 440 ఉన్నాయి అని తెలుపుతూ, కార్పొరేట్ కళాశాలు తమ అబద్ధపు ,ప్రచార ప్రకటనలతో తెలంగాణ రాష్ట్రంలోని సామాన్య, మధ్యతరగతి కుటుంబాల విద్యార్థుల ఆకర్షించి అత్యధిక ఫీజులు పొందుతూ తప్పుడు ప్రకటన చేస్తున్నారని తెలిపారు చాలామంది తల్లిదండ్రులు అప్పులు చేసి వీటిలో చేరుస్తున్నారని తెలిపారు విద్యార్థులపై ఒత్తిడితో అనేకమంది ఆత్మహత్యలు చేసుకున్న సంఘటన కూడా జరుగుతుందని తెలిపారు. వీటిని కట్టడి చేయకపోతే విద్యా వ్యవస్థ నాశనం జరుగుతుందని తెలిపారు. రాష్ట్ర బడ్జెట్లో 15% నిధులను ప్రభుత్వ విద్యా వ్యవస్థ గురించి కేటాయించాలని కోరారు. అదేవిధంగా ప్రభుత్వ ఉన్నత విద్యలో కీలకమైన ఇంటర్ విద్యా వ్యవస్థలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో తమ శక్తి మేరకు కృషి చేస్తున్నప్పటికీ, అనేక వ్యవస్థకరమైన పరమైన ఇబ్బందుల వలన ముందుకు వెళ్లలేకపోతున్నాయని తెలుపుతూ, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కొన్ని మార్పులు చేర్పులు చేయాల్సిన ఆవశ్యకతను వివరిస్తూ సూచనలు అందజేయడం చేయడం జరిగింది. కార్పొరేట్ కళాశాలలో విద్యార్థుల ఆత్మహత్యలపై కార్పొరేట్ కళాశాలల గురించి గత ప్రభుత్వ నియమించిన ప్రొఫెసర్ నీరదా రెడ్డి కమిటీ రిపోర్ట్ ని బహిర్గతం చేయాలని డిమాండ్ చేయడం జరిగింది. హైదరాబాదులో ఇంటర్ విద్య పై ఏర్పాటు చేసిన ప్రజా అభిప్రాయ సేకరణ లాగా తెలంగాణ రాష్ట్రంలో ఉమ్మడి జిల్లాలో కూడా ఇంటర్ విద్యపై ప్రజా అభిప్రాయ సేకరణ చేయాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో అనేక విద్యార్థి సంఘాలు, అధ్యాపక సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు పాల్గొనడం జరిగింది .ఈ సందర్భంగా కమిషన్ చైర్మన్ ఆకునూరు మురళి కి, విద్యా కమిషన్ సభ్యులకు తెలంగాణ గెజిటెడ్ జూనియర్ లెక్చరర్స్ అసోసియేషన్ -475 నుంచి రిపోర్టు అందజేశారు. ఈ కార్యక్రమంలో
డాక్టర్ వి శ్రీనివాస్, డాక్టర్ కొప్పిశెట్టి సురేష్,
రాష్ట్ర నాయకులు ఎం వెంకట ముత్యం ,సంగీత, షాహినా బేగం, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ జూనియర్ కళాశాల అడ్మిషన్డ్రైవకు సంబంధించిన గేయం ఆవిష్కరించిన..ఇంటర్ విద్యా డైరెక్టర్

ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ జూన్ 11 /వైరా (అక్షరంన్యూస్)



ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థుల అడ్మిషన్ డ్రైవ్ కు సంబంధించి ప్రముఖ గాయకుడు ,లెక్చరర్ ఎం వెంకట ముత్యం రాసి, ఆలపించిన పాటను బుధవారం హైదరాబాదులో ఇంటర్ విద్యా కార్యాలయంలో ఇంటర్ విద్యా డైరెక్టర్%ం% తెలంగాణ ఇంటర్ బోర్డు సెక్రటరీ శ్రీకృష్ణ ఆదిత్య, ఐఏఎస్ ఆవిష్కరించినట్లు తెలంగాణ గెజిటెడ్ జూనియర్ అసోసియేషన్ ం 475 రాష్ట్ర అధ్యక్ష , కార్యదర్శులు డాక్టర్ వి శ్రీనివాస్, డాక్టర్ కొప్పిశెట్టి సురేష్ తెలిపారు. ప్రస్తుత పరిస్థితులలో కార్పొరేట్ కళాశాలలో సామాన్య మధ్యతరగతి ప్రజలను తమ మోసపు మాటలతో, ప్రకటనలతో మభ్యపరిచి కళాశాలకు పిల్లలు ఆకర్షిస్తున్నారు అని తెలుపుతూ, ప్రభుత్వ జూనియర్ కళాశాల గురించిన విషయాలతో మంచి పాటను రాసి పాడటం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా ఇంటర్ విద్యా డైరెక్టర్ గాయకుడు, రచయిత, లెక్చరర్ వెంకట ముత్యం ని అభినందించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఈ నెల చివర కల్లా విద్యార్థులు ఒక లక్ష
అడ్మిషన్లు పైగా పొందే విధంగా అధ్యాపకులు అందరూ సమిష్టిగా కృషి చేయాలని తెలిపారు. నూతన అధ్యాపకుల సర్వీసు కు సంబంధించి పోలీసు వెరిఫికేషన్ విషయంలో నిన్న జూమ్ మీటింగ్లో దిశ నిర్దేశం చేసిన గౌరవ ఇంటర్ విద్యా డైరెక్టర్ కి, టిజీ జెఎల్ ఏబి475 సంఘం తరపున ధన్యవాదాలు తెలియజేశారు. గతంలో
కొన్ని కళాశాల నుంచి నూతన అధ్యాపకుల సంబంధించి యాంటిస్టేన్స్ పంపడం జరిగిందని వాటి వెరిఫికేషన్ పూర్తి పోలీసు సర్టిఫికెట్ రావడం కూడా జరిగిందని తెలపగా ,అలాంటి వారు
మరల పంపవలసిన అవసరం లేదని తెలిపారు . నూతన అధ్యాపకుల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అత్యధిక అడ్మిషన్లు చేరే విధంగా మొదటి కర్తవ్యం పెట్టుకోవాలని తెలుపుతూ, నూతన అధ్యాపకుల సమస్యలన్నిటిని పరిష్కరిస్తామని, బదిలీలకు సంబంధించి
కూడా అడ్మిషన్ ప్రక్రియ పూర్తి అయిన తర్వాత కచ్చితంగా పరిశీలిస్తామని ఎవరు కూడా ఎలాంటి ఆందోళన చెందవద్దని, ఇంటర్ విద్యా డైరెక్టర్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర జిల్లా నాయకులు డాక్టర్ వి శ్రీనివాస్ డాక్టర్ కొప్పిశెట్టి సురేష్ సంగీత షాహినా బేగం భాస్కర్ వెంకట ముత్యం రాజు, గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# టిపిసిసి ప్రధాన కార్యదర్శి కట్ల రంగారావు ని సన్మానించిన.. వైరా మున్సిపాలిటీ 4 వార్డు వాస్తవ్యులు.



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జూన్ 11 /వైరా (అక్షరంన్యూస్)

టిపిసిసి ప్రధాన కార్యదర్శిగా నియమితులైన కట్ల రంగారావు ని వైరా మున్సిపాలిటీ పరిధిలోని నాలుగో వార్డ్ కు సంబంధించిన వాస్తవ్యులు తుమ్మల చిన్ని, మర్శకట్ల రవి, మర్శకట్ల ప్రసాద్, శిరసాని సరేష్, గోరంట్ల రత్నం, తుమ్మల సుధాకర్, కోట బాబు తదితరులు శాలువాతో సత్కరించి మిఠాయి పంచిపెట్టారు. అనంతరం కట్ల రంగారావు కి శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కలిగి ఉండాలి



రాజన్న సిరిసిల్ల/ముస్తాబాద్/జూన్-11(అక్షరం న్యూస్)
ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కలిగి ఉండాలని బ్యాంక్ అధికారులు అన్నారు నామాపూర్ గ్రామంలో ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సం దర్భంగా మాట్లాడుతూ ఆర్థిక అక్షరాస్యత కష్టపడి సంపా దించిన వాటికి విలువను, గుర్తింపును తీసుకువస్తుందన్నా రు. భవిష్యత్ ప్రణాళికలో ఆర్థిక అక్షరాస్యత కీలక పాత్ర పోషిస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా ప్రధానమంత్రి సురక్ష యోజన, సామాజిక భద్రతా పథకాలు, ఇన్సూరెన్స్, పొదుపు సంఘాలు, సైబర్ నేరాలపై పొదుపు,బడ్జెట్,నామినేషన్ ప్రాముఖ్యత, ఉద్గమ్ పోర్టల్,ఆర్ బీ ఐ ఒంబుడ్స్మేన్ పథకం,పై ప్రజల కు వివరించారు ఈ కార్యక్రమం లో ఆర్ బీ ఐ ఎల్ డి ఓ సాయితేజ రెడ్డి ,జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ మల్లికార్జున వివరించారు.ఈ కార్యక్రమం లో సెర్ప్ ఏపీఎం దేవరాజు ,ఆర్థిక అక్షరాస్యత కౌన్సెలర్స్ హరీష్,కల్పన,శ్రీకాంత్,మహిళ సంఘము లీడర్ షహనాజ్ ,సభ్యులు పాల్గొన్నారు.

# నిడిగొండ వద్ద సత్వరమే అండర్ పాస్ ఏర్పాటు చేయాలి



జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్) జూన్ 11:
వరంగల్-హైదరాబాద్ జాతీయ రహదారిపై మండలంలోని నిడిగొండ వద్ద అండర్ పాస్ సత్వరమే ఏర్పాటు చేయాలని వరంగల్ ఎంపి కడియం కావ్య, ఎమ్మెల్యే కడియం శ్రీహరికి బుధవారం గ్రామస్తులు విజ్ఞప్తి చేశారు. జాతీయ రహదారిపై నిడిగొండ వద్ద అండర్ పాస్ ఏర్పాటు విషయంకు సంబందించి స్థల పరిశీలన కోసం ఎంపి కడియం కావ్య, ఎమ్మెల్యే కడియం శ్రీహరి బుధవారం నిడిగొండకు వచ్చారు. ఈ సందర్భంగా నిడిగొండ వద్ద 163 జాతీయ రహదారికి ఇరువైపుల సర్వీస్ రోడ్లతో పాటు డ్రైనేజ్ కాలువల నిర్మాణం పూర్తి కాలేదని, రెండు యూ-టర్ల వద్ద లైట్లు ఏర్పాటు చేయలేదని, అండర్ పాస్ లేకపోవడం వల్ల ఇప్పటి వరకు సుమారు 40 మంది రోడ్డు ప్రమాదాలకు గురై వ మృతి చెందారని, 80 మంది గాయపడ్డారని గ్రామస్థులు ఎంపి, ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. రఘునాథపల్లి ఎన్పీ డీసీఎల్ సబ్ స్టేషన్ వద్ద యూ-టర్న్ ఏర్పాటు చేయాలని పలువురు ఎంపి. ఎమ్మెల్యేను కోరగా, వారు సానుకూలంగా స్పందించి ఏర్పాట కు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో నేషనల్ హైవే పిడి దుర్గా ప్రసాద్, మేనేజర్ లింగయ్య, డి అశోక్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ మారిజోడు రాంబాబు, లింగాల జగదీష్ చందర్ రెడ్డి, బొల్లం అజయ్, నామాల బుచ్చయ్య, గొరగె రవి, మహమ్మద్ అబ్బాస్ మియా, కోళ్ల రవి గౌడ్, పర్ష సిద్దేశ్వర్, బెల్దే నాగన్న, పడకంటి రవీందర్, గాదె మహేందర్, లోనే శ్రావణ్,పేర్ని రవి, కొలిపాక మల్లేష్, నరసింహు లు పాల్గొన్నారు



# ఘనంగా గో వృషభ కళ్యాణం



ఓదెల/ పెద్దపల్లి జూన్ 11(అక్షరం న్యూస్)
ఓదెల మండల కేంద్రం లో కోదండరామాలయంలో రైతులు గో వృషభ కళ్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించినారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా టిఆర్ఎస్ నాయకులు నల్ల మనోహర్ రెడ్డి , పంచముఖ హనుమాన్ పీఠం కరీంనగర్ నుండి పరబ్రహ్మానందగిరి స్వాములు హాజరై ప్రత్యేక పూజలతో గోవులకు కళ్యాణం జరిపించినారు అనంతరం పలువురు మాట్లాడుతూ గోమూత్రంలో రోగ నిరోధక శక్తి ఎంతో ఉందన్నారు ఇంటింటికి ఒక గోవును పెంచాలని ఆక్సిజన్ ను తీసుకొని వదిలిపెట్టే ఏకైక జంతువు గోవు అని అన్నారు. అలాగే ఆలయ ఆవరణలో రైతులందరూ అన్నదాన కార్యక్రమం నిర్వహించినారు. నల్ల మనోహర్ రెడ్డి మాట్లాడుతూ పేదరికంలో ఉండి తల్లిదండ్రులు కూతురు పెళ్లి చేయని పరిస్థితిలో ఉంటే పెళ్లికి తన వంతుగా భోజన వసతి కల్పిస్తామన్నారు. అనంతరం పరబ్రహ్మా నందగిరి స్వామివారిని ఘనంగా సన్మానించినారు ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్, మాజీ ఎంపీటీసీ బోడకుంట లక్ష్మి చిన్న స్వామి, మాజీ ఉపసర్పంచ్ తీర్థాల కుమార్, బోడకుంట రామచంద్రం, బొంగోని మొండయ్య, ఎం బాదీ మల్లేష్, రామినేని కొమురయ్య, ఎం బాదీ సమ్మయ్య, హిందూ వాహిని కార్యకర్తలు, గ్రామ ప్రజలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.



# నీటి సరఫరా సమస్యను తీర్చండి.



**సుల్తానాబాద్,(పెద్దపల్లి జిల్లా),జూన్ 11, అక్షరం న్యూస్.**

తాగడానికి నీరు లేక అల్లాడుతున్న సుల్తానాబాద్ మండలం కదంబ పూర్ గ్రామ ప్రజల త్రాగునీటి సమస్యను వెంటనే పరిష్కారం చేయాలని ఏఐటీయూసీ జిల్లా జనరల్ సెక్రెటరీ కదారి సునీల్ జిల్లా అధికారులను మండల అధికారులకు ఓ ప్రకటన లో విజ్ఞప్తి చేశారు. మానేరు మంచినీటి సరఫరాకు కరెంటు చార్జీల పెండింగ్ బిల్లులు ఉన్నాయని సాకుతో త్రాగునీరు ప్రజలకు అందించడం మానివేయడం సరికాదని,యుద్ధ ప్రాతిపదికన కదంబ పూర్ గ్రామ ప్రజలకు మంచినీటి సరఫరా మెరుగుపరచాలని తన ప్రకటనా లో డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ప్రజలు మంచినీటి సరఫరా కోసం కాలి బిందెలతో మండల కార్యాలయాలు చుట్టుముట్టాల్సిన పరిస్థితులు ఎదురవుతాయని అధికారులకు తెలిపారు

# పారిశుద్ధ్య కార్మికులకు మండల స్థాయి శిక్షణా కార్యక్రమం



**సుల్తానాబాద్,(పెద్దపల్లి జిల్లా),జూన్ 11, అక్షరం న్యూస్**

జిల్లా విద్యాధికారి ఆదేశానుసారం మండల స్థాయిలోని అన్నీ పాఠశాలలో పని చేస్తున్న పారిశుధ్య కార్మికులకు పాఠశాలల పరిశుభ్రతపై ఒక రోజు శిక్షణా కార్యక్రమం ప్రభుత్వ ఉన్నత పాఠశాల సుల్తానాబాద్ లో ఏర్పాటు చేశారు .ఈ సమావేశంలో మండల విద్యాధికారి యం. రాజయ్య మాట్లాడుతూ పాఠశాల తరగతి గదులు, టాయిలెట్లు, వాష్ రూమ్ లు, కారిడార్లు, మెట్లు, ఆటస్థలాలు, సిబ్బంది గదులు పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు.రోజుకు కనీసం రెండుసార్లు టాయిలెట్లను శుభ్రం చేయాలని కోరారు.పారిశుధ్యానికి అవసరమైన సామాగ్రి)నుఅందుబాటులో ఉంచుకోవాలని అన్నారు.ఈ సమావేశంలో ప్రభుత్వ హై స్కూల్ సుల్తానాబాద్ ప్రధానోపాధ్యాయులు ఎస్.రత్నాకర్ రెడ్డి మండల ఆర్.పి. ఎ. కిషన్ , సి.ఆర్.పి.లు సదానందం రామచంద్రం ప్రియాంక,ఎమ్ ఐ స్ కో ఆర్డినేటర్ ప్రియాంక తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుంచి పాఠశాలలు పునః ప్రారంభం





**రాజన్న సిరిసిల్ల/ముస్తాబాద్/జూన్-11(అక్షరం న్యూస్)**

వేసవి సెలవులు ముగిశాయి. నేటి నుంచి పాఠశాలలు తెరుచుకోనున్నాయి. ఇక ఎప్పటిలాగానే బడి గంటలు మోగనున్నాయి ఇక ఎప్పటిలాగానే బడి గంటలు మోగనున్నాయి. సెలవుల్లో హాయి గా, ఆనందంగా గడిపిన చిన్నారులు ఇక భుజాన బ్యాగులు వేసుకుని బడికి వెళ్లే సమయం ఆసన్నమైంది. ఇప్పటికే పిల్లలు, తల్లిదండ్రులు ఈ విద్యా ఏడాదికి సంబంధించిన స్టేషనరీ, బ్యాగులు, టిఫిన్ బాక్సలు తదితర సామగ్రి కొనుగోళ్లతో మండలం లో స్టాల్స్ కిటకిటలాడుతున్నాయి.ఆటాపాటలు, షికార్లతో గడిపిన విద్యార్థులు ఇక పుస్తకాలతో కుస్తీ పట్టాల్సిందే. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను చేర్పించేందుకు ఉపాధ్యాయులు సెలవుల్లో బడిబాట నిర్వహించారు. ప్రభుత్వం కల్పించే వసతులు, బోధన, గతేడాది వచ్చిన ఫలితాలను తల్లిదండ్రులకు వివరిస్తూ పిల్లలను పాఠశాలల్లో చేర్పించేలా బడిబాట చేపట్టారు.ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను చేర్పించాలని బ్యానర్లు, కరపత్రాల ద్వారా ప్రభుత్వ ఉపా ధ్యాయులు, విద్యాశాఖ అధికారులు జిల్లా వ్యాప్తంగా ప్రచారం నిర్వహిం చారు. ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించడం ద్వారా జరిగే ప్రయోజనాలను తల్లిదండ్రులకు వివరించారు. మధ్యాహ్న భోజనం, ఉచిత పాఠ్య పుస్త కాలు, నోటు పుస్తకాలు, యూనిఫాంతో పాటు నాణ్యమైన విద్యాబోధన ఉంటుందని ప్రచారం చేశారు.

# ముస్తాబాద్‌లో అమ్మ మాట.. అంగన్‌వాడీ బాట



**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /జూన్ -11(అక్షరం న్యూస్ )**




ముస్తాబాద్ మండల కేంద్రం లో బుధవారం అమ్మ మాట.. అంగన్‌వాడీ బాట కార్యక్రమాన్ని నిర్వహించారుఈ సందర్భంగా గ్రామంలోఅంగన్‌వాడీ సూపర్‌వైజర్ అరవింద ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ మూడేళ్లు పైబడిన చిన్నారులందరిని అంగన్‌వాడీ కేంద్రానికి పంపించాలని సూచించారు. కేంద్రంలో చిన్నారులకు పౌష్టిక ఆహారంతో పాటు, ఆట పాటలతో కూడిన విద్య అందిస్తారని తెలిపారు. చిన్నారులకే కాకుండా, గర్భిణిలు, బాలింతలకు కూడా పౌష్టికాహారం అందిస్తున్నామన్నారు. పిల్లల తల్లిదండ్రులు బాధ్యతగా తమ చిన్నారులను అంగన్‌వాడీ కేంద్రానికి పంపించాలని కోరారు. ఈ కార్యక్రమం లో. అంగన్వాడీ సూపర్ వైజర్ అరవింద, అనురాధ, పద్మ, స్రవంతి, లత, శంకరమ్మ, అంగన్వాడీ టీచర్లు, పిల్లల తల్లులు, పాల్గొన్నారు

# జూన్ 20న గిరిజన గ్రామాల్లో స్పెషల్ క్యాంపు నిర్వహణ

**....జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**పీఎం జన్ మాన్ , డి.ఏ.జే.జి.యూ.ఏ నిర్వహణ పై సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్**



**పెద్దపల్లి ప్రతినిధి, జూన్-11 అక్షరం న్యూస్**

జూన్ 20న గిరిజన గ్రామాల్లో స్పెషల్ క్యాంపు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో పీఎం జన్ మాన్, డి.ఏ.జే.జి. యూ.ఏ నిర్వహణపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.

ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, మాట్లాడుతూ, గిరిజన ప్రాంతాల్లోని ప్రజలకు ప్రభుత్వ సౌకర్యాలు కల్పించాలనే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం పీఎం జన్ మాన్ (ప్రధానమంత్రి జనజాతి ఆదివాసి న్యాయ్ మహా అభియాన్), డి.ఏ.జే.జి.యూ.ఏ ( దరతి ఆభా జనజాతి గ్రామ ఉత్కర్ష అభియాన్) కార్యక్రమాలను చేపట్టిందని అన్నారు. మన పెద్దపల్లి జిల్లాలో గిరిజనులు అధికంగా ఉన్న బట్టుపల్లి గ్రామాన్ని ఎంపిక చేసుకున్నామని, వీటిలో ప్రజలందరికీ తప్పనిసరిగా ఆధార్ కార్డు, కుల ధ్రువీకరణ పత్రం, ఆయుష్మాన్ కార్డ్ , రేషన్ కార్డు కిసాన్ కార్డు, ఇతర సదుపాయాలను కల్పించాల్సి ఉంటుందని అన్నారు. ప్రజలందరికీ ఆధార్ కార్డు, కుల ధ్రువీకరణ పత్రం అందించేందుకు అవసరమైన మీసేవ సెంటర్ తో సహా సంబంధిత గ్రామాలలో జూన్ 20 నాడు క్యాంప్ ఏర్పాటు చేయాలని, అర్హులకు ఎవరికైనా రేషన్ కార్డు లేని పక్షంలో వారిచే దరఖాస్తు చేయించాలని కలెక్టర్ సూచించారు. గ్రామాలలో అంగన్ వాడి కేంద్రాలలో టీచర్ హెల్పర్ అందుబాటులో ఉన్నారా లేదా పరిశీలించాలని లేనిపక్షంలో ఖాళీలు భర్తీ చేసేందుకు ప్రతిపాదనలు పంపాలని అన్నారు. 6 సంవత్సరాల లోపు గల పిల్లలకు పౌష్టికాహారం అందుతుందో డబుల్ చేక్ చేయాలని అన్నారు. మిషన్ ఇంద్రధనస్సు కార్యక్రమం క్రింద 100 శాతం టీకాలు వేయించాలని , 102 వాహనాల వినియోగం పరిశీలించాలని అన్నారు. దివ్యాం గులకు యూ.డి.ఐ.డి నెంబర్ వచ్చేలా చూడాలని అన్నారు. ప్రజలందరికీ జన్ ధన్ యోజన కింద బ్యాంకు ఖాతాలు ఓపెన్ చేయాలని, పీఎం విశ్వకర్మ ముద్ర స్టాండప్ ఇండియా వంటి వివిధ పథకాల కింద స్వయం ఉపాధి యూనిట్ల స్థాపనకు రుణాలు మంజూరు చేయాలని కలెక్టర్ లీడ్ బ్యాంక్ మేనేజర్ కు సూచించారు. 100 రోజుల ఉపాధి హామీ పని అమలు తీరు పరిశీలించాలని కలెక్టర్ తెలిపారు. పోడు భూముల కింద పట్టాలు జారీ చేసిన లబ్ధిదారులతో కూడా ఆ రోజు సమావేశం ఏర్పాటు చేసి వారికి ఇందిరా గిరి సౌర జల వికాసం పథకం పై అవగాహన కల్పించాలని అన్నారు. ఈ సమావేశంలో మంథని రెవెన్యూ డివిజన్ అధికారి సురేష్, జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి కే.సంగీత ,జిల్లా అటవీ అధికారి శివయ్య, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అన్న ప్రసన్న కుమారి, లీడ్ బ్యాంక్ మేనేజర్ వెంకటేష్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సాంకేతిక పరిజ్ఞానంతో వ్యవసాయం చేస్తే అధిక దిగుబడులు

**-వ్యవసాయ శాస్త్రవేత్త సిద్ది శ్రీధర్, మండల వ్యవసాయ అధికారి అలివేణి**



**పెద్దపల్లి రూరల్ జూన్ 11 అక్షరం న్యూస్**

పెద్దపల్లి మండలం హనుమంతుని పేట గ్రామంలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు-రైతులకు అవగాహన సదస్సు కూనారం వ్యవసాయ పరిశోధనా స్థానం ముఖ్య శాస్త్రవేత్త డాక్టర్ శ్రీధర్ సిద్ది ఆధ్వర్యంలో జరిగినది. ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ పంటలలో యూరియా వాడకాన్ని తగ్గించాలని మరియు చీడపీడల నివారణకు వరిలో విత్తని శుద్ధి చేయడం నార్మడిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు ఎరువుల సమతుల్య వాడకం పురుగుమందులు అవసరం మేరకే వాడడం వీలైనంతవరకు రసాయనిక ఎరువులు పురుగు మందుల వాడకాన్ని తగ్గిస్తూ నేలలు పచ్చిరొట్ట ఎరువుల వాడకాన్ని మరియు జీవన ఎరువుల వాడకాన్ని పెంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల ఉద్యానవన శాఖ అధికారి శ్రీ మహేష్ గారు మాట్లాడుతూ ఉద్యానవన పంటల సాగు విస్తీర్ణాన్ని పెంచాలని మరియు ముఖ్యంగా రైతులు సబ్సిడీ కింద అందిస్తున్నటువంటి ఆయిల్ పంప్ సాగు విస్తీర్ణాన్ని మరింత ముందుకు తీసుకెళ్లాలని ఉద్యానవన పంటలలో వస్తున్నటువంటి చీడపీడలపై వారు రైతులకు అవగాహన కల్పించారు. ఇందులో మండల వ్యవసాయ అధికారి అలివేణి మాట్లాడుతూ తప్పకుండా రైతులందరూ పంటల నమోదు కార్యక్రమం సరిగ్గా చేసుకోవాలని విత్తనాలు పురుగు మందులు ఎరువుల కొనుగోలు లో రసీదులు తీసుకోవాలని మరియు ఫార్మర్ రిజిస్ట్రీ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎలాంటి సమస్య వచ్చినా వ్యవసాయ విస్తీర్ణాధికారులు మరియు వ్యవసాయ అధికారులను సంప్రదించాల్సిందిగా రైతులను కోరారు. టీఎస్ సీడ్స్ డిఎం శ్రీ విష్ణువర్ధన్ రెడ్డి గారు మాట్లాడుతూ టీఎస్ సీడ్స్ ద్వారా విత్తనాల పంపిణీ పై రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తీర్ణాధికారి ప్రశాంత్ గారు మరియు రైతులు పాల్గొన్నారు.

# కాళేశ్వరం ప్రాజెక్టు కు బాధ్యత కేసీఆర్ వహించాలి

**- గతంలో తానే డిజైన్ చేసినట్లు చెప్పుకున్న కేసీఆర్ .. ఇప్పుడు టర్నింగ్ ఎందుకు తీసుకున్నది చెప్పాలి**

**-కాంగ్రెస్ కరీంనగర్ పార్లమెంట్ కో కన్వీనర్ కనమేని చక్రధర్ రెడ్డి**



**రాజన్న సిరిసిల్ల/ముస్తాబాద్/జూన్-11(అక్షరం న్యూస్)**

కాళేశ్వరం ప్రాజెక్టు డిజైన్ చేసింది తానేనని అంతా తన గొప్పదనమేనని గొప్పలు చెప్పుకున్న మాజీ సీఎం కేసీఆర్ ఇప్పుడు మాట మారుస్తున్నారని కాంగ్రెస్ కరీంనగర్ పార్లమెంట్ కో కన్వీనర్ కనమేని చక్రధర్ రెడ్డి ఆరోపించారు .ముస్తాబాద్ లో విలేకరులతో బుధవారం చక్రధర్ రెడ్డి మాట్లాడుతూ కాళేశ్వరం ప్రాజెక్టు అనే గుదిబండను తెలంగాణ ప్రజలపై మోపారని ఆరోపించారు. కాళేశ్వరం ప్రాజెక్టుతో ఒక్క ఎకరా కూడా గోదావరి నీరు పారకుండా లక్షలాది ఎకరాల్లో పంటలు పండ యని కల్వకుంట్ల కుటుంబం గొప్పలు చెప్తోందన్నారు .తన మేధస్సుతో ప్రాజెక్టును కట్టానని చెప్పుకున్నా కెసిఆర్ విచారణ కమిషన్ ముందు హాజరయ్యేందుకు ఎందుకు జంకుతున్నాడని ప్రశ్నించారు. తెలంగాణ ప్రజలకు కాళేశ్వరం ప్రాజెక్టుపై నిజాలు చెప్పాలని జరిగిన తప్పును ఒప్పుకోవాలని హితవు పలికారు. టిఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో అనేక కుంభకోణాలు వెలుగు చూశాయన్నారు .కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు సీఎం రేవంత్ రెడ్డి పనిచేస్తున్నారన్నారు. పేదలకు సన్న బియ్యం రైతులకు ఉచిత విద్యుత్తు రెండు లక్షల రుణమాఫీ చేసిన ఘనత సీఎం కే దక్కుతుందన్నారు .టిఆర్ఎస్ హయాంలో జరిగిన అభివృద్ధి ఇప్పుడు జరుగుతున్న అభివృద్ధిని ప్రజలు గమనిస్తున్నారన్నారు. రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజారిటీతో ప్రజలు గెలిపించుకునేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. భూభారతితో భూమి సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందన్నారు. రెవెన్యూ సదస్సులలో భూమి సమస్యలను పరిష్కరించేందుకు అధికార యంత్రాంగం నిమగ్నమై ఉందన్నారు. అనేక సంవత్సరాలుగా భూమి సమస్యలను టిఆర్ఎస్ ప్రభుత్వం పట్టించుకోలేదని రైతుల ఆగ్రహంతో ఆ ప్రభుత్వం కూలిపోయిందన్నారు .ఈ విలేకరుల సమావేశంలో మాజీ సర్పంచుల ఫోరం అధ్యక్షుడు కలకొండ కిషన్ రావు, ఏఎంసీ మాజీ చైర్మన్ అంజన్ రావు, వేణు,శ్రీకాంతు అంజిరెడ్డి పుట్ట చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# అతిగా మద్యం త్రాగి వాహనాలు నడిపిన కేసులలో 128 మందికి జరిమానా .

**భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / జూన్ 11 /అక్షరం లీగల్ న్యూస్ - :**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం కోర్టులో 128 మందికి జరిమానా విధిస్తూ స్పెషల్ జ్యుడీషియల్ సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ మెండు రాజమల్లు బుధవారం తీర్పుచెప్పారు. కొత్తగూడెం వన్ టౌన్ ఎస్.ఐ తుంగ రాకేష్, జి . విజయ ల కథనం ప్రకారం వాహనాలు నడుపుతుండగా నల్గురు (4) ఆపి బ్రీత్ ఎనలైజర్ ద్వారా పరీక్షించగా వారు మద్యం తాగినట్టు రుజువుగా కోర్టులో ప్రవేశపెట్టగా మెజిస్ట్రేట్ ముందు వారు నేరం ఒప్పుకొనగా, జరిమానా విధించాగా చెల్లించారు. కొత్తగూడెం ట్రాఫిక్ ఎస్.ఐ. కె. నరేష్ పర్యవేక్షణలో వాహన తనిఖీ చేయుచుండగా పది మంది (10) వ్యక్తులు మద్యం త్రాగి వాహనం నడుపుతూ పట్టుబడ్డారు. వారికి బ్రీత్ ఎనలైజర్ ద్వారా పరీక్షించగా మద్యం తాగినట్లుగా రుజువు కాగా కోర్టులో ప్రవేశ పెట్టగా మెజిస్ట్రేట్ విచారించగా నేరం ఒప్పుకున్నారు. వెంటనే జరిమానాలు విధించగా, అట్టి జర్మానాలు చెల్లించారు. టూ టౌన్ ఎస్ హెచ్ ఓ అప్పటి టి . రమేశ్ కుమార్, ఏం. సెల్వరాజ్ వాహన తనిఖీ చేయుచుండగా (3) ముగ్గురిని ఆపి బ్రీత్ ఏనలైజర్ ద్వారా పరీక్షించగా మద్యం త్రాగి వాహనం నడుపుతున్నట్టుగా రుజువుగా కోర్టులో ప్రవేశపెట్టగా వారు నేర%శీ% అంగీకరించి జరిమానా చెల్లించారు. కొత్తగూడెం త్రీ టౌన్ ఎస్ . ఐ. పురుషోత్తం, తమ బృందంతో వాహన తనిఖీ చేస్తూ%శీ%డగా పన్నెండు (12) మందిని ఆపి బ్రీత్ ఏనలైజర్ ద్వారా పరీక్షంచగా మద్యం త్రాగి వాహనము నడిపినట్లుగా రుజువు కాగా కోర్టులో ప్రవేశపెట్టగా నేరం అంగీకరించి, జరిమానా చెల్లించారు. సుజాతనగర్ పరిధిలో ఎస్ . హెచ్.ఓ. ఎమ్.రమాదేవి తమ బృందంతో వాహన తనిఖీ చేయుచుండగా ఇరవై ఆరుగురు (26) మంది ని బ్రీత్ ఎనలైజర్ ద్వారా పరీక్షించగా మద్యం సేవించినట్లుగా రుజువు కాగా కోర్టులో ప్రవేశపెట్టగా కోర్టులో నేరమును అంగీకరించి, జరిమానా లు చెల్లించారు. పాల్వంచ రూరల్ సబ్ ఇన్స్పెక్టర్ బి. సురేష్ తమ సిబ్బందితో వాహన తనిఖీ చేయుచుండగా 15 మంది వాహనంలను ఆపి వారిని బ్రీత్ అనలైజర్ ద్వారా పరీక్షించగా చంద్రుగొండ ఎస్ హెచ్ ఓ పి. శివరామకృష్ణ వారి బృందంతో వాహన తనిఖీ చేయుచుండగా (10 )మంది వాహనదారులు బ్రీత్ ఎనలైజర్ ద్వారా పరీక్షించగా వారు మద్యం సేవించినట్లు రుజువైనది వెంటనే కోర్టులో ప్రవేశపెట్టగా కోర్టులో నేరం ఒప్పుకొని మేజిస్ట్రేట్ ముందు జరిమానా చెల్లించారు. మద్యం సేవించినట్లు రుజువైనది. వెంటనే కోర్టులో ప్రవేశపెట్టగా కోర్టులో నేరం ఒప్పుకుని జరిమానా చెల్లించారు. చుంచుపల్లి ఎస్ హెచ్ ఓ జి. రవికుమార్ తమ వాహన తమ బృందంతో వాహన తనిఖీ చేయుచుండగా ఇరువది మంది (20) వ్యక్తులను బ్రీత్ ఎనలైజర్ ద్వారా పరీక్షించగా వారు మద్యం సేవించినట్లు రుజువుగా కోర్టులో ప్రవేశపెట్టగా వారు నేరం ఒప్పుకొని మేజిస్ట్రేట్ ముందు జరిమానా చెల్లించారు. ములకలపల్లి ఎస్ . హెచ్.ఓ. కిన్నర రాజశేఖర్ తమ బృందంతో వాహన తనిఖీ చేయుచుండగా( 30) మందిని ఆపి బ్రీత్ ఎనలైజర్ ద్వారా పరీక్షించగా వారు మద్యం సేవించినట్లుగా రుజువుకాగా కోర్టులో ప్రవేశపెట్టారు. కోర్టులో నేరం అంగీకరించి జరిమానా చెల్లించారు.

# రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి

## కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ కో-కన్వీనర్ కనమెని చక్ర దర్ రెడ్డి

**రాజన్న సిరిసిల్ల/ముస్తాబాద్/జూన్-11(అక్షరం న్యూస్)**



భూ సమస్యల శాశ్వత పరిష్కారం కోసం ప్రభుత్వం నూత నంగా ప్రవేశపెట్టిన భూభారతి చట్టం అమలులో భా గంగా నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను సద్వినియో గం చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ కో-కన్వీనర్ కనమెని చక్రదర్ రెడ్డి పిలు పునిచ్చారు. ముస్తాబాద్ మండలం తెర్లు మద్ది గ్రామం లో జరిగే రెవెన్యూ సదస్సు లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో గత టిఆర్ఎస్ ప్రభుత్వం ధరణి చట్టాన్ని అమలు చేసి తెలంగాణ రైతాంగానికి అనేక సమస్యలనుమిగిల్చింది,తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి నాయకత్వంలో భూభారత చట్టం ద్వారా ప్రతి రైతుకు సమస్యలు అనే లేకుండా పకడ్బందీగా భూ రికార్డును నమోదు చేయడంలో ఈ భూ భారతీ చట్టం తీసుకచ్చారాని, పేదలకు,రైతాంగానికి,తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి మంచి మంచి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేందుకు ఈ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకుంటుందని తెలిపారు.ప్రజలు ఈ సదస్సు ల ద్వారా భూ సమస్య లు పరిష్కరించుకోవాలని పిలుపునిచ్చారు.ఈ సదస్సు లో కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ కో-కన్వీనర్ కనమేని చక్రధర్ రెడ్డి గారు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కలకొండ కిషన్ రావు , అంజన్ రావు , ఆవునూర్ వేణు రావు , డిప్యూటీ తహసీల్దార్ అపర్ణ సీనియర్ అసిస్టెంట్ సుమలత జూనియర్ అసిస్టెంట్ జ్యోతి రెవెన్యూ సిబ్బంది నర్సవ్వ అనురాధ తదితరులు పాల్గొన్నారు

# నూతన ఆర్టీఐ కమిషనర్లను కలిసిన ఉమ్మడి వరంగల్ జిల్లా సొసైటీ సభ్యులు....

## మహమ్మద్ అమీర్ ఖాన్.

## పెండింగ్ లో ఉన్న ఆర్టీఐ కేసులను త్వరగా పరిష్కరించాలి - రాష్ట్ర ఆర్గనైజర్ చెట్టబోయిన విద్యాసాగర్.



**హైద్రాబాద్ / జూన్ 11 / అక్షరం న్యూస్ -**

సమాచార హక్కు రక్షణ చట్టం 2005 సొసైటీ సభ్యులు నూతన తెలంగాణ రాష్ట్ర ఆర్టీఐ కమిషనర్లు తెలంగాణ రాష్ట్ర ఆర్టీఐ కమిషనర్లు మొహసీనా పర్వీన్, దేశాల భూపాల్ భోరెడ్డి అయోధ్య రెడ్డిలను హైద్రాబాద్ లో బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా సమాచార హక్కు రక్షణ చట్టం 2005 రాష్ట్ర ఆర్గనైజర్ అడ్వకేట్ చెట్టబోయిన విద్యాసాగర్ మాట్లాడుతూ రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న ఆర్టీఐ కేసులను త్వరగా పరిష్కరించాలని కోరారు. దరఖాస్తు తిరస్కరణపై సెక్షన్ 6(1), పిఐఓలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. సహ చట్టం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు మహమ్మద్ అమీర్ ఖాన్ మాట్లాడుతూ త్వరలో వరంగల్ జిల్లాలో సమాచార హక్కు చట్టంపై కార్యక్రమాలకు ప్రణాళికలు సిద్ధమైనట్లు కావున ఇట్టి అవగాహన కార్యక్రమాలకు ఆర్టీఐ కమిషనర్లు హాజరై సహ చట్టాలపై వివరించాలని కోరారు. ఈ సందర్భంగా ఆర్టీఐ కమిషనర్లు స్పందిస్తూ రాష్ట్రంలో ఆర్టీఐ చట్టాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, సామాన్యుడికి ఆర్టీఐ చట్టం ఒక వజ్రాయుధమని, క్షేత్రస్థాయిలో అధికారులు ప్రతి సామాన్యుడికి జవాబుదారితంగా ఉండేలా చర్యలు తీసుకుంటామని, రాష్ట్రంలో వివిధ గ్రామీణ ప్రాంతాలలో ఆర్టీఐ చట్టంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రతి సామాన్యుడికి వారి హక్కులను తెలియజేస్తూ, ఆర్టీఐ దరఖాస్తులు రాయడంలో, సమాచారం పొందడంలో సహకరిస్తున్న సొసైటీ సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సభ్యులు ఎండీ.షరీఫ్ హనుమకొండ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ, వరంగల్ జిల్లా స్టూడెంట్ సెక్రెటరీ ఎద్దు రాహుల్ పాల్గొన్నారు.

# పశువులకు పూర్తి స్థాయిలో రోటా సిల్ వ్యాక్సిన్ అందించాలి

## ... జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ అన్న ప్రసన్న కుమారి

**పెద్దపల్లి , ప్రతినిధి జూన్ -11 అక్షరం న్యూస్**



శిశువులకు పూర్తి స్థాయిలో రోటా సిల్ వ్యాక్సిన్ అందించాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ అన్న ప్రసన్న కుమారి అన్నారు.బుధవారం పెద్దపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, నందు 2 డోసులు కలిగిన రోటాసిల్ వ్యాక్సిన్ వాయిల్‌ను జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. జి. అన్న ప్రసన్న కుమారి ప్రారంబించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి మాట్లాడుతూ, రోటాసిల్ వ్యాక్సిన్ ను 6 వారాల వయస్సు గల శిశువుకు ఓ.పి.వి. , పెంటా వాలెంట్ యొక్క మొదటి డోసు తో పాటు ఇవ్వాలని అన్నారు. రెండవ డోసు 10 వారాలకు, మూడవ డోసు 14 వారాల వయస్సు గల పిల్లలకు నోటి ద్వారా 2 యం.ఎల్ డోసు ను ఇవ్వాలని అన్నారు. ఈ రోటా సిల్ వ్యాక్సిన్ మూడు డోసులు ఇవ్వాలని, బూస్టర్ డోసు అవసరం లేదని అన్నారు. రోటా వైరస్ సోకిన యెడల చిన్న పిల్లలలో తీవ్ర నీళ్ళ విరోచనాలతో పాటు జ్వరం, వాంతులు,.కొన్ని సార్లు కడుపు నొప్పి కూడా ఉంటుంది. ఈ నీళ్ళ విరోచనాలు అదికంగా కావడం వలన ఆసుపత్రిలో చేర్చవలసిన అవసరం కావచ్చు లేదా మరణం సంభవించవచ్చని, కావున ఈ వ్యాధి నిరోథక టీకాను తప్పకుండా పిల్లలకు వేయించాలని అన్నారు. పిల్లలకు ఏదైనా సాధారణ అనారోగ్యం అంటే తేలికపాటి జ్వరం, దగ్గు మొదలైనవి ఉన్ననూ ఈ వ్యాక్సిన్ ఇప్పించవచ్చును, శిశువుకు టీకా వేయించక ముందు వేయించిన తరువాత తల్లి పాలు పట్టవచ్చును. ఈ వ్యాక్సిన్ వినియోగం పైన మరియు ఇ-విన్ పోర్టల్ లో నమోదు పైన వైద్య సిబ్బందికి శిక్షణ ఇవ్వడం జరిగినదని అన్నారు. ఈ కార్యక్రమములో డా. బి. కిరణ్ కుమార్, ప్రోగ్రామ్ అధికారి (సి.హెచ్ అండ్ ఐ), డా. స్వాతి భాను, వైద్యాధికారి, అఖిల, వి.సి.సి.ఎమ్ మరియు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో నివసించే ఆదివాసీ ప్రజలను అభివృద్ధి పథంలో నడిపించడంలో జిల్లా పోలీసుల ముందంజ

**జిల్లాలోని సరిహద్దుల్లో గల 20 మావోయిస్టు ప్రభావిత గ్రామాలకు పోలీసుల ఆధ్వర్యంలో మినీ రైస్ మిల్లుల అందజేత.**

**జిల్లాలోని ఏజెన్సీ ప్రాంతాల్లో నివసించే ప్రజలకు కనీస సౌకర్యాలను అందించటమే మా లక్ష్యం : ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్.**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా / చర్ల / జూన్ 11/అక్షరం న్యూస్ -**



జిల్లాలోని మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో నివసించే ఆదివాసీ ప్రజలకు పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, వారికి కనీస సౌకర్యాలను అందజేయటమే ప్రధాన లక్ష్యమని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ అన్నారు. బుధవారం చర్ల మండలంలోని మావోయిస్టు ప్రభావిత సరిహద్దు 20 గ్రామాలకు మినీ రైస్ మిల్లులను అందజేసిన కార్యక్రమంలో జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ పాల్గొన్నారు. రాళ్లపురం గ్రామంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో ఎస్పీ తో పాటు అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ నరేందర్, భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ ఐపిఎస్ లు కూడా పాల్గొన్నారు. సుమారుగా 50 లక్షల రూపాయల వ్యయంతో 20 గ్రామాల ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా మినీ రైస్ మిల్లులను ఏర్పాటు చేయడం జరిగిందని ఎస్పీ తెలిపారు. మినీ రైస్ మిల్లు కొరకు ఏర్పాటు చేసిన షెడ్డుతో కలిపి ఒక్కో యూనిట్ విలువ 2,50,000/-రూపాయల ఖర్చుతో 20 గ్రామాలలో 20 యూనిట్లను ఏర్పాటు చేయడం జరిగిందని ఈ సందర్భంగా తెలియజేశారు. రాళ్లపురం గ్రామంలో చర్ల పోలీసుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమంలో ఎస్పీ మాట్లాడుతూ నిషేధిత మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో నివసించే ఆదివాసీ ప్రజలకు విద్య, వైద్యం, రవాణా వంటి కనీస సౌకర్యాలతో పాటు మౌలిక సదుపాయాలను కూడా అందించటమే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ కృషి చేస్తుందని అన్నారు. తమ తమ గ్రామాలలో ఎలాంటి సమస్యలు ఉన్న పోలీసు వారి దృష్టికి తీసుకురావాలని, అట్టి సమస్యల పరిష్కారానికి సంబంధిత శాఖల అధికారులతో మాట్లాడి కృషి చేస్తామని తెలిపారు. ఏజెన్సీ గ్రామాలలోని యువత అన్ని రంగాల్లో ముందుండాలని తెలిపారు. రాళ్లపురం గ్రామం నుండి జాతీయ స్థాయిలో సెయిలింగ్ క్రీడలో పాల్గొన్న ఆదమయ్యను ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలని అన్నారు. అనంతరం అదమయ్యను ఎస్పీ గ్రామస్తుల సమక్షంలో ఘనంగా సన్మానించారు. నిషేధిత మావోయిస్టు పార్టీ నాయకులు తమ ఉనికిని చాటుకోవడానికే చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నారని, అలాంటి అసాంఘిక శక్తులకు ఎవరూ సహకరించకూడదని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం తరపున పోలీసు శాఖ ఆదివాసి ప్రజలకు అందిస్తున్న అభివృద్ధిని, లొంగిపోయిన మావోయిస్టులకు కల్పిస్తున్న పునరావాస సౌకర్యాలను దృష్టిలో ఉంచుకొని మావోయిస్టు పార్టీలో పనిచేసే సభ్యులు జనజీవన స్రవంతిలో కలవాలని కోరారు. రాళ్లపురం గ్రామం నుండి నిషేధిత మావోయిస్టు పార్టీలో పని చేస్తున్న పొడియం లక్ష్మి కుటుంబాన్ని సందర్శించి, ఆమె కుటుంబ సభ్యులకు దుస్తులను అందజేశారు. ఆ గ్రామంలో ఏర్పాటు చేసిన మినీ రైస్ మిల్లును ప్రారంభించి, అట్టి మిషన్ పని చేసే విధానాన్ని ఎస్పీ పరిశీలించారు.





ఈ సమావేశంలో పాల్గొన్న గ్రామ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం చర్ల మండల పరిధిలో ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న పలు అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో చర్ల సీఐ రాజు వర్మ,ఎస్సై ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, ఎస్సైలు నర్సిరెడ్డి, కేశవ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# పీవీకే 5 ఇంక్లైన్ నందు ఐ ఎన్ టీ యు సి గేట్ మీటింగ్

**భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / జూన్ 11/ అక్షరం న్యూస్ -:**



పీవీకే 5 ఇంక్లైన్ నందు ఐ ఎన్ టీ యు సి పిట్ సెక్రటరీ చిలక రాజయ్య అధ్యక్షతన కేజీఎం ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్ ఆధ్వర్యంలో గేట్ మీటింగ్ గని ఆవరణలో జరిగినది. ఈ గేట్ మీటింగ్ కు ముఖ్య అతిథులుగా ఐ ఎన్ టీ యు సి సెంట్రల్ కమిటీ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ త్యాగరాజన్, రీజినల్ జనరల్ సెక్రటరీ ఆల్బర్ట్, కేజీఎం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండీ రజాక్ హాజరైనారు.ఈ సమావేశం లో వక్తలు మాట్లాడుతూ కార్మికులు ఆశీర్వదించి ఐ ఎన్ టీ యు సి నీ ఆరు ఏరియాలలో గెలిపించడం జరిగినది అని ప్రాతినిధ్య సంఘంగా సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోనీ తెలంగాణ ప్రభుత్వం సహాయ సహకారంతో అనేక కార్మిక హక్కులను సాధించడం జరిగినది. కార్మికునికి ఏ సమస్య వచ్చిన ఐ ఎన్ టీ యు సి యూనియన్ అందుబాటులో ఉంటుందని కార్మికులకు తెలిపినారు. కేజీఎం ఏరియా లో కార్మికునికి ఏ సమస్య వచ్చిన ఆ సమస్యల పరిష్కారమే ద్యేయంగా ఐ ఎన్ టీ యు సి యూనియన్ పనిచేస్తుందని తెలిపినారు. కేజీఎం ఏరియా లో వున్న ఖాళీ లను వెంటనే భర్తీ చేయాలనీ యాజమాన్యాన్ని కోరినారు. అదేవిదంగా అబ్సెంటిజం కౌన్సిలింగ్ కు హాజరైన వివిధ రకాల తీవ్ర వ్యాధులతో బాధపడుతున్న అనేక మంది కార్మికులు కుటుంబాలను పోషించుకోలేక ఇబ్బందులు పడుతున్నారు. వారి అందరిని మెడికల్ బోర్డు కు రెఫెర్ చేసి అన్ఫిట్ అయేవిదంగా యాజమాన్యం చొరవ చూపాలని కోరినారు. కార్మికుల సొంత ఇంటి కల, 20 లక్షల వడ్డీలేని ఋణం, లాంటి అనేక సమస్యలు పెండింగ్ లో వున్నాయి. వీటిని పరిష్కరించే భాద్యత గుర్తింపు సంఘం ఏ ఐ టీ యు సి యూనియన్ దే అని కార్మికులకు గుర్తుచేసినారు. స్వతంత్రం పూర్వం ఐ ఎన్ టీ యు సి జాతీయ యూనియన్ ను ఈ దేశ మొదటి ప్రధాన మంత్రి జవహర్ లాల్ నెహ్రూ చేతుల మీదుగా స్థాపించడం జరిగినది. ఐ ఎన్ టీ యు సి జాతీయ అధ్యదక్షులు సంజీవరెడ్డి నాయకత్వంలో, సెక్రటరీ జనరల్ జానక్ ప్రసాద్ ఆధ్వర్యంలో అనేక సింగరేణి కార్మిక హక్కులను సాధించిన చరిత్ర ఐ ఎన్ టీ యు సి యూనియన్ దని మనవి చేసినారు. డిపెండెంట్స్ వయసును 40 సంవత్సరాలు కు సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం సహకారంతో మా యూనియన్ సాధించినదని అదేవిదంగా సింగరేణిలో. మహిళ లకు 33%రిజర్వేషన్ లను సాధించడం జరిగినది. సింగరేణిలో అనేక పెండింగ్ సమస్యలను మానేజ్మెంట్ తో మాట్లాడి పరిష్కారం చేయడంలో గుర్తింపు సంఘం ఏ ఐ టీ యు సి విఫలం అయినదనీ తెలిపినారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో భాగస్వామిగా సి పి ఐ అనుబంధ సంఘంగా ఏ ఐ టీ యు సి మాతో కలసి వస్తే ఉమ్మడిగా కలసి వెళ్లి మేనేజ్ మెంట్ తో, ప్రభుత్వం తో మాట్లాడి కార్మిక సమస్యలు పరిష్కరిద్దామని ఏ ఐ టీ యు సి కి హితవు పలకడం జరిగినది. చివరిగా బ్రాంచ్ సెక్రటరీ బి సైమన్ మీటింగ్ ను శ్రద్దగా విని విజయవంతం చేసిన అందరికి పేరుపేరున ధన్య వాదాలు తెలిపినారు. ఈ సమావేశంలో పాల్గొన్నవారు. డిప్యూటీ జనరల్ సెక్రటరీ బూటుక రాజేశ్వరావు, బ్రాంచ్ సెక్రటరీ లు సైమన్, మెంగన అశోక్, సెంట్రల్ కమిటీ సభ్యులు సకినాల సమ్మయ్య, పోశం శ్రీను, మల్లారపు కొమరయ్య, ఏరియా ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎస్ కె గౌస్, కల్వల శ్రీనివాస్, గోపు కుమార్, సత్తార్ పాషా,వై శంకర్, వల్లలా సాంబమూర్తి, రామస్వామి, కొమ్ము సాంబయ్య,సాయి ప్రసాద్, శివ క్రిష్ణ, సీతారాం, ఘన్ శ్యామ్, వీరన్న,సవీర్, ఎన్ వెంకటేశ్వరావు, ప్రశాంత్, వినయ్, జె రవి, చిరంజీవి, మధుసూదన్, రమాకాంత్, కృష్ణమూర్తి, ప్రభాకర్,బాలు, ఎన్ శంకర్, హరియా, రామ్మోహరావు,అరుణ్, రాంబాబు, పాల్గొన్నారు.

# కేసీఆర్‌కు మద్దతుగా హైదరాబాద్‌కు బయలుదేరిన బీఆర్ఎస్ నాయకులు



**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /జూన్ -11(అక్షరం న్యూస్ )**

కాళేశ్వరం కమిషన్ విచారణ కోసం బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ హాజరవుతున్న సందర్భంగా మద్దతుగా ముస్తాబాద్ నుంచి బీఆర్ఎస్ నాయకులు బుధవారం హైదరాబాద్‌కు తరలి వెళ్లారు. సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్‌ను ఎన్ని ఇబ్బందులు పెట్టిన తెలంగాణ ప్రజల బాగు కోసమే తపిస్తారని పేర్కొన్నారు. తెలంగాణ ప్రజలు కేసీఆర్‌కు ఎల్లప్పుడు అండగా ఉంటారని తెలిపారు. హైదరాబాద్ కు తరలి వెళ్లిన వారిలో , బీ ఆర్ ఎస్ పట్టణ అధ్యక్షులు ఎద్దండి నరసింహారెడ్డి, సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి, ఏనుగు విజయరామరావు,ఎండీ సర్వర్, కాసుగంటి శ్రావణ్, నల్ల నర్సయ్య, కొమ్ము బాలయ్య, దమ్మ రవీందర్ రెడ్డి సంతోష్ రావు, అన్వర్, రంజిత్, పరుశురాములు, నవాజ్, దాసరి విశ్వనాథం, గాడ్చర్ల దేవయ్య, ఆవునూర్ బి ఆర్ ఎస్ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ పాఠశాల విద్య బలోపేతమే ప్రభుత్వ ధ్యేయము కాంగ్రెస్ యెల్ల బాల్ రెడ్డి

**రాజన్న సిరిసిల్ల/ముస్తాబాద్/జూన్-11(అక్షరం న్యూస్)**







ప్రభుత్వ పాఠశాల విద్య బలోపేతమే ప్రభుత్వ ధ్యేయమని ముస్తాబాద్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు యెల్ల బాల్ రెడ్డి అన్నారు.బుధవారం మండల కేంద్రం లోని జడ్పీ హెచ్ ఎస్ గర్ల్స్ ప్రభుత్వ పాఠశాలలో పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారుఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేనివిధంగా ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పిల్లలకు పాఠ్యపుస్తకాలు ప్రభుత్వ పాఠశాలలు తెరవకముందే అందజేయడం హర్షించదగ్గ విషయం అన్నారు రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం ఏర్పడిన నుండి తెలంగాణలో ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్యను అందించడానికి కృషి చేస్తున్నారు అన్నారు విద్యాశాఖను పూర్తిగా తన దగ్గరే ఉంచుకొని విద్యార్థులకు అండగా ఉంటూ డైట్ కాస్మోటిక్ చార్జీలు పెంచడం నాణ్యమైన విద్యను అందిస్తూ ప్రభుత్వ పాఠశాలలో ప్రైవేటు విద్యాసంస్థలకు దీటుగా ఫలితాలు రావడం ఆనందంగా ఉంది అన్నారు ప్రతి ఒక్కరూ ప్రభుత్వ పాఠశాలలో చేరాలని చేర్పించాలని తల్లిదండ్రులకు విద్యార్థులకు పిలుపునిచ్చారుబివిద్యార్థులకు మెరుగైన విద్య అందించడమే ప్రభుత్వ లక్ష్యమని, విద్యార్థు లంతా బాగా చదువుకుని భవిష్యత్‌లో ఉన్నతంగా రాణించాలని ఆకాంక్షించారుఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు గజ్జల రాజు, మాజీ ఎంపీటీసీ గుండెల్లి శ్రీనివాస్ గౌడ్, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్ల విజయ్ రెడ్డి, మండల అధ్యక్షులు రంజాన్ నరేష్ మండల సోషల్ మీడియా కన్వీనర్ ఎదునూరి భానుచందర్ ఎన్ ఎస్ యు ఐ జిల్లా నాయకులు మిడిదొడ్డి భాను ఎద్దండి మహేందర్ రెడ్డి. ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర నాయిని బ్రాహ్మణ సమైక్య సంక్షేమ సేవా సంఘం

**వైరా మండల కమిటీ ఆధ్వర్యంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి కట్ల రంగారావుకి ఘన సన్మానం...**



**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ జూన్11/ వైరా (అక్షరంన్యూస్)**
తెలంగాణ రాష్ట్ర నాయిని బ్రాహ్మణ సమైక్య సంక్షేమ సేవా సంఘం వైరా మండల కమిటీ ఆధ్వర్యంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి కట్ల రంగారావు కి ఘన సన్మానం. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శిగా నిమతులైన కట్ల రంగారావు ని బ్రాహ్మణ సమైక్య సంక్షేమ సంఘం వైరా మండల కమిటీ సభ్యులు ఘనంగా శాలవాలతో సత్కరించి మిఠాయిలు పంచిపెట్టారు. అనంతరం కట్ల రంగారావు కి శుభాకాంక్షలు తెలియజేశారు. సన్మానించిన వారిలో సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి దేవరకొండ శ్రీను, కుదురుపాక శ్రీహరి, కేతవరపు నారాయణరావు, మండల అధ్యక్షులు కేతవరపు అశోక్, మంచి కంటి. అప్పారావు, శ్రీకాకుళం శ్రీరంగం, కుదురుపాక భాస్కర్, వెంకటేష్ తదితరులు ఉన్నారు.

## స్కూల్ బస్సుల ఫిట్నెస్ సర్టిఫికెట్ రెన్యువల్ చేసుకోవాలి

**.... జిల్లా రవాణా అధికారి పి.రంగా రావు.**

**పెద్దపల్లి ప్రతినిధి, జూన్ -11 అక్షరం న్యూస్**
స్కూల్ బస్సుల ఫిట్నెస్ సర్టిఫికెట్ రెన్యువల్ చేసుకోవాలని జిల్లా రవాణా అధికారి పి.రంగా రావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.జూన్ 12 నుంచి పాఠశాలలు ఇతర విద్యాసంస్థలు పున ప్రారంభం అవుతున్న నేపథ్యంలో అన్ని విద్యా సంస్థల యాజమాన్యులు తమ యొక్క స్కూల్ బస్సులు ఇతర వాహనాల ఫిట్నెస్ (వాహన సామర్థ్య పరీక్ష) రెన్యువల్ చేసుకోవాలని అన్నారు. ప్రతి స్కూల్ బస్ ప్రభుత్వ ఉత్తర్వు సంఖ్య 35 కు అనుగుణంగా నిబంధనలు పాటించాలని లేనిపక్షంలో అపరాధ రుసుము రిజిస్ట్రేషన్ రద్దుకు సిఫార్సు చేయడం జరుగుతుందని జిల్లా రవాణా అధికారి ఆ ప్రకటనలో తెలిపారు.



## పి పి సి సి ప్రధాన కార్యదర్శి కట్ల రంగారావును ఘనంగా సన్మానించిన..

## మిషన్ భగీరథ వర్కర్స్ యూనియన్ నాయకులు.



**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జూన్ 11 /వైరా (అక్షరంన్యూస్)**
వైరా. పిసిసి ప్రధాన కార్యదర్శిగా నిన్న నియమితులైన కట్ల రంగారావు ని వారి కార్యాలయం నందు వైరా మిషన్ భగీరథ వర్కర్స్ యూనియన్ నాయకులు కలిసి శాలువాతో సత్కరించి మిఠాయిలు పంచిపెట్టారు. ప్రధాన కార్యదర్శిగా నియమితులైనందుకు వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. శుభాకాంక్షలు తెలియజేసిన వారిలో మిషన్ భగీరథ వర్కర్స్ యూనియన్ నాయకులు గుడిమళ్ల జ్ఞానరత్నం, తోటకూర వీరబాబు యాదవ్, అరికట్ల వినయ్, కాజా, ఆన్తోటి ఆనందరావు, గుండ్ల నరసింహారావు, హరికృష్ణ, మల్లబోయిన సైదులు, ధర్మపురి రవితేజ, నవీన్, షేక్ అక్రమ్ తదితరులు ఉన్నారు.

## పెద్దపల్లి జిల్లా కేంద్రంలో ఎస్సీ బాలికల కళాశాల హాస్టల్ ను వెంటనే ప్రారంభించాలి

**ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి జిల్లాల ప్రశాంత్**



**పెద్దపల్లి టౌన్ జూన్ 11 అక్షరం న్యూస్**
పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని స్థానిక ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా లిఎస్ఎఫ్ఐ పెద్దపల్లి జిల్లా కార్యదర్శి జిల్లాల ప్రశాంత్లి మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో బాలికల కళాశాల హాస్టల్ సాంక్షన్ అయ్యి 3 సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ ప్రారంభించడంలో జిల్లా అధికార యంత్రాంగం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని వారు అన్నారు. భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ అనేక పోరాటాల ఫలితంగా పెద్దపల్లి సుల్తానాబాద్ కేంద్రాలుగా ఎస్సీ బాలికల కళాశాల హాస్టల్ల ను సాధించుకోవడం జరిగింది. అయినప్పటికీ పెద్దపల్లి జిల్లా కేంద్రంలో ఇప్పటికీ కూడా ఎందుకు ఎస్సీ బాలికల కళాశాల హాస్టల్ను ఏర్పాటు చేయలేకపోతున్నారు అని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈరోజు పేద విద్యార్థినిలు నలుమూల ప్రాంతాల నుండి దూర ప్రాంతాల నుండి ప్రయాణించి వచ్చి అనేకమైనటువంటి ఇబ్బందులతో జిల్లా కేంద్రంలో చదువుకుంటున్నటువంటి పరిస్థితి ఉంది. మరి ఈ విద్యార్థినిల యొక్క సమస్య అధికారులకు ప్రజా ప్రతినిధులకు ఎవరికి కూడా కనబడడం లేదా అని వారు మండిపడ్డారు. కాబట్టి ఇప్పటికైనా పెద్దపల్లి జిల్లా కేంద్రంలో %బాజ% బాలికల కళాశాల హాస్టల్ను ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు లేని పక్షంలో ఎస్సీ బాలికల కళాశాల వసతిగృహాన్ని ఏర్పాటు చేసేంతవరకు అనేకమైనటువంటి ఆందోళన కార్యక్రమాలకు భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ గా పిలుపునిస్తామని వారు ఈ విధంగా ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యుడు తమ్మన వేణి అభిరామ్ నాయకులు సాయి జనార్ధన్, శివ, నాగచైతన్య, దిలీప్, రోషన్, భరత్ తదితరులు పాల్గొన్నారు...

# రామగుండం నగరపాలక సంస్థలో విస్తృతంగా 100 రోజుల ప్రణాళిక కార్యక్రమాలు





**జ్యోతి నగర్ ఎన్టిపిసి జూన్ 11 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
రామగుండం నగర పాలక సంస్థ అరవై డివిజన్లు గా విభజించిన నేపథ్యంలో వార్డుల పునర్వ్యవస్థీకరణ జరుగుతున్న తీరును పురపాలక ప్రాంతీయ సంచాలకులు ( వరంగల్ ) షాహీద్ మసూద్ పరిశీలించారు. రామగుండం నగర పాలక సంస్థ వార్డుల విభజన ప్రత్యేకాధికారిగా వ్యవహరిస్తున్నఆయన బుధవారం నగర పాలక సంస్థ కార్యాలయాన్ని సందర్శించి అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ) , రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ ( ఎఫ్ ఎ సి ) అరుణ శ్రీ తో భేటీ అయ్యారు. వార్డుల విభజనకు సంబందించి ప్రజల నుండి వస్తున్న సలహాలు , సూచనలు , ఆక్షేపణల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి , పట్టణ ప్రణాళికా విభాగం , రెవెన్యూ విభాగం అధికారులతో సమావేశమై వార్డుల విభజన ప్రక్రియ పురోగతిని సమీక్షించారు. పట్టణ ప్రణాళికా విభాగం రూపొందించిన డివిజన్ మ్యాపులను పరిశీలించారు. ఆ తరువాత వంద రోజుల కార్యాచరణ ప్రణాళికలో చేపడుతున్న కార్యకలాపాలను సమీక్షించారు. మూడవ డివిజన్ లో వంద రోజుల ప్రణాళిక అమలు తీరును పరిశీలించారు. ఈ సంధర్భంగా ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రామన్ , పట్టణ ప్రణాళికాధికారి నవీన్ , రెవెన్యూ ఆఫీసర్ ఆంజనేయులు , రెవెన్యూ ఇన్స్పెక్టర్ లు శంకర్ రావు , ఖాజా సానిటరీ ఇన్స్పెక్టర్లు కుమార స్వామి, కిరణ్ ,తదితరులు పాల్గొన్నారు.
కాగా వంద రోజుల కార్యాచరణ ప్రణాళిక లో భాగంగా కాలువల్లో పూడిక తొలగింపు పనులతో పాటు త్రాగు నీటి స్వచ్చత గుర్తించడానికి బుధవారం వివిధ చోట్ల క్లోరిన్ పరీక్షలు నిర్వహి%శీ%చారు. ఎన్ టి పి సి న్యూ పోరట్ పల్లి నుండి ర్యాలీ గా బయలు దేరి మేడిపల్లి సెంటర్ వరకు వార్డు అధికారులు , సానిటరీ జవాన్లు , స్వశక్తి మహిళలు తడి చెత్త , పొడి చెత్త వేరు చేసే ప్రక్రియతో పాటు కుక్కల నుండి రక్షణ పొందడానికి ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలనే అంశంపై కరపత్రాలతో ఇంటింటా అవగాహన కల్పించారు. అనంతరం మానవ హారం గా ఏర్పడి వంద రోజుల కార్యాచరణ ప్రణాళిక విజయవంతం చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. అన%శీ%తరం గౌతమి నగర్ వారాంతపు సంతలో డిప్యూటీ కమిషనర్ నేతృత్వంలో వీధి వ్యాపారుల సంక్షేమం గురించి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి మెప్మా సిబ్బంది వివరించారు. పి ఎం స్వనిధి పథకం ద్వారా సబ్సిడీ రుణం పొంది వ్యాపారం మెరుగుపరుచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వార్డు అధికారి రమేష్ , కమ్యూనిటి ఆర్గనైజర్లు ఊర్మిళ , శ్వేత , ప్రియదర్శిని , సానిటరీ జవాన్ సంపత్ , ఎన్విరాన్ మెంటల్ ఇంజనీర్ మధుకర్ , ఎం ఐ ఎస్ ఆపరేటర్ శ్రీకాంత్ తదితరులు





## వ్యవసాయ సీజన్ ప్రారంభంలోనే రైతు భరోసా అందించాలి..

**రుణమాఫీ పెండింగ్ నిధులు విడుదల చేయాలి..**

**నకిలీ విత్తనాలు సరఫరా పై కఠిన చర్యలు తీసుకోవాలి..**

**తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో తహశీల్దార్ కి వినతి..**



**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ జూన్ 11 /వైరా (అక్షరంన్యూస్)**
కొణిజర్ల:-ఖరీఫ్ వ్యవసాయ సీజన్ పనులు ముమ్మరంగా సాగుతూ పత్తి , మిర్చి, వరి విత్తనాలు,పచ్చి రోట విత్తనాలు రైతులు కొనుగోలు చేసే పొలంలో విత్తే సమయంలో ప్రభుత్వం అందించే రైతు భరోసా పెట్టుబడి సహాయం సకాలంలో అందించాలి అని, నకిలీ విత్తనాలు సరఫరా పై కఠిన చర్యలు తీసుకోవాలని, రైతు రుణమాఫీ పెండింగ్ నిధులు విడుదల చేయాలి అని కోరుతూ తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో రైతులు తహశీల్దార్ రాము కి లాలా పురం లో భూ భారతి సదస్సు సందర్భంగా వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు , రాష్ట్ర కమిటీ సభ్యులు చింతనిప్పు చలపతిరావు మాట్లాడుతూ గత సంవత్సరం వ్యవసాయ ఉత్పత్తుల ధరలు పడిపోవడం ముఖ్యముగా మిర్చి క్వింటాళ్ల ధర సగం తక్కువ కావడం, పత్తి ధర గత నాలుగు వరుస వ్యవసాయ సీజన్లో రూ 7000 ధర కూడా రాకపోవడం తో రైతులు తీవ్రమైన ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నారు అని విత్తనాలు కూడా డబ్బు లేక అధిక వడ్డీలు కూడా రైతులు అప్పులు చేసి విత్తనాలు కొనుగోలు చేయడం లేదా నాసిరకం విత్తనాలు కొనుగోలు చేసే పరిస్థితి ఉందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అందించే రైతు భరోసా గత రబీ సీజన్ పెండింగ్ లో ఉంచింది అని కేవలం మూడు ఎకరాల లోపు భూమి కలిగిన రైతులకు మాత్రమే రైతు భరోసా అందించింది నాలుగు ఎకరాల పైన భూమి కలిగిన రైతులకు నేటికీ రైతు భరోసా ఇవ్వడం లేదని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఈ సీజన్లో వరి నాట్లు వేసే సమయం కు రైతులకు రైతు భరోసా అందిస్తామని ప్రకటన చేయడం వల్ల పెండింగ్ రైతు భరోసా పై రైతులు గందరగోళం పడుతున్నారు అని మొత్తం రైతు భరోసా వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు, రుణమాఫీ కోసం రైతులు ఎదురుచూస్తున్న ప్రభుత్వం స్పందించడం లేదని 31 రకాల సాంకేతిక సమస్యలు మూలం గా రెండు లక్షల రూపాయలు లోపు రుణమాఫీ కాలేదు అని అందులో ఒక రేషన్ కార్డు లేని కుటుంబాలు ప్రభుత్వం నిర్ధారణ ద్వారా సమస్య పరిష్కారం చేసింది కానీ మిగతా 30 రకాల సాంకేతిక సమస్యలు వలన రుణమాఫీ కానీ రైతులకు రుణమాఫీ చేయలేదు అని అన్నారు. రుణమాఫీ పెండింగ్ నిధులు విడుదల చేయాలి అని డిమాండ్ చేశారు. ఖమ్మం జిల్లా లో నకిలీ విత్తనాలు సరఫరా పెరిగింది అన్నారు. ఆంధ్రప్రదేశ్ నుంచి పత్తి, మిర్చి విత్తనాలు సరఫరా పెరిగింది అన్నారు.
బిల్లులు లేకుండా విత్తనాలు విక్రయం చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు సంక్రాంతి నర్సయ్య, సంక్రాంతి పురుషోత్తం, దామా సత్యనారాయణ, మాజీ సర్పంచ్ సంక్రాంతి చంద్రశేఖర్, ఎస్ కె సిద్దా, ఉషా కిరణ్, శ్రీకాంత్ , లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రి, సింగరేణి ఏరియా హాస్పిటల్ లలో భద్రత చర్యలపై తనిఖీ

**సెక్యూరిటీ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి. ఏదైనా సమస్య ఉంటే వెంటనే పోలీసులకు తెలియచేయాలి : గోదావరిఖని ఏ సి పి ఎం రమేష్.**



**జ్యోతి నగర్ ఎన్టిపిసి జూన్ 11 జిల్లా అక్షరం న్యూస్**
రామగుండం పోలీస్ కమీషనర్ ఆదేశాల మేరకు బుధవారం గోదావరిఖని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గోదావరిఖని ప్రభుత్వ హాస్పిటల్, సింగరేణి ఏరియా హాస్పిటల్ లో భద్రత చర్యలలో భాగంగా సీసీ కెమెరాలు ఏర్పాటు, పనితీరు, భద్రత సిబ్బంది పనితీరు, హాస్పిటల్ ల లోని వార్డ్స్, పరిసరాలను గోదావరిఖని ఏ సి పి ఎం. రమేష్ గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి తో కలిసి సందర్శించారు., పరిసరాలను పరిశీలించి భద్రతా చర్యలపై పలు సూచనలు సలహాలు ఇవ్వడం,భద్రత, ఇటీవల ఆసుపత్రి సిబ్బందిపై దాడి జరిగిన సంఘటనల గురించి రాష్ట్రంలోని వివిధ ప్రదేశాలలో ఆసుపత్రుల నుండి పిల్లల కిడ్నాప్ ల గురించి మొదలైన విషయాలపై చర్చించారు. ఈ సందర్భంగా ఏసీపి హాస్పిటల్ అధికారులతో సూపరడెంట్స్ తో మాట్లాడుతూ... ప్రభుత్వ, సింగరేణి ఆసుపత్రికి వివిధ ఆరోగ్య సమస్యలతో ఇతర కారణాలతో చాలామంది వస్తుంటారు. అదేవిదంగా కొంతమంది అనుమానస్పదంగా హాస్పిటల్ ప్రాంతం లలో తిరుగుతుంటారు. గతంలో కొన్ని సందర్భాల్లో పిల్లలను అపహరించడం, చికిత్స జరుగుతున్న సమయంలో ఎవరైనా మరణించిన సందర్భాలలో బంధువులు కుటుంబ సభ్యులు దాడులకు పాల్పడే అవకాశం ఉంటుంది. ముందస్తు భద్రత, రక్షణ లో భాగంగా ఆస్పత్రి తప్పనిసరిగా సిసి ఎంట్రన్స్ మరియు ఎగ్జిట్ మెయిన్ రోడ్లపై మరియు ఆస్పత్రి ఎంట్రెన్స్ వద్ద అదేవిదంగా ఎమర్జెన్సీ వార్డ్, చిల్డ్రన్ వార్డ్, మెటర్నటీ వార్డ్, క్యాజువల్ వార్డ్ లలో, వార్డ్స్ ఎంట్రెన్స్, ఎగ్జిట్ ప్రాంతాలలో తప్పనిసరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి ప్రస్తుతం ఉన్న సీసీ కెమెరాలు పనితీరు ను ఎప్పటికప్పుడు చూడాలి. పని చేయని వాటిని మెయింటైన్స్ చెక్ చేసి పనిచేసే విధంగా చూడాలని సూచించారు. హాస్పిటల్ లు అని ప్రాంతాలు పూర్తి స్థాయిలో కవర్ అయ్యే విధంగా నిఘా నీడలో ఉండే విధంగా హై రెజల్యూషన్ కలిగిన కొత్త సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, వాటి పనితీరుపై పూర్తి స్థాయి పర్యవేక్షణ ఉండాలని సూచించారు. హాస్పటల్ సెక్యూరిటీ సిబ్బంది ఎప్పుడూ అప్రమత్తంగా ఉండాలని ఎవరైనా అనుమానస్పదంగా కనిపించిన ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు హాస్పటల్ పరిసరాలలో జరిగిన వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమం లో హాస్పిటల్ ల ఆర్ ఎం ఓ లు, సూపరిండెంట్స్, హాస్పిటల్ సిబ్బంది ఉన్నారు.



## కట్ల రంగారావును సన్మానించిన.. కాంగ్రెస్ పార్టీ నాయకులు.



**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జూన్ 11 /వైరా (అక్షరంన్యూస్)**
తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శిగా కట్ల రంగారావు ని అధిష్టానం నియమించడం పట్ల వారి నివాసంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా సన్మానించి మిఠాయిలు పంచి పెట్టడం జరిగింది. సన్మానించిన వారిలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బోళ్ళ గంగారావు, ప మ్మీ అశోక్, శీలం చంద్రశేఖర్ రెడ్డి, రాచ బంటి నాగరాజు, వాడపల్లి రామారావు, దొంత బోయి న కిషోర్, ఎదునూరి శీను (బుజ్జి), తోటకూర నాగరాజు, మూడుముంతల గోపి, చీమల రాకేష్, గోళ్ళ కొండ, పండు తదితరులు ఉన్నారు.. కట్ల రంగారావు కి శుభాకాంక్షలు తెలియజేశారు.

## ముస్తాబాద్ మండలంలో 'జల్ జీవన్ మిషన్' బృందం పర్యటన



**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /జూన్ -11(అక్షరం న్యూస్ )**
జల్ జీవన్ మిషన్ కేంద్ర బృందం సభ్యులు బుధవారం రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలంలో పర్యటించారు కొండాపూర్, మొట్టయి పల్లి గ్రామాల్లో ఇంటింటికీ తిరిగి మిషన్ భగీరథ నీటి సరఫరా, నాణ్యత, నీటిని తాగడంతో కలిగే లాభాల గురించి ప్రజలను అడిగి తెలుసుకున్నారు. సరఫరా అవుతున్న నీటి శాంపిల్స్‌ను సేకరించారు. నీటి నాణ్యతపై 13 రకాల పరీక్షలను నిర్వహించనున్నట్లు బృంద సభ్యులు తెలిపారు ఈ కార్యక్రమంలో జల్ జీవన్ మిషిన్ నోడల్ అధికారి సింతిల్ రాజన్, నిరంజన్, డి ఆర్ డి ఓ శేషాద్రి, గ్రీడ్ మిషన్ భ గీరథ ఈ ఈ లు, డీ ఈ ఈ లు ఎంపీడీఓ బీరయ్య, ఏ ఈ లు, కార్యదర్శులు,తదితరులు పాల్గొన్నారు

## ఎమ్మెల్యే పల్లా రాజేశ్వరరెడ్డిని పరామర్శించిన మాజీ ఎంపీ నామ..



**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ జూన్ 11 (అక్షరంన్యూస్)**
హైదరాబాద్: ప్రమాదవశాత్తూ జారిపడి గాయపడి యశోద ఆసుపత్రి (సోమాజిగూడ)లో చికిత్స పొందుతున్న జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వరరెడ్డిని బీఆర్ఎస్ పార్టీ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు బుధవారం పరామర్శించారు. ఆయనతో పాటు ఎమ్మెల్సీ తాతా మధు, మాజీ ఎంపీ మన్నే శ్రీనివాసరెడ్డి, మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్‌రెడ్డి కూడా ఉన్నారు. ఈ సందర్భంగా పల్లా ఆరోగ్య పరిస్థితిని మాజీ ఎంపీ నామ అడిగి తెలుసుకొని, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. మెరుగైన వైద్యం అందించాలని ఆసుపత్రి వైద్యులను కోరారు. పల్లాను పరామర్శించిన వారిలో ఏనుగుల రాకేష్‌రెడ్డి, తాళ్లూరి జీవన్‌కుమార్, మాజీ జడ్పీటీసీలు ఇంటూరి శేఖర్, వరప్రసాద్, బీఆర్ఎస్ నాయకులు మల్లిడి వెంకన్న తదితరులు ఉన్నారు.

## కాళేశ్వరం కమిషన్ ముందు తన అభిప్రాయం వివరించటానికి వస్తున్న...

### మాజీ సీఎం కేసీఆర్ కి కమిషన్ కార్యాలయం వద్ద సంఘీభావం తెలిపిన.. వైరా నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు లకావత్ గిరిబాబు





**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ జూన్ 11 /వైరా (అక్షరంన్యూస్)**
కాళేశ్వరం కమిషన్ ముందు తన అభిప్రాయం వివరించటానికి వస్తున్న తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కి సంఘీభావంగా కమిషన్ కార్యాలయం వద్ద మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు రేగా కాంతారావు తో కలసి పాల్గొన్న వైరా నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు లకావత్ గిరిబాబు మాజీ మండల అధ్యక్షులు చావా వెంకట రామారావు, తదితరులు నాయకులు పాల్గొన్నారు.

# బస్సు పాస్ పెంపు పేద విద్యార్థులను విద్యకు దూరం చేయడమే..

### బస్సు పాస్ చార్జీల పెంపు ఉపసంహరించుకోవాలి. ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఆర్టీసీ పీవోకి వినతి..



**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ జూన్ 11 (అక్షరంన్యూస్)**
రాష్ట్రంలో ఆర్టీసీ సంస్థ విద్యార్థుల బస్ పాస్ చార్జీలపై 20 శాతం పెంపు వలన పేద విద్యార్థులపై ఆర్థిక భారం పడుతుందని వెంటనే పెంచిన చార్జీలను వెంటనే ఉపసంహరించుకోవాలని ఏఐఎస్ఎఫ్ జాతీయ కార్యవర్గ సభ్యులు ఇటికాల రామకృష్ణ ప్రభుత్వం డిమాండ్ చేశారు.
స్థానిక ఖమ్మం బుధవారం నాడు ఏఐఎస్ఎఫ్ ఖమ్మం జిల్లా సమితి ఆధ్వర్యంలో ఆర్టీసీ పిఓ ఎన్ రామకృష్ణ కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఇటికాల రామకృష్ణ మాట్లాడుతూగ్రామీణ ప్రాంతాల విద్యార్థులు చదువు నిమిత్తం ఆర్టీసీ బస్సుల ద్వారా పట్టణాలకు వెళ్లి చదువుని కొనసాగిస్తున్న పరిస్థితి ఉందని, ఇప్పటికే పేద మధ్యతరగతి బడుగు బలహీన వర్గాల విద్యార్థులు చదువుకోడానికి సౌకర్యాలు లేకపోయినా ప్రభుత్వ కళాశాలలు చదువుతూ తమ చదువును కొనసాగిస్తున్నటువంటి తరుణంలో రాష్ట్రవ్యాప్తంగా బస్ చార్జీలు పెంపుతో పేద విద్యార్థుల పై మరింత భారం పడుతుందన్నారు. పేద విద్యార్థులను విద్యకు దూరం చేసేందుకు ప్రభుత్వం కుట్రలు పన్నుతుందని ఆయన అన్నారు.రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థుల బస్ పాస్ చార్జీలు 20 శాతానికి పైగా పెంచుతున్నామని ఆర్టీసీ సంస్థ ప్రకటించినదని విద్యార్థులు బస్సు పాస్ ధర 20% పెంపును అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ వ్యతిరేకిస్తుందన్నారుప్రస్తుతం పెరిగిన ఖర్చులు కారణంగా విద్యార్థులు బస్సు పాసు ధరలు పెంచినట్లు అధికారులు వెల్లడించడం తగదన్నారు. పెంచిన ధరలతో రాష్ట్ర ప్రభుత్వానికి సుమారుగా కోట్ల రూపాయలు ఆదాయం వస్తున్నప్పటికీ,బస్ పాస్ ధరలు పెంచడం ఎంతవరకు సబబు అని అన్నారు.
విద్యార్థుల పెంచిన బస్సు పాస్ ధరలను తగ్గించి విద్యార్థులకు ఉచిత బస్సు పాసులు ఇవ్వాలని అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఖమ్మం జిల్లా సమితి డిమాండ్ చేస్తున్నామన్నారు.బస్ పాస్ పెంపు తో విద్యార్థులు తల్లిదండ్రులకు ఆర్థికంగా భారం కానున్నదని రాష్ట్ర వ్యాప్తంగా సుమారుగా 11 లక్షల వరకు బస్సు పాసులు ఉన్నాయని విద్యార్థుల పైన అధిక భారం మోపకుండా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకొని విద్యార్థుల పెంచిన బస్ పాసులు ధరలు తగ్గించాలని లేనియెడల ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలను ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి శివ నాయక్,గౌతమ్, హరికృష్ణ, చరణ్, నాగరాజు, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ధూప దీప నైవేద్య అర్చక సంఘం ఆధ్వర్యంలో రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం



**జ్యోతి నగర్ ఎన్టిపిసి జూన్ 11 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
స్థానిక ప్రశాంత్ నగర్ హనుమాన్ దేవాలయంలో బుధ వారం తెలంగాణ ధూప దీప నైవేద్య అర్చక సంఘం ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి, ధూప దీప నైవేద్య అర్చకులకు అర్చక వెల్ఫేర్ బోర్డు ద్వారా రావాల్సిన ఫలాలను అందించడం కొరకు ఒక బ్రోచర్ విడుదల చేయడం హర్షిస్తూ పాలాభిషేకం చేశారు. రేవంత్ రెడ్డి, దేవాదాయ శాఖ మంత్రి సురేఖ, ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క,శైలజ రామన్, ధూప దీప నైవేద్య అర్చకులకు మేలు చేసే విధంగా వారు తీసుకున్న నిర్ణయాలకు ఆనంద పడుతూ వారికి క్షీరాభిషేకం చేశారు. రాష్ట్రంలోని 6500 మంది అర్చకులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బాగుండాలని వారి గోత్రనామాలతో అర్చనలు అభిషేకాలు చేశారు. రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ ప్రభుత్వము బావుండాలని అర్చక లోకం కోరుకుంటుంది ఈ కార్యక్రమంలో తెలంగాణ ధూప దీప నైవేద్య అర్చక సంఘం రాష్ట్ర అధ్యక్షులు. నిట్టూరి సతీష్ శర్మ, ఉపాధ్యక్షులు కాండూరి దామోదరచార్యులు, జిల్లా ఉపాధ్యక్షులు వేటూరి శ్రావణ్ కుమార్, ఆచార్యులు జిల్లా ముఖ్య నాయకులు రుద్రపట్ల సత్యనారాయణ శర్మ,వివిధ మండలాల అధ్యక్షులు అర్చకులు పాల్గొన్నారు.

## శశృంగేరి పీఠం భగవద్గీత పోటీల్లో ఫస్ట్ క్లాస్ కైవసం చేసుకున్న దోనెపూడి సునీత..

### 31,000 నగదు పురస్కారం సర్టిఫికెట్ అందజేత..

### ప్రముఖుల నుండి వెల్లువెత్తుతున్న అభినందనలు..

**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ జూన్ 11 /వైరా (అక్షరంన్యూస్)**



ఇటీవల శృంగేరి పీఠం వారు నిర్వహించిన భగవద్గీత కంఠస్థ పోటీల్లో వైరాకు చెందిన దోనెపూడి సురేందర్ సతీమణి దోనేపూడి సునీత ఉత్తమ ప్రతిభ కనబరిచి ఫస్ట్ క్లాస్ ను కైవసం చేసుకుంది.. ఈ పోటీల్లో నిర్వాహకులు 730 శ్లోకాల్లో ఏ శ్లోకమైన అడిగిన వెంటనే కంఠస్థంగా చెప్పాల్సి . నిర్వాహకులు అడిగిన శ్లోకాలను అనర్గళంగా అంతస్థంగా చురుకుగా తెలియజేప్పి ఫస్ట్ క్లాస్ కి ఎంపికైన ధోనెపూడి సునీతను పీఠం నిర్వాహకులు అభినందించారు.. ఈ సందర్భంగా సునీత మాట్లాడుతూ ఆధ్యాత్మికమైన ఈ పోటీలు నాకు ఎంతో ఆనందాన్ని ఇచ్చాయని, ఈ పోటీల్లో ఫస్ట్ క్లాస్ సాధించడం ఆత్మ సంతృప్తి కలిగించిందని మునుముందు ఆధ్యాత్మిక అంశాల్లో ముందుంటూ.. ఆ భగవంతుని కటాక్షం పొందుతానని ఈ సందర్భంగా తెలిపారు. ఫస్ట్ క్లాస్ సాధించిన సునీతను వైరాకు చెందిన ప్రముఖులు అభినందించారు..

## ప్రాంతీయ పి ఎఫ్ కమిషనర్‌తొ ఎన్టిపిసి రిటైర్డ్ ఉద్యోగుల సంఘం సమావేశం



**జ్యోతి నగర్ ఎన్టిపిసి జూన్ 11 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
ఎన్టీపీసీ విశ్రాంత ఉద్యోగుల సంక్షేమ సంఘం అధ్వర్యము లో ఈ రోజు ప్రాంతీయ పి ఎఫ్ కమిషనర్ మహమ్మద్ ఫసియూద్దీన్ ని కరీంనగర్ లో వారి కార్యాలయంలో కలసి పెన్షన్ విషయాలు చర్చించారు. ఎన్టిపిసి రామగుండంలో పనిచేసి నిజ వేతన ఆధారిత పెన్షన్ కొరకు డిమాండ్ లెటర్స్ వచ్చి న వారి పాత బకాయలు డబ్బులు డిమాండ్ డ్రాఫ్ట్ ద్వారా మార్చి, ఏప్రిల్ 2025 లో 230 పై గా ఉద్యోగుల కరీంనగర్ పి ఎఫ్ ఆఫీసుకు పంపించిన విషయాన్ని వారి దృష్టికి తీసుకెళ్లారు.దాదాపు 55 రామగుండము రిటైర్డ్ ఎంప్లాయిస్ కి రివైజ్డ్ పి పి ఓ లు ఈ నెల లోపల జారీచేయబడతాయి అని మరియు జూలై మాసాంతం లో మరో 100 మందికి రివైజ్డ్ పి పి ఓ జారీ చేయబడతాయి అని కమిషనర్ తెలిపారు. సందర్భంగా కరీంనగర్ ఏ పి ఎఫ్ సి వెంకటేశ్వర్లు ను కూడా కలిశారు. ఇప్పటి వరకు దాదాపు 10 రివైజ్డ్ పి పి ఓఇచ్చినందుకు పి ఎఫ్ ఉద్యోగులను, అధికారులను రేవా తరపున అభినందించడం జరిగింది. ఇంకా దరఖాస్తు చేసుకొని కొందరికి తిరిగి అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశం లో ఆకుల రాంకిషన్, అధ్యక్షులు, మంగళంపల్లి రాంనారాయణ, ఉపాధ్యక్షులు, చెప్యాల శ్రీపతి రావు, సంయుక్త కార్యదర్శి మరియు జానకిరాం పాల్గొన్నారు.

## కోర్టు ముందు డ్రైనేజీ పనులు వెంటనే పూర్తి చేయాలి - వై విక్రమ్



**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జూన్ 11 (అక్షరంన్యూస్)**
ఖమ్మం నగరంలోని ప్రధానమైన వైరా రోడ్ జిల్లా కోర్టు ముందు నత్తనడకన సాగుతున్న మెయిన్ డ్రైనేజీ పనులు వెంటనే పూర్తి చేయాలని సిపిఎం పార్టీ ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై విక్రమ్ డిమాండ్ చేశారు. ఖమ్మం సుందరయ్య భవన్ లో జరిగిన పార్టీ అర్బన్ మండల కమిటీ సమావేశం గోవింద అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో వచ్చిన వరదలు నేపథ్యంలో కవిరాజు నగర్, రోటరీ నగర్, జిల్లా కోర్టు ఏరియా తదితర నివాస ప్రాంతాల్లో ఇండ్లలోకి వరద వచ్చి ప్రజలు తీవ్రంగా ఇబ్బందిపడ్డారు అని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రధానంగా కవిరాజు నగర్ ప్రాంతంలో ఇరువైపులా ప్రభుత్వ ప్రధాన కాల్వను కొద్దిమంది కబ్జా చేసి విద్యా సంస్థలు, పంక్షన్ హాల్ లు, అపార్ట్మెంట్ లు, నివాస ఇళ్లు కట్టడం ఫలితంగానే వరద నీళ్ళతో ఈ ఏరియా అంతా జలమయం అయింది అని ఆరోపించారు. రాజకీయాలకు అతీతంగా ప్రభుత్వ భూములను, కాల్వలను ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకొని, అక్రమ కట్టడాలను కూల్చాలని వై విక్రమ్ డిమాండ్ చేశారు. వరద నీటిని క్రమబద్ధీకరణ కోసం జిల్లా కోర్టు ముందు కడుతున్న డ్రైనేజీ నిర్మాణం పనులు గత కొన్ని నెలలుగా నత్తనడకన పనులు కొనసాగుతున్నాయి అని ఆరోపించారు. కోర్టు వచ్చే ప్రజలు ఇబ్బంది పడుతున్నారు అని, ప్రధానమైన వైరా రోడ్ కావడంతో ట్రాఫిక్ సమస్యలు పెరిగాయి అని ఆరోపించారు. సదరు కాంట్రాక్టర్ పై ఒత్తిడి పెంచి డ్రైనేజీ పనులు వేగంగా జరిపి సమస్య పరిష్కారం చేయడానికి కమీషనర్, అధికారులు బాధ్యత తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఎస్ కె మీరా సాహిబ్, అర్బన్ మండల కార్యదర్శి ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలలలో పరిశుభ్రత ఆరోగ్యకరమైన భోజనం పై శిక్షణ... జడ్.పి.హెచ్.ఎస్ ఏన్కూర్



**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జూన్ 11/ వైరా (అక్షరంన్యూస్)**
పాఠశాలలు జూన్ 12వ తేదీ నుండి ప్రారంభమవుతున్నందున పాఠశాలలో పనిచేస్తున్న వంట వాళ్లకు ప్రధానోపాధ్యాయులకు కాంప్లెక్స్ స్థాయిలో ఒక్కరోజు శిక్షణ కార్యక్రమం ఏనుకూరు కాంప్లెక్స్ పరిధిలో బుధవారం జడ్పిహెచ్ఎస్ ఏన్కూర్ లో నిర్వహించడం జరిగిందని కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు కే సైదయ్య తెలిపారు. ఈ కార్యక్రమాని కిరిసోర్స్ పర్సన్ గా కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు కే సైదయ్య వ్యవహరించారు. ఈ శిక్షణా కార్యక్రమంలో మధ్యాహ్నభోజన పథకం కార్యక్రమంలో వంట వండేటప్పుడు మరియు వడ్డించేటప్పుడు పాటించే పద్ధతులు మరియు నియమాలను వివరించారు. ఆ తర్వాత స్లైడ్స్ ద్వారా ఆకుకూర పప్పు, కిచిడి ,వెజ్ బిర్యానీ ,సాంబారు ఎలా వండా లో చూపించడం జరిగింది. పాఠశాల ఆవరలోని వంటగదిని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు నాగేశ్వరరావు, గోపి వెంకటప్పయ్య, హతి రామ్, రామచంద్, వెంకటేశ్వర్లు, నిర్మల్ కుమార్ ,రామకృష్ణ ,చంద్రిక, మాధవి ,దివ్య, వెంకటేశ్వరరావు ,వంట సిబ్బంది నిర్మల ,యశోద ,మంగమ్మ, కమల, నాగమణి, సైదాబీ, రేణుక, జ్యోతి, విజయ, మరియమ్మ, వెంకటరత్నం, బుజ్జి ,సి ఆర్ పి కృష్ణ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# పాఠశాలపరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలి

**మండల విద్యాధికారి: రాజులు**



కామారెడ్డిజిల్లా/ ఎల్లారెడ్డి/ జూన్ 11/ అక్షరంన్యూస్:పాఠశాల పరిసరాలను పరి శుభ్రంగా ఉంచాలని మండల విద్యాధికారి ఎల్ రాజులు అన్నారు బుధవారం మండ ల కేంద్రానికి వివిధ పాఠశాలల ప్రధానోపా ధ్యాయులు శానిటేషన్ సిబ్బందితో ఆయ న అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చే శారు ఈ సందర్భంగా మాట్లాడుతూ పాఠ శాలల్లో పాఠశాల పరిసరాలలో పరిశుభ్రత లోపిస్తే విద్యార్థులకుఆరోగ్య సమస్యలు ఏ ర్పడతాయనిదీనిద్వారావిద్యార్థులు అస్వ స్థతకు గురయ్యే అవకాశాలుంటాయని దీ నిపై పాఠశాలప్రధానోపాధ్యాయులు ప్రత్యేక దృష్టినిసారించాలని సూచించారుఈ కార్య క్రమంలో కాంప్లెక్స్ హెచ్ఎం వెంకటేశ్వర్లు యాదయ్య వివిధ పాఠశాలల ప్రధానోపా ధ్యాయులు శానిటేషన్ సిబ్బంది తదితరు లు పాల్గొన్నారు

## ఉరివేసుకుని వృద్ధుని ఆత్మహత్య



కామారెడ్డిజిల్లా/ ఎల్లారెడ్డి/ జూన్ 11/ అక్షరం న్యూస్: ఎల్లారెడ్డి మున్సిపల్ కేం ద్రంలోని ఐదవ వార్డు గండిమాసాని పేట్ గ్రామంలో వృద్ధుడుఉరి వేసుకుని ఆత్మహ త్య చేసుకున్నసంఘటన బుధవారం చోటు చేసుకుందిఎల్లారెడ్డి పట్టణ ఎస్ఐ బొజ్జ మ హేష్ తెలిపిన వివరాల ప్రకారంఎల్లారెడ్డి మున్సిపల్ పరిధిలోని గండిమాసానిపేట్ గ్రామానికి చెందిన తీర్చి బాలయ్యకు భార్య సంతానం లేకపోవడంతో గతకొన్ని సంవ త్సరాల నుండి తన అన్న కొడుకులైనతీర్చి సాయిలు తీర్చి శేఖర్ ఇంటివద్ద ఉంటున్నా డుగత కొన్ని రోజులనుండి బాలయ్యకు ఆ రోగ్యం సహకరించకపోవడంతో ఇంటి ముం దే మలమూత్ర విసర్జనలుచేస్తున్నాడు ఇదే తరుణంలో ఈనెల తేదీ 9వతేదీకూడా సా యిలు ఇంటిముందు బాలయ్య మలమూ త్ర విసర్జనచేయగా సాయిలు అతన్ని మం దలించాడు ఇట్టి విషయాన్ని మనసులో పె ట్టుకొని మనస్థాపానికి గురై గ్రామంలోని జి ల్లా పరిషత్ హైస్కూల్ నందు కొత్తగా నిర్మి స్తున్న భవనం పిల్లర్ కు తాడుతో ఉరివేసు కొనిఆత్మహత్య చేసుకున్నాడుమృతుని అ న్న కొడుకైన శేఖర్ ఫిర్యాదు మేరకు కేసు న మోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## ఈవిఎం గోడౌన్ ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్..





ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జూన్ 11 (అక్షరంన్యూస్)

త్రైమాసిక తనిఖీల్లో భాగంగా కలెక్టరేట్ ఆవరణలో ఉన్న ఈ.వి.ఎం. గోడౌన్ ను జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి బుధవారం తనిఖీ చేశారు. ముందుగా ఈవిఎం గోడౌన్ సీల్ ను పరిశీలించి రాజకీయ ప్రతినిధులు, అధికారుల సమక్షంలో సీల్ తీసి లోపలికి వెళ్లి, ఈ.వి.ఎం., వి.వి.ప్యాట్లు ఉన్న గది లోపల పరిశీలన చేసి తిరిగి సీల్ వేయించారు. తనిఖీ రిజిస్టర్ లో జిల్లా కలెక్టర్ సంతకం చేసి, మాట్లాడుతూ, సీసీ కెమెరాల పని తీరును ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ, నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సెక్యూరిటీ గార్డ్ కు తెలిపారు. జిల్లా కలెక్టర్ వెంట ఎన్నికల విభాగం పర్యవేక్షకులు సిహెచ్. స్వామి, కలెక్టరేట్ ఎన్నికల డిటి అన్సారీ, రాజకీయ పార్టీ ప్రతినిధులు ఆమ్ ఆద్మీ పార్టీ ప్రతినిధి పి. శ్రీనివాస్, బిజేపి పార్టీ ప్రతినిధి టి. రవీందర్, సి.పి.ఐ.(ఎం.) పార్టీ ప్రతినిధి ఆర్. ప్రకాష్, బి.ఆర్.ఎస్. పార్టీ ప్రతినిధి సతీష్ బాబు, టి.డి.పి. పార్టీ ప్రతినిధి పి. కృష్ణప్రసాద్, కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి ఏ. గోపాల్ రావు,అధికారులు, ఉన్నారు.

# చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందించేందుకు సమన్వయంతో పని చేయాలి....

- కేంద్ర గృహ నిర్మాణ, పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ జాయింట్ సెక్రటరీ, ఆర్థిక సలహాదారు సంజీత్..
- ప్రతి ఆవాసానికి స్వచ్ఛమైన త్రాగునీరు అందించాలి..
- ప్రజలకు సరఫరా చేసే త్రాగునీరు నాణ్యతను రెగ్యులర్ గా పరీక్ష చేయాలి..
- ప్రధానమంత్రి కృషి సంచయి యోజన, జల్ జీవన్ మిషన్ ప్రాజెక్టులపై ఇరిగేషన్, మిషన్ భగీరథ అధికారులతో సమీక్ష..



ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ జూన్ 11 (అక్షరంన్యూస్)

చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందించేందుకు సమన్వయంతో పని చేయాలని కేంద్ర గృహ నిర్మాణ, పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ జాయింట్ సెక్రటరీ, ఆర్థిక సలహాదారు సంజీత్ అన్నారు.

బుధవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో కేంద్ర గృహనిర్మాణ, పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ జాయింట్ సెక్రటరీ, ఆర్థిక సలహాదారు, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ లతో కలిసి ప్రధానమంత్రి కృషి సంచయి యోజన (పీ.ఎం.కే.ఎస్.వై), జల్ జీవన్ మిషన్ (జె.జె.ఎం) ప్రాజెక్టులపై ఇరిగేషన్, మిషన్ భగీరథ, సంబంధిత జిల్లా అధికారులతో సమీక్షించారు.ఖమ్మం జిల్లాలో పీ.ఎం.కే.ఎస్.వై. క్రింద చేపట్టిన వివిధ ప్రాజెక్టు పనుల పురోగతి వివరాలు, మిషన్ భగీరథ, జల్ జీవన్ మిషన్ ప్రాజెక్టు వివరాలను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.

ఈ సందర్భంగా లిజాయింట్ సెక్రటరీ సంజీత్ మాట్లాడుతూలి చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందించే విధంగా ప్రాజెక్టుల పెండింగ్ పనులను పూర్తి చేసేందుకు అవసరమైన సహాయ, సహకారాలు అందించాలనే ఉద్దేశ్యంతో కేంద్ర ప్రభుత్వం పలు చర్యలు చేపట్టిందని అన్నారు.



ఖమ్మం జిల్లాలో క్షేత్ర స్థాయి పర్యటనలో మిషన్ భగీరథ ద్వారా ప్రజలకు సరఫరా చేసే నీటి నాణ్యత చాలా బాగా ఉందని, రెగ్యులర్ గా శుద్ధి చేసిన త్రాగునీరు ప్రజల ఇంటి వద్దకు సరఫరా చేస్తున్నందుకు వారు కూడా చాలా సంతోషంగా ఉండటం గమనించామని అన్నారు.

ప్రతి ఆవాసానికి స్వచ్ఛమైన త్రాగునీరు అందించాలని, ప్రజలకు సరఫరా చేసే మంచినీటి నాణ్యత ను గ్రామ పంచాయతీ పరిధిలో రెగ్యులర్ గా పరీక్ష చేసేలా వ్యవస్థ ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. చివరి ఇంటి వరకు త్రాగు నీటి సరఫరా అవుతుందా, అక్కడ నీటి నాణ్యత ఎలా ఉంది వంటి అంశాలు గ్రామపంచాయతీ ద్వారా పర్యవేక్షించాలని అన్నారు. ప్రాజెక్టు నిర్మాణ సమయంలో తయారు చేసిన డిపిఆర్ లక్ష్యాల ప్రకారం ఆయకట్టుకు సాగునీరు అందుతుందా లేదా పరిశీలించాలని అన్నారు. ఎస్సారెస్పీ ప్రాజెక్టు రావడం వల్ల రైతులకు వచ్చిన అదనపు ఆదాయం, సాగు పద్ధతులలో మార్పు, మారిన పంటలు వంటి అంశాలపై స్టడీ చేసి రిపోర్టు అందించాలని ఆయన సూచించారు.ఖమ్మం జిల్లా పరిధిలో నీటిపారుదల ప్రాజెక్టు సాగునీరు సరఫరా కోసం పెండింగ్ పనులు ఏమైనా ఉంటే వాటిని పూర్తి చేసేందుకు కేంద్రం సహకరిస్తుందని, కేంద్రం నుంచి ఎటువంటి సహాయం కావాలో ప్రణాళికలు తయారు చేసి ప్రతిపాదనలు అందించాలని కోరారు.

జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూలి ఖమ్మం జిల్లాలో 7 లక్షల 70 వేల ఎకరాల వ్యవసాయ భూమికి గాను, 4.5 లక్షల ఎకరాలకు నీటిపారుదల వ్యవస్థ క్రింద ఆయకట్టు ఉందని అన్నారు. సన్న రకం వడ్ల సాగుకు ప్రభుత్వం బోనస్ ఇస్తున్న నేపథ్యంలో వరి పంట విస్తీర్ణం పెరుగుతున్నదని అన్నారు.

ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణం గత ఏడాది 5 వేల ఎకరాల నుంచి 35 వేల ఎకరాలకు పెరిగిందని, జిల్లాలో 3 ఆయిల్ పామ్ ఫ్యాక్టరీలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఖమ్మం జిల్లాలో స్టోరేజ్ వాటర్ లేవని, కేవలం బ్యాలెన్సింగ్ రిజర్వాయర్లు మాత్రమే ఉన్నాయని తెలిపారు. ఆయకట్టు స్థిరీకరణ చేసేందుకు, నూతన ఆయకట్టు సృష్టించేందుకు ప్రస్తుతం గోదావరిపై సీతారామ ఎత్తిపోతల పథకం పనులు జరుగుతున్నాయని అన్నారు.

గత ఏడాది వచ్చిన వరదల కారణంగా మారుమూల ప్రాంతాల్లో మిషన్ భగీరథ పైప్ లైన్ కొంత మేరకు దెబ్బతినడంతో లోకల్ సోర్స్ ద్వారా అక్కడ త్రాగు నీటి సరఫరా చేస్తున్నామని అన్నారు. మిషన్ భగీరథ ద్వారా 60 జనావాసాలకు అవసరం మేరకు త్రాగునీటి సరఫరా చేయలేకపోతున్న కారణంగా ఆ ప్రాంతాల్లో లోకల్ సోర్స్ వాడుతున్నట్లు కలెక్టర్ తెలిపారు.ఈ సమావేశంలో సి.జి.డబ్ల్యూ.బి. టెక్నికల్ అధికారి టి. మాధవ్, సి.డబ్ల్యు.సి. టెక్నికల్ అధికారి రూపేష్, ఇరిగేషన్ శాఖ చీఫ్ ఇంజనీర్ డి.వి. రమేష్ బాబు, సూపరింటెండింగ్ ఇంజనీర్ ఎన్. శివధర్మ తేజ, మిషన్ భగీరథ ఎస్.ఈ. శేఖర్ రెడ్డి, జెడ్పీ సి.ఈ.ఓ. దీక్షా రైనా, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి సన్యాసయ్య, జిల్లా పంచాయతీ అధికారి ఆశాలత, జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, నీటి పారుదల శాఖ ఇంజనీర్లు, మిషన్ భగీరథ, వ్యవసాయ శాఖ అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ బడులలో నాణ్యమైన విద్యను అందిస్తున్నాం..

- నమ్మకం ఉంచి పిల్లలను పంపాలి....
- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- ప్రైవేట్ కంటే మెరుగ్గా ప్రభుత్వ పాఠశాలల్లో 10వ తరగతి ఫలితాలు..
- కల్లూరు మండలంలో మూతబడిన మూడు ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి పనుల కోసం 10 లక్షలు మంజూరు...
- బడిబాట కార్యక్రమంలో భాగంగా కల్లూరు మండలంలో మూతపడిన పాఠశాలను పునః ప్రారంభించిన జిల్లా కలెక్టర్...



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జూన్ 11 (అక్షరంన్యూస్)

ప్రభుత్వ బడులలో నాణ్యమైన విద్యను అందిస్తున్నామని, ప్రజలు ప్రభుత్వ పాఠశాలలపై నమ్మకం ఉంచి పిల్లలను పంపాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.బుధవారం బడిబాట కార్యక్రమంలో భాగంగా కల్లూరు మండలంలోని ఓబుల్ రావు బంజర గ్రామంలో గతంలో మూతబడిన ప్రాథమిక పాఠశాలను గ్రామ ప్రజలు, తల్లిదండ్రుల సమక్షంలో పండుగ వాతావరణంలో బడి పిల్లలతో కలిసి జిల్లా కలెక్టర్ పునః ప్రారంభించారు.ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూలి ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలను చేర్పించాలని, ప్రైవేట్ కంటే మెరుగ్గా ఇక్కడ విద్య అందిస్తున్నామని అన్నారు. ప్రజలకు నాణ్యమైన విద్య అందించడం తమ బాధ్యతగా ప్రభుత్వం భావిస్తోందని అన్నారు. డబ్బులు చెల్లించినప్పటికీ ప్రైవేటు వ్యవస్థలో నాణ్యమైన విద్య లభించడం లేదని కలెక్టర్ తెలిపారు. సమాజంలో ఉన్నత స్థాయికి ఎదిగేందుకు ప్రతి ఒక్కరికి సమాన అవకాశాలు దక్కాలని, దీనికి విద్య ఒకటే మార్గమని అన్నారు.

ఖమ్మం జిల్లాలో 1500 ప్రభుత్వ పాఠశాలలు ఉన్నాయని, వీటిలో మూతబడిన పాఠశాలలపై ప్రత్యేక శ్రద్ధ వహించి వాటి పునరుద్ధరణకు చర్యలు చేపట్టామని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో కూడా నాణ్యమైన ఆంగ్ల భాష విద్య అందిస్తామని, దీని కోసం అవసరమైన శిక్షణ ఉపాధ్యాయులకు అందించామని అన్నారు. ఈ ప్రభుత్వ పాఠశాలల్లో వారం రోజులలో ప్రహరీ గోడ, టాయిలెట్స్ వంటి మౌళిక సదుపాయాల కల్పన పనులు ప్రారంభిస్తామని తెలిపారు. మన పూర్వీకులు మొత్తం ప్రభుత్వ పాఠశాలల్లో చదివి, గొప్ప స్థాయికి ఎదిగారని తెలిపారు. గత సంవత్సరం 10వ తరగతి ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాలల్లో 96 శాతం ఉత్తీర్ణత ఉంటే, ప్రైవేట్ పాఠశాలల్లో ఆ సంఖ్య కేవలం 91 శాతం అని,





ప్రైవేట్ కంటే మెరుగ్గా ఫలితాలను ప్రభుత్వ పాఠశాలలు సాధిస్తున్నాయని కలెక్టర్ గుర్తుచేశారు. మన దగ్గర నాణ్యమైన, అనుభవం కల్గిన ఉపాధ్యాయులు అందుబాటులో ఉంటారని తెలిపారు.

ఒక సంవత్సరం ప్రభుత్వ పాఠశాలలపై నమ్మకం ఉంచి పిల్లలను పంపాలని, వారిలో స్పష్టమైన మార్పు కనిపించని పక్షంలో మళ్ళీ ప్రైవేట్ కు పంపాలని, ఒకసారి ప్రభుత్వ పాఠశాలలకు అవకాశం కల్పించాలని అన్నారు.

అనంతరం జిల్లా కలెక్టర్ కల్లూరు మండలంలో మూతబడి పునః ప్రారంభించుకున్న పాయాపూర్, లక్ష్మీపురం, ఓబుల్ రావు బంజారా పాఠశాలల రినోవేషన్ కోసం 10 లక్షల రూపాయల చెక్కును కల్లూరు ఆర్డీవోకు అందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పిల్లలకు స్కూల్ యూనిఫామ్, పాఠ్య పుస్తకాలు, పాఠశాలకు స్పోర్ట్స్ మెటీరియల్ పంపిణీ చేశారు.అనంతరం గ్రామంలోని అంగన్వాడీ సెంటర్ ను పరిశీలించారు. అంగన్వాడీ కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్ ఎంత మంది విద్యార్థులు అంగన్వాడీ కి వస్తున్నారు తదితర వివరాలను ఆరా తీశారు. పోషక లోపం ఉన్న విద్యార్థులను గుర్తించి వారికి అవసరమైన పౌష్టికాహారం అందించాలని, పిల్లల ఎదుగుదలపై ప్రత్యేక దృష్టి సారించాలని, అంగన్వాడి కేంద్రంలో ఉన్న పిల్లల ఎత్తు, బరువు, వయసుకు తగ్గట్టు ఉందో లేదో నిరంతరం చెక్ చేసుకోవాలని, అంగన్వాడీకి కావలసిన సౌకర్యాలకు సంబంధించి ప్రతిపాదనలు అందించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్. సత్యనారాయణ, కల్లూరు ఆర్డీఓ ఎల్. రాజేందర్, ఎంపీడీఓ., ఎం.ఈ.ఓ. పి. నివేదిత, సి.డి.పి.ఓ. సి.హెచ్. నిర్మలా జ్యోతి, సూపర్వైజర్ సుజాత, అంగన్వాడీ టీచర్ ఐ.వరలక్ష్మి, పంచాయతీ కార్యదర్శి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల్లో విశ్వాసం పెంపొందించేలా న్యాయబద్ధంగా వ్యాపారం నిర్వహించాలి





- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- కల్తీలేని, నాణ్యమైన ఉత్పత్తులకు కేరాఫ్ గా మహిళా మార్ట్ నిలవాలి..
- ఖమ్మం మహిళా మార్ట్ ను సందర్శించి పిండివంటలను కొనుగోలు చేసిన జిల్లా కలెక్టర్..

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జూన్ 11 (అక్షరంన్యూస్)

ప్రజల్లో విశ్వాసం పెంపొందించేలా న్యాయబద్ధంగా మహిళా సంఘాలు వ్యాపారం నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.బుధవారం ఖమ్మం నగరంలో ఉన్న మహిళా మార్ట్ ను జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సందర్శించారు. మహిళా మార్ట్ నిర్వహణలో మహిళలు ఎదుర్కొన్న అనుభవాలను, ఇంకా ప్రభుత్వ పరంగా ఏమైనా సౌకర్యాలు కావాలని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. వ్యాపారం విస్తరించేందుకు కొత్త, కొత్త ఆలోచనలు, కొనుగోలుదారులకు అవసరమైన ఉత్పత్తులను ఉంచే విధంగా ఏర్పాటు చేస్తూ వారి యొక్క సలహాలను తీసుకోవాలని మహిళా సభ్యులకు కలెక్టర్ సూచించారు.

ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూలి కల్తీలేని నాణ్యమైన పదార్థాలు సరసమైన ధరలకు ఖమ్మం మహిళా మార్ట్ లో లభిస్తాయనే నమ్మకం ప్రజలలో ఏర్పడుతున్నదని, దానిని నిలబెట్టుకోవాలని కలెక్టర్ సూచించారు. మన దగ్గర ప్యాకింగ్ కూడా అద్భుతంగా జరుగుతుందని, ఇదే విధానం కొనసాగించాలని అన్నారు.ఖమ్మం మహిళా మార్ట్ లో ఎటువంటి పదార్థాలు విక్రయించాలో జిల్లా మహిళా సమాఖ్యలో చర్చించుకొని మీరు మాత్రమే నిర్ణయించాలని అన్నారు. ఒక ర్యాక్ లో మహిళా సంఘాలు తయారు చేసే పదార్థాలను ప్రత్యేకంగా పెట్టాలని అన్నారు.

ఖమ్మం మహిళా మార్ట్ నుంచి వచ్చే లాభాలతో వ్యాపార విస్తరణకు ప్రణాళికలు తయారు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. అనారోగ్యం కల్గించే పదార్థాలు మన మహిళా మార్ట్ లో అమ్మడానికి వీలు లేదని, విస్తరాకులు సన్న రకమైన ప్లాస్టిక్ లేనివి విక్రయించాలని అన్నారు.

మహిళలపై అపారమైన నమ్మకంతో అవకాశం కల్పించామని అన్నారు. ఖమ్మం మహిళా మార్ట్ లో స్టాక్ ఎంట్రీ, ఇతర పనులు చేసేందుకు రెండు కంప్యూటర్, ప్రింటర్ లతో ఏర్పాటు చేయాలని, అవసరమైన సామాగ్రిని కలెక్టరేట్ నుంచి అందిస్తామని అన్నారు. బ్యాగ్ డిపాజిట్, పాదరక్షలు కోసం మహిళా ప్రాంగణం బయట ఒక ర్యాక్ ఏర్పాటు చేసుకోవాలని అన్నారు.

ఖమ్మం మహిళా మార్ట్ ద్వారా ఇతర లోగో పదార్థాలు అమ్మవద్దని అన్నారు. ఖమ్మం మహిళా మార్ట్ కు మరింత మంచి పేరు తీసుకొని రావాలని అన్నారు. ఖమ్మం మహిళా మార్ట్ లో ప్లాస్టిక్ కవర్లు కాకుండా క్లాత్ బ్యాగ్స్ వాడాలని అన్నారు. అనంతరం ఖమ్మం మహిళా మార్ట్ లో కొన్ని పదార్థాలు, పిండి వంటలను కొనుగోలు చేసి కలెక్టర్ ఫోన్ పే ద్వారా బిల్ చెల్లించారు.ఈ కార్యక్రమంలో ఏపీఎం, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అమాయక ఆదివాసీలపై యుద్ధం ప్రకటించిన మోడీ, షా

- రాజ్యాగాన్ని ఉల్లంగిస్తున్న కేంద్రం చర్యలని ఎండగట్టాలి.
- 'ఆపరేషన్ కగార్' ముమ్మాటికీ రాజ్యంగ ఉల్లంగనే.
- హత్యాకాండను నిలిపివేసి తక్షణమే శాంతి చర్చలు జరపాలి.
- వామపక్ష, విపక్షాల సదస్సులో నేతలు.



భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / జూన్ 11/అక్షరం న్యూస్ - : మధ్యభారతంలోని అమాయక ఆదివాసీ గిరిజనులపై ప్రధాని మోడీ, హెూమ్ మంత్రి అమిత్ షా యుద్ధం ప్రకటించి హత్యాకాండకు పాల్పడుతోందని, ఈ చర్యలను దేశ ప్రజలు ముక్తకంఠంతో కండించాలని సిపిఐ భద్రాద్రి జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, న్యూ డిమోక్రసీ రాష్ట్ర నాయకులు ఆవునూరి మధు, సీపీఎం జిల్లా నాయకులు రేపాకుల శ్రీనివాస్, టీ జే ఎస్ జిల్లా నాయకులూ మల్లెల రామనాధం, మాస్ లైన్ జిల్లా నాయకులు జాటోత్ కృష్ణ, కాంగ్రెస్ నాయకులు గౌస్ పాషా, బిఆర్ఎస్ జిల్లా నాయకులు అనుదీప్, బిఎస్పి జిల్లా నాయకులు కురుమళ్ల శంకర్, టిపిఎఫ్ జిల్లా నాయకులు ప్రశాంత్ పిలుపునిచ్చారు. మంగళవారం 'శేషగిరిభవన్'లో జరిగిన వామపక్ష, విపక్షాల ఆధ్వర్యంలో జరిగిన సదస్సులో నాయకులు మాట్లాడారు. భారత రాజ్యాంగాన్ని, ఆదివాసీ చట్టాలను కేంద్రప్రభుత్వం ఉల్లంగించి 'ఆపరేషన్ కగార్'పేరుతో దుర్మార్గపు చర్యలకు పాల్పడుతోందని, అమాయక ఆదివాసీ బిడ్డలను పొట్టనపెట్టుకుంటోందని ఆరోపించారు. దేశ రక్షణకోసం సరిహద్దుల్లో ఉంచాల్సిన సైనికులను ప్రజలకోసం పోరాడుతున్న మావోఇస్టులపైకి ఉసిగొల్పుతూ హత్యలకు ప్రేరేపిస్తోందని విమర్శించారు. 2026 నాటికి మావోయిస్టులను లేకుండా చేస్తామని అమిత్ షా ప్రకటించడాన్ని దేశ ప్రజలు కోరుకోవడం లేదని, పేదరిక నిర్మూలన, పూర్తి స్థాయిలో విద్య, వైద్యం, ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పిస్తామని బాధ్యతగా కేంద్ర పాలకులు ప్రకటిస్తే ప్రజలు స్వాగతిస్తారని అన్నారు. అటవీ ప్రాంతంలో ఖనిజ సంపదకు కాపలాదారులుగా ఉన్న గిరిజనులను, మావోయిస్టులను మట్టిబెట్టి కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టే కుట్రలో భాగంగానే 'ఆపరేషన్ కగార్'కు కేంద్రం తెరలేపిందని ఆరోపించారు. తక్షణమే 'ఆపరేషన్ కగార్' పేరుతో జరుపుతున్న హత్యాకాండకు స్వస్తి చెప్పి శాంతి చర్చలను కేంద్రం ముందుకు రావాలని డిమాండ్ చేశారు. గౌని నాగేశ్వరరావు, కంచర్ల జమలయ్య అధ్యక్షతన జరిగిన సదస్సులో నాయకులు చంద్రగిరి శ్రీనివాసరావు, వాసిరెడ్డి మురళి, వంగ వెంకట్, భూక్యా శ్రీనివాస్, కె రత్నకుమారి, ఫహీమ్, కె ఉమర్, కల్తీ వెంకటేశ్వర్లు, సతీష్, గోపాల్ రావు, దేవదానం, భూక్యా రమేష్, కృష్ణయ్య, సంజీవ్, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

# మరణించిన గొర్రెలకు వేగవంతంగా పరిహారం అందిస్తాం

- రాష్ట్ర ఎస్సీ , ఎస్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్
- ధర్మారం మండలంలో పర్యటించిన రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి



పెద్దపల్లి ప్రతినిధి జూన్ -11 అక్షరం న్యూస్

ప్రమాదంలో మరణించిన గొర్రెల కు వేగవంతంగా పరిహారం అందేలా కృషి చేస్తామని లిరాష్ట్ర ఎస్సీ , ఎస్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్లి అన్నారు.

బుధవారం రాత్రి ధర్మారం మండలంలో రాష్ట్ర ఎస్సీ ఎస్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష తో కలిసి పర్యటించారు. ధర్మారం మండలం చామనపల్లి గ్రామంలో నిన్న విద్యుత్ ప్రమాదవశాత్తు 8 మంది గొర్రెల యజమానులకు చెందిన 58 గొర్రెలు చనిపోయిన సంఘటన తెలుసుకున్న మంత్రి సంబంధిత రైతులను, వారి కుటుంబాలను పరామర్శించారు. ప్రతి గొర్రె కు 7000 రూపాయల చొప్పున విద్యుత్ శాఖ నుంచి పరిహారం వేగవంతంగా అందేలా చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు.

సంబంధించిన శాఖ వారితో మంత్రి, కలెక్టర్ మాట్లాడి సంబంధిత గొర్రెల యజమానులకు పరిహారం వేగవంతంగా అందేలా ఆదేశాలు జారీ చేశారు.

అనంతరం ధర్మారం మార్కెట్ యార్డులో ఇటీవల మరణించిన హమాలీ కుటుంబానికి జిల్లా కలెక్టరేట్ నుంచి 2 లక్షల రూపాయలు, సంబంధిత వ్యవసాయ సహకార సొసైటీ నుంచి 3 లక్షలు మొత్తం 5 లక్షలు విలువగల చెక్కులను మంత్రి, కలెక్టర్ అందించారు. ఈ పర్యటనలో మంత్రివెంట ఏం సి చైర్మన్ రూప్లా నాయక్, పాక్స్ చైర్మెన్ బలరాం రెడ్డి , డి సి ఓ శ్రీ మాల, డీఎంవో ప్రవీణ్ రెడ్డి, ట్రాన్స్కో ఎస్సీ మాధవరావు, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి శంకర్, సంబంధిత అధికారులు ప్రజాప్రతినిధులు ,తదితరులు పాల్గొన్నారు.

## భూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ సదస్సులు

**తహసిల్దార్: ప్రేమ్ కుమార్**



కామారెడ్డిజిల్లా/ ఎల్లారెడ్డి/ జూన్ 11/ అక్షరంన్యూస్: రైతులభూసమస్యల పరి ష్కారానికి భూభారతి సదస్సులు నిర్వహి స్తున్నట్లు తహసిల్దార్ ప్రేమ్ కుమార్ తెలి పారు బుధవారం మండల కేంద్రంలోని మీ సానిపల్లి గ్రామంలో నిర్వహించిన భూభార తి సదస్సులో ఆయన రైతులనుండి దర ఖాస్తులను స్వీకరించారు భూ సమస్యల ప రిష్కారానికి భూభారతి రెవెన్యూ సదస్సు లు ఎంతగానో దోహదపడతాయని రైతు లు దీనిని సద్వినియోగం చేసుకొని తమ భూ సమస్యలను పరిష్కరించుకోవాలని సూచించారు కార్యక్రమంలో తహసిల్దార్ ప్రేమ్ కుమార్ సిబ్బంది శ్రీకాంత్ మణిదీప్ రెడ్డి రాజు లావణ్య తదితరులు రైతులు పాల్గొన్నారు

## ఆపద మిత్రలకు విపత్తులు ఎదుర్కోవడంపై శిక్షణ



ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ జూన్ 11 (అక్షరంన్యూస్)

ఆపద మిత్రలకు విపత్తులు ఎదుర్కోవడంపై జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఆదేశాల మేరకు బుధవారం జెడ్పీ సమావేశ మందిరంలో ఎన్.డి.ఆర్.ఎఫ్. సభ్యులు ఆర్. మాధిలేటి ఆధ్వర్యంలో శిక్షణ అందించడం జరిగింది.ఈ శిక్షణ కార్యక్రమంలో విపత్తులు సంభవించినప్పుడు ఎలా ఎదుర్కోవాలి అనే అంశంపై అవగాహన కల్పించారు. వరదలు, అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు అందుబాటులో ఉన్న వనరులతో ఏ విధంగా బయటపడవచ్చు, సిపిఆర్ ఎలా చేయాలి, దాని ప్రాముఖ్యత వంటి అంశాలను పూర్తిస్థాయిలో వివరించారు. ఆపద మిత్రలు, గ్రామీణ అభివృద్ధి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## టూ వీలర్ పై బడి బాట ప్రచార కార్యక్రమం

**ప్రత్యేకంగా అభినందించిన జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**




ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ కల్లూరు, జూన్ 11 (అక్షరంన్యూస్)

టూ వీలర్ వాహనంపై బడిబాట కార్యక్రమాన్ని వివరిస్తూ ప్రచారం చేస్తున్న కల్లూరు మండలం చెన్నూరు గ్రామ ఎంపిపిఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి. సుధాకర్ ను జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ప్రత్యేకంగా అభినందించారు.

బుధవారం కల్లూరు మండలం ఓబుల్ రావు బంజర గ్రామంలో పర్యటించి మూతబడిన ప్రాథమిక పాఠశాలను జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ పునః ప్రారంభించి తిరిగి వస్తున్న క్రమంలో రోడ్డుపై టూ వీలర్ వాహనం ద్వారా ప్రచారం నిర్వహిస్తున్న ప్రైమరీ స్కూల్ ప్రధానోపాధ్యాయుడిని గమనించారు.

ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూలి అమ్మ ఒడి ప్రభుత్వ బడి, మీ పిల్లలను మీ ఊరి ప్రభుత్వ బడి లోనే చేర్పించండి అనే మంచి నినాదంతో వినూత్న రీతిలో బడి బాట కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఎక్కువ మంది పిల్లలు చేరేలా చూడాలని కలెక్టర్ సూచించారు.

## పని ప్రదేశాల్లో మహిళలపై లైంగిక వేధింపుల నిరోధక చట్టంపై అవగాహనకు రూపొందించిన గోడప్రతిని ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్




ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జూన్ 11 (అక్షరంన్యూస్)


మహిళా సాధికారత కేంద్రం ఖమ్మం జిల్లా అధ్వా పని ప్రదేశాల్లో మహిళలపై లైంగిక వేదింపుల నిరోధక చట్టం పై అవగాహనకు రూపొందించిన గోడ ప్రతులు, కరపత్రాలను బుధవారం కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, ఆదనపు కలెక్టర్ లు డా. పి. శ్రీజ, పి. శ్రీనివాసరెడ్డి లతో కలిసి అవిష్కరించారు. కలెక్టరేట్, ప్రభుత్వ కార్యాలయాలలో మహిళా రక్షణ కోసం ఏర్పాటు చేసే ఫిర్యాదుల స్వీకరణ పెట్టెలను కలెక్టర్ పరిశీలించారు. మహిళాల భద్రత కోసం లైంగిక వేదింపుల చట్టం %ూూాఎ(ాతీవజవత్ఱశీఅ ాట వావఇఝుశ్రీ ఝుతీఝంంఎవత్%) యాక్ట్ మహిళలు పనిచేసే ప్రదేశంలో మగవారు అనుచితంగా ప్రవర్తించడం, లైంగిక దాడులు, అవాంచనీయ, అసాంఘిక ప్రవర్తన ద్వారా వేధించిన వారి పట్ల ఈ చట్టం వర్తిస్తుందని కలెక్టర్ తెలిపారు. మహిళల ఫిర్యాదుల కోసం కలెక్టరేట్ గ్రౌండ్, ఫస్ట్, సెకండ్ ఫ్లోర్లలోని టాయిలెట్ల వద్ద ఫిర్యాదు స్వీకరణ పెట్టెలను ఏర్పాటు చేస్తున్నట్లు కలెక్టర్ అన్నారు. హెల్ప్ లైన్ 181 నెంబర్ ఉపయోగించుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బాలల పరిరక్షణ కమిటీ చైర్ పర్సన్ భారత రాణి, జిల్లా సంక్షేమ అధికారి రాంగోపాల్ రెడ్డి, జిల్లా బాలల సంరక్షణ అధికారిణి విష్ణు చందన, సంబంధిత అధికారులు, తదితరులు ఉన్నారు.

## ఘనంగా జన్మదిన వేడుకలు



కామారెడ్డి జిల్లా/ ఎల్లారెడ్డి/ జూన్ 11/ అక్షరంన్యూస్: కామారెడ్డి జిల్లా రేషన్ డీల ర్ల అధ్యక్షుడు నాగం సురేందర్ జన్మదిన వే డుకలు ఘనంగా నిర్వహించారు బుధవా రం ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోని మాజీ ఎ మ్మెల్యే జాజాల సురేందర్ ఫామ్ హౌస్ లో బిఆర్ఎస్ నాయకుల ఆధ్వర్యంలో వేడుక ల్లో భాగంగా కేక్ కట్ చేసిన అనంతరం ఆ యనకు శాలువా కప్పి పూలమాలవేసి జ న్మదిన శుభాకాంక్షలు తెలిపారు కార్యక్ర మంలో బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు ఆది మూలం సతీష్ కుమార్ మాజీ మున్సిపల్ కౌన్సిలర్ సాయిలు శ్రవణ్ కుమార్ (రాజు) అరవింద్ గౌడ్ పృథ్వీరాజ్ బర్కతుల్లా ఖాన్ సిద్ధిరాములు సందీప్ కాశిరాం తదితరులు పాల్గొన్నారు.

## స్వాగతిస్తున్నాయి కాగితపు చప్పుళ్లు కరతాలపు ధ్వనులై మరో కలాము కావాలని..



స్వాగతిస్తున్నాయి కాగితపు చప్పుళ్లు కరతాలపు ధ్వనులై మరో కలాము కావాలని

తెరుచుకున్నాయి తరగతి గదులు, ఎదురు చూస్తున్నాయి విధ్యార్థులకై బడులు వడి వేగముతో రా విలువైన విద్యను నేర్వా

అస్తమించెను కదరా భానుడి భగ-భగలు దిగులు విడిచి రాలేవ పరితపించే గురువుల కొరకు

కలము పట్టుకొని ఋషి లా కదిలి రా నీ చేతి రాతలు విశ్వమునకు విభూది గీతలగును

నీ భవిష్యత్తు ఉన్నతికై ఉత్సాహంతో విద్యను అభ్యసించుటకు రా, జ్ఞ్యానాన్ని పంచే వివేకుడివై వెలిగెదవు.

నీ మాటల్లో మాటై నీ గుండే మాటున దాగున్న కష్టాలు తొలిచే పుస్తకపు పురుగులు ఉండే చోటు బడి

నీ చీకట్లలో వెలుగులు నాట సుద్దముక్కలు పట్టి, గురువులు నిట్టూర్చే హలము పట్టిన కర్షకులై

దిగులు వదిలి వేగముగా రా దిక్కులు ప్రజ్వలించును నీ కీర్తిని

ఇవి పాఠశాలలే కావు నిన్ను నువ్వు మార్చుకునే ప్రయోగశాలలు.

**రచయిత బీరుకూరి శివకుమార్ హిందీ అధ్యాపకులు, రుక్మాపూర్ సాంఘిక సంక్షేమ గురుకుల సైనిక పాఠశాల**

## ఎమ్మెల్యే మదన్ మోహన్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలోకి భారీ చేరికలు



కామారెడ్డిజిల్లా/ఎల్లారెడ్డి/ జూన్ 11/ అక్షరంన్యూస్:ఎల్లారెడ్డి నియోజకవర్గం లింగంపేటమండలంలోనివివిధగ్రామాలకు చెం దిన వివిధ పార్టీల నాయకులు బుధవారం భారీ సంఖ్యలో ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరా రు ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి సాధారంగా పా ర్టీలోకి ఆహ్వానించారు నూతనంగా కాంగ్రెస్ పార్టీలోచేరినవారిలోకొండాపూర్ గ్రామ మా జీ ఉపసర్పంచ్ బుర్ర సందీప్ గౌడ్ కొండా పూర్ గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు బ ట్టుసాయిలు కొండాపూర్ గ్రామ బిజెపి పార్టీ అధ్యక్షుడు కుమ్మరి రవీందర్ కంచు మహ ల్ గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ఇగ్గడి అశోక్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు బట్టు సంతోష్ దయ్యాల గంగారం తదితరులు ఉన్నారుఈ సందర్భంగా వారు మాట్లాడు తూ ఎల్లారెడ్డి నియోజకవర్గంలో గత పాల కులు 20 సంవత్సరాలుగా చెయ్యని అభి వృద్ధిని ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు గె లిచిన18 నెలలోచేసిచూపించారని అన్నా రు3500 ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసి గతంలోఎన్నడు లేని విధంగా 50 కోట్ల నిధులతో గ్రామాల్లో సీసీ రోడ్ల నిర్మాణం చే పట్టారని తెలిపారు ప్రతి గ్రామంలో బోర్లు వేసి త్రాగు నీటి సమస్యను తీర్చారని ము ఖ్యంగా లింగంపేట మండలంలో భూభార తి చట్టం పైలెట్ ప్రాజెక్ట్ తీసుకుని వచ్చి రై తుల భూసమస్యలు తీరుస్తున్నారని అ న్నారు ఎమ్మెల్యే మదన్ మోహన్ చేస్తున్న అభివృద్ధికిఆకర్షితులై బిఆర్ఎస్ బీజేపీ పా ర్టీలకు రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలోకి చేరినట్లు వారు తెలిపారు

## సైబర్ నేరాలు షీటీం రోడ్డుభద్రత నియ మాలపట్ల అవాహన కార్యక్రమం..




కామారెడ్డిజిల్లా/ ఎల్లారెడ్డి/ జోన్ 11/ అక్షరంన్యూస్: జిల్లాఎస్పీ యంరాజేష్ చం ద్ర ఆదేశాల మేరకు బుధవారం ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోని బస్ స్టాండ్ నందు పోలీ సులు కళాబృందంచే ప్రజలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు కార్యక్రమం లోభాగంగా ఇంటికి తాళం వేసి ఊరెళ్ళిన ప్పుడు నగలు డబ్బులు ఇంటి తాళంచెవి తమ వెంట తీసుకువెళ్లాలని అలాగే దొంగ తనాలను నివారించుటకు సీసీ కెమెరాలు బిగించుకోవాలనిసోషల్ మీడియా నందు జాగ్రత్తగా ఉండాలని సూచించారు సైబర్ నేరగాళ్లకు మనవ్యక్తిగత వివరాలు తెలుప కూడదనిమన ఫోన్ కి వచ్చిన ఓటీపీని అపరిచితులతో షేర్ చేయకూడదని,నేరాల పట్ల టోల్ ఫ్రీ నెంబర్ 1930కు కాల్ చేసి తె లపాలని సూచించారు మహిళల పట్ల ఎవ రైనా ఆకాతాయిలు అసభ్యకరంగా ప్రవర్తి స్తే వెంటనే షీ టీం సభ్యులకు తెలుపాలని టోల్ ఫ్రీ నెంబర్ 8712686094ను సద్విని యోగం చేసుకోవాలని సూచించారు కార్య క్రమంలో పిఎస్ సిబ్బంది భరోసా టీంషీ టీం సభ్యులు కళాబృందం సభ్యులు తదితరు లు పాల్గొన్నారు

## పెట్రోల్ బంక్ ప్రారంభం



కామారెడ్డిజిల్లా/ ఎల్లారెడ్డి/ జూన్ 11/ అక్షరంన్యూస్:ఎల్లారెడ్డి మున్సిపల్ పరిధి 5వ వార్డ్ గండిమాసానిపేట్ లోని జీవదాన్ హైస్కూల్ వద్ద నూతనంగా ఏర్పాటు చేసి న సహస్ర పెట్రోల్ బంకును బుధవారం మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ రజిత వెంకట్రామి రెడ్డి మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ స్థానిక ప్రజా ప్రతినిధుల తో కలిసి ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వినియోగదారులకు నాణ్యమైన డీజిల్ పెట్రోల్ అందించాలని నిర్వాహకులకు సూచించారు కార్యక్రమం లో పెట్రోల్ బంక్ యజమాని శ్రీనివాస్ నా యక్ మాజీ జెడ్పిటిసి సామెల్ శ్రీనివాస్ రె డ్డి విద్యాసాగర్ సంజీవ్ రెడ్డి శ్రీనివాసరెడ్డి సాయిలు ఈశ్వర్ గౌడ్ తదితరులు పాల్గొ న్నారు.

## భూభారతి చట్టం అమలుతో ప్రజల భూసమస్యలు దూరం

**- తహశీల్దార్ బి బాలకిషన్**



మహబూబాబాద్ జిల్లా/ గంగారం/ జూన్ 11(అక్షరం న్యూస్) గంగారం మండలం లోని నూతన భూ భారతి చట్టం అమలుతో ప్రజలు భూ సమస్యలు దూరమవుతాయని గంగారం తహశీల్దార్ బాలకిషన్ అన్నారు బుధవారం గంగారం మండలం పెద్ద ఎల్లాపూరం జంగాల పల్లి గ్రామాల్లో తహశీల్దార్ బాలకిషన్ రెవెన్యూ సిబ్బంది ఆధ్వర్యంలో భూ భారతి రెవెన్యూ సదస్సు నిర్వహించారు రైతుల నుండి 105 దారఖాస్తు లు స్వీకరించారు ఈసందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ భూ భారతి చట్టం తో రైతులకు కలిగే ప్రయోజనాలు తెలుసుకోవాలన్నారు భూ సమస్యల రైతులు దరఖాస్తు చేసుకోవాలన్నారు ఈకార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## 17న వాహనాలకు వేలం

ఎక్సైజ్ సిఐ: ముహమ్మద్ షాకీర్ అహ్మద్



కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/జూన్11/అక్షరంన్యూస్: ఈనెల17న నిర్బంధంలో ఉన్న వాహనాలకు సంబంధించి బహిరంగ వేలం నిర్వహిస్తున్నట్లు ఎక్సైజ్ సిఐ మొహమ్మద్ షాకీర్ అహ్మద్ తెలిపారు డిప్యూటీ కమిష నర్ జిల్లాప్రొహిబిషన్ ఎక్సైజ్ అధికారి ఆదే శాల మేరకు వివిధ కేసులలో పట్టుబడిన టువంటి ఒక వాగనర్ కారు ఒక గ్లామర్ మోటార్ సైకిల్ వేలం నిర్వహిస్తున్నట్లు ఆ యన పేర్కొన్నారు ఉదయం 11 గంటలకు ఎక్సైజ్ కార్యాలయంలో వేలం ప్రారంభమవుతుందని ఆసక్తి గలవారు డిపాజిట్ చె ల్లించి వేలంపాటలో పాల్గొనాలని సూచించారు మరిన్ని వివరాలకు ఎక్సైజ్ కార్యాల యం నందు సంప్రదించవచ్చని ఒక ప్రకట నలో తెలిపారు

## స్వచ్ఛ కాలనీలుగా తీర్చిదిదెందుకు ప్రజలు సహకరించాలి.

**మున్సిపల్ కమిషనర్ మమ్మద్ నియాజ్.**




సుల్తానాబాద్, (పెద్దపల్లి జిల్లా), జూన్ 11, అక్షరం న్యూస్.

మున్సిపల్ పరిధిలోని ప్రతి కాలనీలు స్వచ్ఛ కాలనీలుగా తీర్చిదిద్దేందుకు ప్రజలు సహకరించాలని సుల్తానాబాద్ మున్సిపల్ కమీషనర్ మమ్మద్ నియాజ్ కోరారు. బుధవారం మున్సిపల్ పరిధిలోని మొదటి వార్డు సుగులాంపల్లి శ్రీరాములపల్లి లో 100 రోజుల ప్రణాళికలో భాగంగా సానిటేషన్, మిషన్ భగీరథ మంచినీటిని పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, స్వచ్ఛత పై తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ప్రజలందరూ కాలనీలను పరిశుభ్రంగా చూసుకుంటే ఎలాంటి రుగ్మతలు దరి చేరవని తద్వారా ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని వివరించారు. నిత్యం కాలనీలకు వచ్చే మున్సిపల్ చెత్త సేకరణ వాహనాలకు విధిగా తడి, పొడి చెత్తను అందించాలని రోడ్లపై మురుగు కాలువలలో వేయవద్దని సూచించారు. అనంతరం మున్సిపల్ కార్మిక సిబ్బంది చేస్తున్న శానిటేషన్ పనులను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో మేనేజర్ అలిమొద్దీన్,ఏ.ఇ. రాజ్ కుమార్,సంబంధిత వార్డ్ ఆఫీసర్లు, ఆర్పీలు, మంచినీటి సరఫరా సిబ్బంది, శానిటేషన్ సిబ్బందితో పాటు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## పేద ప్రజల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ ధ్యేయం..

**కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి మామిడి అనిల్ కుమార్**



కరీంనగర్, తిమ్మాపూర్ జూన్ 11 (అక్షరం న్యూస్)

తిమ్మాపూర్ మండలం గొల్లపల్లి గ్రామంలో ఇందిరమ్మ పథకం ద్వారా మంజూరైన ఇండ్ల నిర్మాణాలకు మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి మామిడి అనిల్ కుమార్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు వేల్పుల మధు, ఆధ్వర్యంలో భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుపేదలను దృష్టిలో పెట్టుకొని ఇండ్ల నిర్మాణాలకు మహిళా సంఘాల ద్వారా రుణ సౌకర్యం అందించడంతో పాటు,10 ట్రిప్పుల ఇసుకను ఉచితంగా అందిస్తుందని, లబ్ధిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని త్వరగా ఇండ్ల నిర్మాణాలను పూర్తి చేసుకోవాలని లబ్ధిదారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో బూత్ అధ్యక్షులు మల్లెత్తుల తిరుపతి, మండల ప్రధాన కార్యదర్శి జంగా రామకృష్ణారెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు నీలం ఆదిరెడ్డి, సాయిల్ల రజినీకాంత్, చిగుర్ల రవి తదితరులు పాల్గొన్నారు.

## సిరిసిల్ల శాంతినగర్ లో ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ

**-పాల్గొన్న కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి వెంగళ అశోక్**



రాజన్న సిరిసిల్ల/ జిల్లా స్టాపర్/ జూన్ 11 (అక్షరం న్యూస్)బీ సిరిసిల్ల పట్టణం 14 వ వార్డులోని శాంతినగర్ లో కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి వెంగళ అశోక్ భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో వెంగళ అశోక్ తో పాటు వెంగళ లక్ష్మీ నరసయ్య ఇందిరమ్మ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## బొంపల్లి శ్రీ రంగనాధస్వామి వారి ఆలయంలో ప్రత్యేక పూజలు

**హాజరైన ఎమ్మెల్యే విజయరమణా రావు**



పెద్దపల్లి రూరల్ జూన్ 11 అక్షరం న్యూస్

పెద్దపల్లి మండలం బొంపల్లి గ్రామంలో శ్రీ. భూగోదా సమేత శ్రీ. రంగనాధస్వామి వారి బ్రహ్మోత్సవాల సందర్భంగా స్థానిక నాయకులతో ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన పెద్దపల్లి శాసనసభ్యులు శ్రీ. చింతకుంట విజయరమణా రావు గారు...అనంతరం ఆలయ అర్చకులు ఎమ్మెల్యే విజయరమణ రావు ను వేద మంత్రాల సాక్షిగా ఆశీర్వదించి ఘనంగా సన్మానించారు. ముందుగా బొంపల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎమ్మెల్యే కు శాలువాలతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, యూత్ కాంగ్రెస్ నాయకులు, గ్రామస్తులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టిపిసి పునరావాస గ్రామం నర్రా శాలపల్లి లో క్యాన్సర్ నిర్ధారణ శిబిరం



జ్యోతి నగర్ ఎన్టిపిసి జూన్ 11 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్ ఎన్టిపిసి సిఎస్ఆర్ కార్యక్రమంలో భాగంగా పునరావాస గ్రామమైన నరాషాలపల్లిలో బుధవారం ఓరల్ క్యాన్సర్ నిర్ధారణ శిబిరం జరిగింది రోహిత్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో హైదరాబాద్ కు చెందిన క్యాన్సర్ ఆంకాలజి డాక్టర్లు పాల్గొన్నారు. సుమారు 211 మంది గ్రామస్తులు టెస్టులు చేయించుకున్నారు. గ్రామస్తులు మంచి సేకరించిన రక్తం తదితర నమూనాలను హైదరాబాద్ లాబీల్లో పరీక్షించి ఫలితాలు వెల్లడిస్తామని ఫౌండేషన్ నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు ఈదునూరి రవి సిర బోయిన శంకర్ ఎండి అబ్దుల్లా కుంట భాగ్య గట్టయ్య తదితరులు పాల్గొన్నారు.

## మండలంలోకొనసాగుతున్న రెవెన్యూ సదస్సులు



జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్) జూన్ 11: భూ సమస్యల పరిష్కారం కోసం నిర్వహిస్తున్న భూ భారతి రెవెన్యూ సదస్సులు మ%శీ%డలంలోని మేకలగట్టు. శ్రీమన్నారయణపురం గ్రామాలలో బుధవారం జరిగాయి. రెండు గ్రామాలలో భూ సమస్యలకు సం బంధించిన 135 దరఖాస్తులు వచ్చాయి. కార్యక్రమంలో తహసీల్దార్ మోహ్సిన్, డిప్యూటీ తహసీల్దార్ శంకర్. ఆర్ ఐ లు రవిందర్.శరత్, శ్రీనివాస్, సర్వేయర్ సరేష్, మల్లేష్, శారద. అనిత పాల్గొన్నారు

## వెల్ది మోడల్ స్కూల్ ఆప్లైన్ అడ్మిషన్లు ప్రారంభం




జనగామ జిల్లా/రఘునాదపల్లి/( అక్షరం న్యూస్ )జూన్ 11: మండలంలోని వెల్ది మోడల్ స్కూల్లో అరవ తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు అడ్మిషన్ల కోసం నేరుగా విద్యార్థుల నుండి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ప్రిన్సిపాల్ పాలకుర్తి శ్రీధర్ తెలిపారు. ఆశ్వరావుపల్లి గ్రామంలో బుదవారం బడి బాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ శ్రీధర్ మాట్లాడుతూ అడ్మిషన్ కోరు కునే విద్యార్థులు పాఠశాలలో అబించే అన్లైన్ ఫారం నింపి ఈ నెల 19వ తేది లోపు దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో మోడల్ స్కూల్ ఉపాధ్యాయులు కండగట్ల గణేష్,మల్లం శ్రీధర్. కట్టా రాజు తదితరులు పాల్గొన్నారు.

## విజ్ఞాన వసుంధర మండలి పురస్కారం అందుకున్న బిల్ల శ్రీదేవి





జ్యోతి నగర్ ఎన్టిపిసి జూన్ 11 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్ వసుంధర విజ్ఞానమండలి 30వ వార్షికోత్సవ సందర్భంగా హైదరాబాదులో జరిగిన కార్యక్రమంలో అన్నపూర్ణ కాలనీకి చెందిన బిల్ల శ్రీదేవి సరిత లక్ష్మీ వెంకటరమణ ఉత్తమ సేవ పురస్కారాలు అందుకున్నారు. మంగళవారం రాత్రి హైదరాబాద్ రవీంద్రభారతిలో జరిగిన ఈ కార్యక్రమంలో పలు సేవా కార్యక్రమాల కింద ఎంపికైన వారికి మెమొంటోళ్లు అందజేసి శాలువాలతో సత్కరించారు గోదావరిఖనికి చెందిన సామాజిక కార్యకర్త దేవి లక్ష్మీనరసయ్యకు జీవన సాఫల్య పురస్కారం అందుకున్నారు. ఈ కార్యక్రమంలో సీతారామ సేవాసమితి అధ్యక్షురాలు గోలివాడ చంద్రకళ తదితరులు పాల్గొన్నారు

## చలో హైదరాబాద్ జయప్రదం చేయాలి.



జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్)జూన్ 11: రజకులతో పాటు నాయి బ్రాహ్మణులకు సంబంధించిన ఉచిత విద్యుత్తు బకాయిలను రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 17న ఛలో హైదరాబాద్ కార్యక్రమంలో భాగంగా ఇందిరా పార్కు వద్ద జరిగే ధర్నాను జయప్రదం చేయాలని కోరుతూ ముద్రించిన కరపత్రాలను మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం ముందు రజక వృత్తి దారులు, నాయి బ్రాహ్మణ సంఘం నాయకులు బుధవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో రజక వృత్తిదారు ల సంఘం నాయకులు మరికుక్కల సారయ్య, యాదగిరి, దశరద, సోమనాదం, ఉమేష్, నాగరాజు నాయి బ్రాహ్మణ సంవ నాయకులు కల్పగురి ప్రభాకర్, నరేష్, ప్రవీణ్, శివయ్య, రాములు తదితరులు పాల్గొన్నారు

## మంత్రుల పర్యటనను విజయవంతం చేయండి

- మంత్రుల బృంద కార్యక్రమాల ఏర్పాట్లు సర్వం సిద్ధం..
- ఈనెల 13న పెద్దపల్లికి పలు మంత్రుల రాక.
- నిరుపేదల సొంతింటి కల నెరవేరబోతుంది..
- పెద్దపల్లి ఎమ్మెల్యే శ్రీ. చింతకుంట విజయరమణ రావు



పెద్దపల్లి టౌన్ జూన్ 11 అక్షరం న్యూస్

పెద్దపల్లి నియోజకవర్గంలో ఈ నెల 13 న నాలుగు పోలీస్ స్టేషన్లు మరియు పెద్దపల్లి పట్టణంలోని చందపల్లి ప్రాంతంలో ఉన్న గృహ సముదాయాల ప్రారంభోత్సవానికి మంత్రులు దుద్దిల్ల శ్రీధర్ బాబు గారు మరియు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గార్లు విచ్చేస్తున్న సందర్భంగా సభ కార్యక్రమ ఏర్పాట్లను స్థానిక మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్తో మరియు స్థానిక నాయకులతో కలిసి పరిశీలించి, పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు పలు సూచనలు చేశారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్, విద్యుత్ శాఖ అధికారులు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ దేశాలు భారత్ వైపు చూచేలా చేసిన ప్రధాని మోదీ

- రైతుల ఖాతాల్లో కిసాన్ సమ్మాన్ నిధి..
- 81కోట్ల మందికి ఉచితంగా సన్నబియ్యం..
- ఆపరేషన్ సింధూరుతో శక్తివంతదేశంగా అవతరణ..
- పాకిస్తానులోకి చొరబడి దాడిచేసిన ఆర్మీ..
- బిజెపిని విమర్శించే అర్హత కాంగ్రెసుకు లేదు..
- సిర్పూరు బిజెపి ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు..



పెద్దపల్లి ప్రతినిధి, జూన్11: అక్షరం న్యూస్

భారతదేశ ప్రధానిగా నరేంద్ర మోడీ అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తున్నారని ఇప్పుడు భారతదేశ వైపు ప్రపంచ దేశాలు చూసే విధంగా మోడీ ప్రభుత్వం పనిచేస్తుందని సిర్పూర్ కాగజ్నగర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు పేర్కొన్నారు.

ప్రధాని నరేంద్రమోదీ బటన్ నొక్కితే రైతుల ఖాతాల్లో నగదు పడతాయని, తెలాంగాణా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బటన్ నొక్కితే రైతుల ఖాతాలు ఖాళీ అవుతాయని సిర్పూర్ కాగజ్ నగర్ బిజెపి ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు ఎద్దేవా చేశారు. నరేంద్రమోదీ 11యేళ్ళ పాలన పూర్తయిన సందర్భంగా దేశవ్యాప్తంగా 70రోజుల పాటు వికసిత్ భారత్ పేరున కార్యక్రమాలను చెపట్టింది. దీనిలో భాగంగా జిల్లా పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు కర్రె సంజీవరెడ్డి ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బెల్లంపల్లి మాజీ ఎమ్మెల్యే ఆమురాజుల శ్రీదేవితో కలిసి హరీష్ బాబు మాట్లాడుతూ, మోదీ 11యేళ్ళ పాలననలో చేసిన అభివృద్ధి పనులను ప్రజల్కు వివరించేలా సంకల్ప సహకారం కార్యక్రమాన్ని రూపొందించామన్నారు. మోదీ తీసుకుంటున్న సాహసోపేతమైన నిర్ణయాలతో భారత్ 3వ ఆర్థిక వ్యవస్థగా అవతరించిందని తెలిపారు. ఆపరేషన్ సింధూరుతో శక్తివంతమైన దేశంగా భారత్ నిలిచిందని, పూర్తి స్వదేశీ పరిజ్ఞానంతో ఫైటర్ జెట్లను తయారు చేసుకునే స్థాయికి భారత్ ఎదిగిందన్నారు.

### 81కోట్ల మందికి సన్నబియ్యం..

దేశంలోని 81కోట్ల మందికి ఉచితంగా సన్నబియ్యం పంపిణీ చేస్తూ వారి ఆకలిని తీరుస్తున్న ఘణత మోదీ ప్రభుత్వానికి దక్కుతుందన్ని హరీష్ బాబు 55కోట్లమంది జంధన్ ఖాతాల్లోకి సంక్షేమ పథకాలను నేరుగా జమచేశారని గుర్తు చేశారు. అభివృద్ధి పనులను ఈ టెండర్ల ద్వారా నిర్వహిస్తూ అవినీతిరహిత సమాజ నిర్మాణానికి పాటు పడుతోందని స్పష్టం చేశారు. రైతుల ఆదాయాన్ని 54రెట్లు పెంచడం జరిగిందన్నారు. ఎవరూ ఊహించని విధంగా మహిళలకు 33శాతం రిజర్వేషన్లు కల్పించీఅమన్నారు. రాబోయే రోజుల్లో ప్రతీ ముగ్గురు ఎంపి, ఎమ్మెల్యేల్లో ఒక మహిళను చూడబోతున్నామని తెలిపారు. సమ్మక్క సారలమ్మ యూనివర్సిటీ, పసుపుబోర్డు ఏర్పాటు, ప్రధానమంత్రి ఆవాసయోజన పథకం, రైల్వే, రోడ్ల అభివృద్ధికి తగిన నిధులు కేటాయించడం మోదీ పాలనకు రెఫరెండమన్నారు.

### అబద్దాలు ప్రచారం చేస్తున్న కాంగ్రెస్.

ఆచరణ సాధ్యం కాని ఆరు గ్యారెంటీల పేరుతో అధికారంలోకి వాచిన కాంగ్రెస్ పార్టీ ప్రజలను నిలువునా మోసం చేసిందని హరీష్ బాబు విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిపాలనపై పట్టు కోల్పోయారని, ఆరు నెలలుగా 50సార్లు డిల్లీకి వెళ్ళినా రాహుల్ గాంధీ అపాయింటుమెంటు ఇవ్వడంలేదని సెటైర్ వేశారు. బిజెపి ప్రభుత్వాన్ని విమర్శించే అర్హత కాంగ్రెసుకు లేదని, తెలంగాణాలో డబల్ ఇంజన్ సర్కారు రావాల్సిన అవసరం ఎంతైనా ఉందని అభిప్రాయపడ్డారు. ఈ సమావేశంలో నాయకులు కందుల సంధ్యా రాణి, పల్లె సదానందం, జంగ చక్రధర్ రెడ్డి, అక్కెపల్లి క్రాంతి కుమార్, బెజ్జంకి దిలీప్ కుమార్, భూషణవేణి శ్రీనివాస్, కంకణాల జ్యోతిబసు, రేవెళ్ళి సందీప్, చాతరాజు రమేష్, కడారి అశోక్ రావు, సౌదారి మహేందర్, రాజ్ కుమార్, గుడ్ల వెంకటేష్, నిర్మలదేవి, తదితరులు పాల్గొన్నారు.

# వికసిత్ కృషి సంకల్ప అభియాన్ ..





### వ్యవసాయంలో అధికారులు, శాస్త్రవేత్తల సూచనలను పాటించాలి

### రామగుండం మండలంలో పర్యటించిన శాస్త్రవేత్తలు

జ్యోతి నగర్ ఎన్టిపిసి జూన్ 11 పెద్దపల్లి జిల్లా లక్షల న్యూస్

రామగుండం మండలము, జనగామ, అల్లూరు మరియు మేడిపల్లి గ్రామాలలో కృషి విజ్ఞాన కేంద్రం, రామగిరి ఖిల్లా శాస్త్రవేత్తలు, వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులు వికసిత్ కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమంలో భాగంగా వ్యవసాయ, ఉద్యాన పంటల సాగులో వ్యవసాయ అధికారులు శాస్త్రవేత్తల సూచనలు పాటించాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కృషి విజ్ఞాన కేంద్రం ఉద్యాన శాస్త్రవేత్త డాక్టర్. బి. భాస్కరరావు మాట్లాడుతూ రైతులు ప్రతి సంవత్సరము ఏక పంటగా వరి మరియు పత్తి పంటలను సాగు చేయడం వలన ఆ సంవత్సరము వాతావరణంలోనే మార్పులు, చీడపీడలు ఎక్కువ ఆశించడం వలన, మార్కెట్లో రేటు సరిగా రాకపోవడం వల్ల రైతు పూర్తిగా నష్టపోవాల్సి వస్తుందని కనుక రైతులు సమగ్ర పంటల ప్రణాళికను తయారు చేసుకొని సాగు చేసుకోవాలని మరియు వాటిలోని మెళకువలను వివరించారు. దీనిలో భాగంగా ఉద్యాన పంటలైన కూరగాయలు మరియు పూలుఏ సమయంలో, ఏ రకాలను వేసుకుంటే మార్కెట్లో ఎక్కువ ఆదాయం వస్తుందో వాటి గురించి వివరించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆయిల్ ఫామ్ సాగుకు మొక్కల మధ్య అంతర పంటలు వేసుకోవడానికి సబ్సిడీని అందిస్తున్నందున మరియు ఆయిల్ పాం సాగు, సాంప్రదాయ పంటలతో పోల్చుకుంటే ఎక్కువ ఆదాయం వస్తుందని తెలిపారు. కృషి విజ్ఞాన కేంద్రం వ్యవసాయ విస్తరణ శాస్త్రవేత్త డా. వినోద్ కుమార్ మాట్లాడుతూ కృషి విజ్ఞాన కేంద్రము ద్వారా చేపడుతున్న వివిధ కార్యక్రమాల గురించి వివరించారు.

డా. నవ్య మాట్లాడుతూ వివిధ పంటలలో రసాయన ఎరువులను భూసార పరీక్ష ఫలితాల ఆధారంగా వాడి పెట్టుబడిని తగ్గించుకోవాలని సూచించారు.

తదనంతరం డైరెక్టర్ ఆఫ్ పౌల్ట్రీ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్, మరియు నేషనల్ మీట్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ హైదరాబాద్ నుంచి వచ్చిన శాస్త్రవేత్త డా. కన్నకి,డా. లక్ష్మణ్, మాట్లాడుతూ వ్యవసాయంతో పాటు కోళ్లు, మేకలు మరియు గొర్రెలు కూడా పెంచుకొని అధిక ఆదాయం పొందవచ్చని వాటి మెలకువలను వివరించారు. మండల వ్యవసాయ అధికారి ప్రకాష్ గారు మాట్లాడుతూ వ్యవసాయంలో అమలవుతున్న పథకాలు, పంటలు, విత్తనాల గురించి అవగాహన కల్పించారు. మండల ఉద్యానాధికారి ఎ.జ్యోతి మాట్లాడుతూ ఉద్యాన పంటలైన కూరగాయలు, పండ్లు, పూల సాగులో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు,రైతు సోదరులు, మహిళా రైతులు పాల్గొన్నారు.

# పెంచిన ఆర్టీసీ బస్సు పాస్ చార్జీలను వెంటనే తగ్గించాలి

**-లేకుంటే కెసిఆర్ నాయకత్వంలో ఆందోళన చేపడతాము**

**-సిరిసిల్ల ఆర్టిసి డిపో ఎదుట ధర్నా చేపట్టిన కంచర్ల రవి గౌడ్**

**-రవి గౌడ్ తో పాటు పలువురిని అరెస్టు చేసిన పోలీసులు**



రాజన్న సిరిసిల్ల/ జిల్లా స్టాపర్/ జూన్ 11 (అక్షరం న్యూస్): ప్రభుత్వ ప్రైవేటు విద్యాసంస్థలు ప్రారంభమవుతున్న వేళ రాష్ట్ర ప్రభుత్వం బస్ పాస్ చార్జీలను పెంచి పేద విద్యార్థులను చదువులకు దూరం చేస్తూ ఆర్థికంగా దెబ్బతీస్తున్నదని బిఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు కంచర్ల రవి గౌడ్ సిరిసిల్ల ఆర్టీసీ డిపో ముందు ధర్నా చేస్తు విమర్శించారు. ఈ సందర్భంగా రవి గౌడ్ మాట్లాడుతూ ఉన్న బస్ పాస్ చార్జీలపై 20% అదనంగా పెంచి దోచుకోవాలనుకోవడం సిగ్గుచేటని మండిపడ్డారు. మహిళలకు ఉచితమని విద్యార్థుల నుంచి అధిక చార్జీలు వసూలు చేయడమేమిటని ప్రశ్నించారు. పెంచిన బస్ పాస్ చార్జీలను వెంటనే తగ్గించాలని, లేకుంటే కేసీఆర్, కేటీఆర్ నాయకత్వంలో ఆందోళన కార్యక్రమం చేపడతామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. బస్సు పాస్ చార్జీలు పెంచడం వలన విద్యార్థులకు సామాన్య ప్రజలకు పెనుభారం అవుతుందని పేద విద్యార్థులకు చదువులు దూరం చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఖజానా నింపుకోవడానికి విద్యార్థులె దొరికారా అని ప్రశ్నించారు. ఇప్పటికైనా వెంటనే పెంచిన బస్సు పాసుల చార్జీలను తగ్గించాలని డిమాండ్ చేశారు.అనంతరం పోలీసులు కంచర్ల రవి గౌడ్ తో పాటు పలువురిని అరెస్టు చేసి సిరిసిల్ల పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ కార్యక్రమంలో మట్టి శ్రీనివాస్, వడ్లూరి సాయికుమార్, అనిల్ గౌడ్, కాసాల శ్రీనివాస్, ఎండి అజ్జు, ఎస్.కె అప్రోచ్, కృష్ణ, అర్జున్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609